RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 12.04.2024 | సంపుటి : 10 సంచిక : 273 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

రైతులకు నష్టం కలిగించవద్దు

వ్యాపారులతో కుమ్మక్కయ్యే అధికారులపై కఠిన చర్యలు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ధాన్యం కొనుగోళ్లపై పారదర్శకంగా ఉండాలని ఆదేశం

- జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన
- నలుగురు ట్రేడర్లపై సస్పెన్షన్ వేటు

హైదరాబాద్(జనంసాక్షి): ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులం దరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికా లం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా తమకు సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

జనగామ వ్యవసాయ మార్కెట్ నలుగురు సస్పెన్షన్

జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు. నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్. ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో జనగామ పోలీసులు కేసులు నమోదు చేశారు.

మిగతా 2లో..

కవిత మళ్లీ అరెస్టు

జైల్లోనే ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకున్న సీబీఐ

సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ • అత్యవసర విచారణకు నిరాకరించిన జడ్జి

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని

మిగతా 2లో..

రంజాన్ వేడుకల్లో రేవంత్

రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివాసంలో నిర్వహించిన వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

మద్దతు ధరలు..ఉద్యోగాల కల్పన ఏమయ్యాయి?

రైతులు, నిరుద్యోగులకు ఏం సమాధానం చెబుతారు?

రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీకి రాహుల్ ప్రశ్నలు

జైపుర్(జనంసాక్షి): రైతులు తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర అడుగుతుండగా.. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని.. వారి ఆకాంక్షలు ఎప్పుడు నెరవేరుస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని ప్రశ్నించారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్.. మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరల పెరుగుదల తో సామాన్యులు అరిగోసలు పడుతున్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసి ధరలు అదుపులోకి తేవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నా కేంద్రం లోని బీజేపీ పెద్దలు పట్టించుకోవట్లేదు. మరోవైపు రైతులు ఎంఎస్‌పీ కోసం డిమాండ్ చేస్తుండగా.. మరోవైపు యువత ఉద్యోగాలు ఇవ్వండి అని కోరుతున్నారు. వారి ఆకాంక్షలను కేంద్రం పట్టించుకోవట్లేదు. దేశంలో ప్రధానంగా ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం

మిగతా 9లో..

పదేళ్లు రేవంతే సీఎం

ఆయనే మా నాయకుడు • కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరు

బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోంది: మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ(జనంసాక్షి): బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మిగతా 2లో..

చైనా, భారత్ సంబంధాలు ప్రపంచానికి కీలకం:మోదీ

అందుకు మాతో కలిసి రండి • మోదీ వ్యాఖ్యలపై చైనా స్పందన

బీజింగ్(జనంసాక్షి): భారత్, చైనాల మధ్య స్థిరమైన, శాంతియుత సంబంధాలు ఈ ప్రాంతానికే కాదు, ప్రపంచానికి కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే. మోదీ వ్యాఖ్యలపై చైనా స్పందిస్తూ.. స్థిరమైన, సత్సంబంధాలు ఇరుదేశాల ఉమ్మడి ప్రయోజనాలకు మేలు చేకూరుస్తాయని తెలిపింది. సరిహద్దు సమస్య అనేది రెండింటి మధ్య ఉన్న పూర్తి సంబంధాలను ప్రతిబింబించదని

మిగతా 2లో..

యూసీసీ, సీఏఏ, ఎన్ఆర్‌సీలను అనుమతించం

ఆ వివాదాస్పద చట్టాలను బెంగాల్‌లో అమలు చేయం

ముఖ్యమంత్రి మమత బెనర్జీ కీలక వ్యాఖ్యలు

పశ్చిమ బెంగాల్(జనంసాక్షి): పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్ఆర్‌సి), యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ)ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ పునరుద్ఘాటించారు. గురువారం ఈద్ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు బృందాలతో ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తున్నాయని ఆరోపించారు. దేశం కోసం రక్తం చిందించేందుకు తృణమూల్ సిద్ధంగా ఉందని, అయితే హింసను మాత్రం సహించబోమని అన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా కోల్‌కతాలోని ఓ మసీదులో ముస్లిం వర్గాన్ని ఉద్దేశిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. యూసీసీ

మిగతా 9లో..

ఈసారి ముందుగానే రుతుపవనాలు

సంమృద్ధిగా వర్షాలు కురుస్తాయి : ఐఎండీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత వాతావరణ శాఖ దేశ ప్రజలకు చల్లని కబురు చెప్పింది. రాబోయే వర్షాకాలంలో దేశవ్యాప్తంగా సంవృద్ధిగా వర్షాలు కరుస్తాయని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో పరిస్థితులు పూర్తిగా తొలగిపోయి.. లా నినా పరిస్థితులు కారణంగా రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో కర్ణాకట రాష్ట్రంలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారు. దేశంలోని మరికొన్ని నగరాల్లో కూడా నీటి ఎద్దడి నెలకొంది. ఈ తరుణంలో రాబోయే వర్షా కాలంలో వర్షాలు కురుస్తాయా..? లేదా..? అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ భారత వాతావరణ శాఖ కీలక విషయాన్ని వెల్లడించింది. జూన్-ఆగస్టు నాటికి

మిగతా 2లో..

ఆర్టీఐ కింద ఎన్నికల బాండ్ల డేటా అందించలేం

ఈసీకి స్పష్టం చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఎలక్టోరల్ బాండ్స్ డేటాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల కమిషన్ కు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయం మరోసారి తెర పైకి వచ్చింది. ఆర్టీఐ చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్టోరల్ బాండ్ల డేటాను వెల్లడించడానికి నిరాకరించింది. ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో మరోసారి వివాదం చెలరేగింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ఎస్‌బీఐ ఈసీకి అందించిన ఎలక్షన్స్ బాండ్స్ డేటా అందివ్వాలంటూ.. ప్రముఖ

మిగతా 2లో..

కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిపై వేటు

దిల్లీ(జనంసాక్షి): మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి జైల్లో ఉన్న దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.

మిగతా 2లో..

మూడో విడత ఎన్నికలకు షెడ్యూల్ విడుదల!

నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ

న్యూఢిల్లీ(జనంసాక్షి): మూడో విడత ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్ విడుదల చేసింది. కాగా దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్‌ను నేడు విడుదల చేయనుంది. 2024 సార్వత్రిక ఎన్నికల మూడో దశ

మిగతా 2లో..

డ్రగ్స్‌పై ఉక్కుపాదం

రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ సీజ్.. ఏడుగురు అరెస్ట్

హైదరాబాద్(జనంసాక్షి): డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడో దగ్గర డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులకు చేసిన దాడుల్లో 5 కిలోల పోపీ స్ట్రా, 1.5 కిలోల ఓపీఎం, 24గ్రాముల హెరాయిన్ వంటి డ్రగ్స్ ఉన్నాయి. మొత్తం ఏడుగుర్ని అరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు. ఈ డ్రగ్స్ ఎక్కడి నుంచి నగరానికి రప్పించారు? దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? డ్రగ్స్ రవాణా వెనుక వెనుకనున్న వ్యక్తులపై పోలీసులు కూపీ లాగుతున్నారు.



ప్రమాదంలో 'మేడిగడ్డ'

మరింత కుంగిన 20వ పిల్లర్

- నెలరోజుల్లో 5 అడుగుల వరకు కుంగుబాటు
- రోజురోజుకూ విస్తరిస్తున్న పగుళ్లు
- మట్టికట్ట కింద నుంచి లీకవుతున్న నీరు
- మరమ్మతుల కన్నా కూల్చడమే బెటర్ : నిపుణులు

హైదరాబాద్(జనంసాక్షి): మేడిగడ్డ ప్రాజెక్టు రోజురోజుకు కుంగుతూ ఆందోళన కలిగిస్తోంది. బ్యారేజ్ 20వ పిల్లర్ ఇప్పటివరకు 5 అడుగులకుపైగా కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉంది. పిల్లర్ మధ్యలో పగుళ్లు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. మట్టికట్ట కింద నుంచి వాటర్ లీక్ అవుతోంది. 7వ బ్లాకుపై ఉన్న 11 పిల్లర్లలోనూ సింకింగ్ ప్రభావం కనిపిస్తోంది. గతనెల నుంచి ఇప్పటివరకు 2 ఫీట్లకు పైగా 7వ బ్లాకు సింక్ అయింది. ప్రాజెక్టు ఫౌండేషన్‌లోని రాఫ్ట్ సైతం బ్రేక్ అయినట్టు సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి, పియర్స్ భారీగా దెబ్బతినడానికి నాణ్యత, నిర్వహణ లోపాలతోపాటు అనేక వైఫల్యాలు ఉన్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్మెంట్ దర్యాప్తులో వెల్లడైంది. ప్రమాదకర

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12.04.2024

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావుపూల జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలేను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వెంట మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృషాణ్ణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి, బేర బాల కిషన్ అరవింద్ కుమార్, వెంకట్ గౌడ్, స్కూల్ స్టూడెంట్స్ అన్ని పార్టీల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఈదురుగాలతో వర్షం

– హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్(జనంసాక్షి): ద్రోణికి తోడు తాజాగా ఆగ్నేయ రాజస్థాన్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఆవర్తనం నుండి మధ్య మహారాష్ట్ర,దక్షిణ కొంకణ్ మీదుగా కోస్తా కర్ణాటక ఉత్తర ప్రాంతాల వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ. ఎత్తులో కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రెండ్రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 37 డిగ్రీలు, 25 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.9 డిగ్రీలుగా నమోదైంది. 69 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములుతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. వేడి తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది.

హరియాణాలో ఘోర రోడ్డు ప్రమాదం

మద్యం మత్తులో స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్..
బోల్తా పడి ఆరుగురు చిన్నారుల మృతి

చండీగఢ్(జనంసాక్షి): హరియాణాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకొంది. మహేంద్రగఢ్ జిల్లాలో గురువారం ఉదయం స్కూల్ విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుగురు చిన్నారులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం సమయంలో బస్సులో దాదాపు 40 మంది విద్యార్థులున్నట్లు తెలుస్తోంది.నేడు రంజాన్ సందర్భంగా సెలవు దినం అయినప్పటికీ కనైనా ప్రాంతంలో ఓ స్కూల్‌ను యథావిధిగా నిర్వహించారు. ఈ క్రమంలోనే విద్యార్థులు పాఠశాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపుతప్పి బస్సు బోల్తా పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఘటన సమయంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలిసింది. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని డ్రైవర్‌ను అరెస్టు చేశారు. గాయపడిన విద్యార్థులను సమీప ఆసుపత్రికి తరలించారు. హరియాణా విద్యాశాఖ మంత్రి సీమా త్రిఖా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ 2018లోనే గడువు ముగిసినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

కవిత మళ్లీ అరెస్టు

సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకు న్నారు.

కవిత పిటిషన్‌పై అత్యవసర విచారణకు నిరాకరించిన జడ్జీ

దిల్లీ మద్యం కేసులో సీబీఐ అరెస్టును సవాల్ చేస్తూ ప్రత్యేక కోర్టులో అత్యవసర విచారణకు భారాస ఎమ్మెల్సీ కవిత దరఖాస్తు చేసినా ఊరట దక్కలేదు.ప్రత్యేక న్యాయమూర్తి మనోజ్ కుమార్ బెంచ్ ముందు కవిత తరఫు న్యాయవాది మోహిత్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. అయితే, తన ఎదుట మద్యం కేసుకు సంబంధించి ఎలాంటి వాదనలు జరగలేదన్న న్యాయమూర్తి... ఈ కేసులో ఎలాంటి ఊరట ఇవ్వలేనని స్పష్టం చేశారు. కేసు గురించి ఎలాంటి సమాచారం లేదని, తనకు ఏ విషయం తెలియదన్నారు. అత్యవసర కేసులకు సంబంధించి వాదనలు మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం రెగ్యులర్ కోర్టులో దరఖాస్తు చేయాలని సూచించినట్టు న్యాయవాది వెల్లడించారు.

పదేళ్లు రేవంతే సీఎం

ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు.

మీ వల్ల కాకపోతే.. మాతో కలిసి రండి

మోదీ అధికారంలో ఉండగా భారతదేశం నుంచి ఒక్క అంగుళం భూమినీ ఆక్రమించలేరని అన్నారు. ఉగ్రవాద భారాన్ని పాకిస్థాన్ భరించాల్సి వస్తుందని దాయాది దేశానికి వార్నింగ్ ఇచ్చారు. పీఓకే ఇండియాదేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని నియంత్రించలేమని పాకిస్థాన్ భావిస్తే ఉగ్రవాద నిర్మూలనకు భారతదేశం సహకరించడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. సంభాల్‌లో జరిగిన బహిరంగ సభలో మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. దేశం సురక్షితమైన చేతుల్లో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జమ్మూ కశ్మీర్ నుంచి ఆర్టికల్ 370ని తొలగించినప్పటి నుంచి వేర్పాటువాదం, రాళ్ల దాడి వంటి ఘటనలు జరలేదని చెప్పారు. కశ్మీర్ ప్రశాంతంగా ఉందని, తమనూ కశ్మీర్‌లో భాగం చేయాలని పీఓకే ప్రజలు చెప్పే అవకాశం ఉందని రాజ్ నాథ్ వివరించారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల పేర్లను చైనా మార్చేసింది. ఇది తీవ్ర దుమారం రేపింది. పేర్లు మార్చినంత మాత్రానా చైనాకు ఒనగూరేది ఏమీ లేదని భారత మంత్రులు ఘాటుగా స్పందించారు. చైనా స్థలాల పేర్లను భారత్ మారిస్తే అవి భారత్‌గా మారతాయా అని రాజ్ నాథ్ సూటిగా ప్రశ్నించారు.

చైనా, భారత్ శాంతియుత సంబంధాలు ప్రపంచానికి కీలకం

చైనా విదేశాంగశాఖ ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు."ప్రధాని మోదీ వ్యాఖ్యలను గుర్తించాం. ఇరు దేశాల మధ్య మంచి, స్థిరమైన సంబంధాలు.. ఉమ్మడి ప్రయోజనాలకు, ప్రాంతీయంగా, అంతర్జాతీయంగా శాంతిస్థాపన, అభివృద్ధికి దోహదపడతాయి. సరిహద్దు వివాదాన్ని సరైన రీతిలో పరిష్కరించుకోవాలి. దౌత్య, సైనిక మార్గాల్లో ఇరుపక్షాలు ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నాయి. వ్యూహాత్మక, దీర్ఘకాలిక కోణంలో ద్వైపాక్షిక సంబంధాల నిర్వహణ, పరస్పర విశ్వాసం, సహకారం, సంప్రదింపులు, విభేదాల పరిష్కారం విషయంలో మాతో భారత్ కలిసివస్తుందని ఆశిస్తున్నాం" అని మావో నింగ్ తెలిపారు. భారత్, చైనా మధ్య స్థిరమైన, శాంతియుత సంబంధాలు ఈ ప్రాంతానికే కాదు, ప్రపంచానికీ కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సరిహద్దు అంశంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభన.. దౌత్య, సైనిక స్థాయిల్లో సానుకూల, నిర్మాణాత్మక చర్చల ద్వారా పరిష్కారం అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. న్యూయార్క్‌కు చెందిన 'న్యూస్ వీక్' మేగజీన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరని అన్నారు.ఆర్థిక వ్యవస్థ దూసుకెళుతోందని, దౌత్యపరంగా, శాస్త్రీయంగా, సైనికపరంగా ఎదుగుతున్న తీరు.. భారత్‌ను ఓ వర్ధమాన సూపర్ పవర్‌గా నిలబెడుతోం దని అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలు, క్వాడ్, రామ మందిరం తదితర అంశాల గురించి కూడా ఈ ఇంటర్వ్యూలో మోదీ మాట్లాడారు. చైనాతో సంబంధాలు భారత్‌కు చాలా ముఖ్యమని చెప్పారు."సరిహద్దుల్లో దీర్ఘకాలంగా నెలకొన్న పరిస్థితి వేగంగా పరిష్కారం కావాలి. అదే జరిగితే మా ద్వైపాక్షిక సంబంధాల్లో నెలకొన్న అనిశ్చితి తొలగిపోతుంది" అని పేర్కొన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లతో ఏర్పడిన క్వాడ్ కూటమి.. ఏ ఒక్క దేశానికీ వ్యతిరేకం కాదని అన్నారు. తమకు వ్యతిరేకంగా ఈ కూటమి ఏర్పడిందంటూ గతంలో చైనా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మోదీ ఇలా పేర్కొనడం గమనార్హం. రామ మందిర ప్రారంభం గురించి మాట్లాడుతూ, రాముడు తన జన్మభూమి అయిన అయోధ్యకు తిరిగి రావడం దేశ ఐక్యతకు సంబంధించిన ఒక చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం... ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని చెప్పారు."ఎంతటి ఆదరణ ఉన్న ప్రభుత్వమైనా రెండో విడత పదవీకాలం ముగిసేలోపు మద్దతు కోల్పోతుంది. ప్రపంచవ్యాప్తంగా గత కొన్నేళ్లుగా ఇదే జరుగుతోంది. భారత్ ఇందుకు మినహాయింపు అని అన్నారు.

మూడో విడత ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభంకానుంది. మూడో దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 94 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అస్సాం, బీహార్, ఛత్తీస్‌ఘడ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ %డ% దయ్యు, గోవా, గుజరాత్, జమ్మూ %డ%కాశ్మీర్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మూడో దశలో ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ నియోజకవర్గానికి రెండో దశలో ఎన్నికలు జరగాల్సి ఉండగా బేతుల్ బీఎస్పీ ఎంపీ అభ్యర్థి మరణించడంతో ఆ స్థానానికి మూడో దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభంకానుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 19 చివరి తేది. ఏప్రిల్ 20న నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఇక నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 22. మూడో దశలో పోలింగ్ మే 7వ తేదీన జరగనుండగా.. కౌంటింగ్ జూన్ 4వ తేదీన జరుగుతుంది.

ఈసారి ముందుగానే రుతుపవనాల రాక

లా నినా పరిస్థితులు ఏర్పడితే గతేడాది కంటే ముందుగానే రుతుపవనాలు వస్తాయని.. దీంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే విధంగా బలమైన రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. హిందూ మహాసముద్రంలో ద్విధ్రువ పరిస్థితులతో పాటుగా లా నినా పరిస్థితులు ఏకకాలంలో యాక్టివ్ అవ్వడంతో రుతుపవనాలు ముందుగానే వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రుతుపవనాలు అల్పపీడనాలు పశ్చిమ, వాయువ్య భారతదేశం, ఉత్తర అరేబియా సముద్రం మీదుగా విస్తరించి ఉంటాయని తెలిపింది.దీంతో సముద్రమట్టాలు కూడా పెరుగుతాయని వెల్లడించింది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో వర్షపాతం పెరుగుతుందని.. దీంతో దేశంలో సాధారణ వర్షానికి మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది.

దర్యాప్తు పారదర్శకంగా కొనసాగుతోంది

ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పందించిన హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు పారదర్శకంగా కొనసాగుతోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.పాతబస్తీ ఈద్గా వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ తొలిసారి ఈ కేసుపై మాట్లాడారు. కేసు విచారణ వేగంగా జరుగుతోందని.. దర్యాప్తు క్రమపద్ధతిలో సాగుతోందన్నారు. రాజకీయ నేతలకు నోటీసులు ఇవ్వనున్నారా అనే ప్రశ్నకు సీపీ స్పందిస్తూ.. సమయం వచ్చినపుడు అన్ని వివరాలు చెబుతామన్నారు.

ప్రమాదంలో మేడిగడ్డ

స్థితికి చేరుకుంటున్న మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టడం అసాధ్యమని నిపుణులు అంటున్నారు. పిల్లర్లు కుం గిన కారణంగా ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. నీటిని నిల్వ చేస్తే బ్యారేజ్ సామర్థ్యం దెబ్బ తింటుందని నిపుణుల బృందం హెచ్చరించడంతో కొద్ది నెలల క్రితం నీటిని కిందకు వదిలేశారు.కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేయడం కన్నా కూల్చడమే బెటర్ అని నిపుణులు సూచించారు. డైమండ్ కటింగ్ పద్ధతిలో కూల్చడానికి రెండు, మూడు నెలలు పట్టవచ్చని అంటున్నారు. ముంబై నుంచి డైమండ్ కటింగ్ మెషీన్లు తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు బ్యారేజ్ ఫౌండేషన్‌పై దర్యాప్తు చేసి నివేదికివ్వాలని నేషనల్



డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాలు ఇచ్చింది. మేడిగడ్డ బ్యారేజీని మొత్తం నీటి నిల్వ 16.17 టీఎంసీలు. మేడిగడ్డ ప్రాజెక్టు ఎనిమిది బ్లాకులలో 85 గేట్లను అమర్చడానికి 3వేల 625 కోట్లు వ్యయం చేశా రు. బ్యారేజ్ ప్రారంభం అయిన నాలుగున్నర సం వత్సరాలకే పనికి రాకుండా పోయింది. గత ఏడాది అక్టోబర్‌లో 7వ బ్లాకులోని మూడు పిల్లర్లు కుంగిపో యాయి. అంతకుముందు 20వ పిల్లర్ 5 ఫీట్లకు పైగా లోతుకు కుంగిపోయి పెద్దపెద్ద క్రాక్‌లు వచ్చిన సంగతి తెలిసిందే. ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురు చూస్తోంది. నివేదిక వచ్చాక తదుపరి చర్యలు చేపట్టవచ్చని అంటున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు పరిస్థితిని అంచనా వేసేందుకు పోటాపోటీ పర్యటనలు చేసిన అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయి.

కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శిపై వేటు

ఆయన వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్‌ను తాజాగా విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ విజిలెన్స్ వెల్లడించింది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని వైభవ్ కుమార్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, కేజ్రీవాల్‌కు పీఎస్‌గా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం దర్యాప్తులో తేలింది. దీంతో ఆయన్ను తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది."ఈ నియామకంలో అవకతవకలు జరిగాయి. పాలనావ్యవహారాల పరంగా ఇది ఇబ్బందికర పరిణామం. ఎలాంటి ముందస్తు వెరిఫికేషన్ లేకుండా, పూర్వాపరాలను సరిచూడకుండా మంత్రుల వ్యక్తిగత సిబ్బందిని నియమించడం సరికాదు. వైభవ్‌పై నమోదైన అభియోగాలు తీవ్రమైనవి. వాటిపై విచారణ జరుగుతోంది. ఆ వివరాలను పరిగణనలోకి తీసుకోకుండానే పీఎస్‌గా నియమించారు" అని విజిలెన్స్ విభాగం తమ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా.. మద్యం కేసుకు సంబంధించి ఏప్రిల్ 8న వైభవ్ కుమార్‌ను ఈడీ ప్రశ్నించింది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఆయనపై వేటు వేయడం గమనార్హం.ఈ పరిణామాలపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ పార్టీని సమూలంగా నాశనం చేసేందుకే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని భాజపాను దుయ్యబట్టింది. "మొదట తప్పుడు కేసులో సీఎంను అరెస్టు చేశారు. ఇప్పుడు ఆయన వ్యక్తిగత కార్యదర్శి సహా కేజ్రీవాల్ సిబ్బంది మొత్తాన్ని తొలగించే పని మొదలుపెట్టారు. ఆమ్‌ను నాశనం చేయడమే భాజపా ఏకైక లక్ష్యమని మరోసారి స్పష్టమైంది" అని మండిపడింది.

అనారోగ్యంతో ఉన్న భర్తకు భరణం చెల్లించాల్సిందే

బాంబే హైకోర్టు కీలక తీర్పు

ముంబయి(జనంసాక్షి): అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమైన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10వేలు చెల్లించాల్సిందేనని ఓ మహిళను బాంబే హైకోర్టు ఆదేశించింది. గురువారం ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. భర్త అనారోగ్యం కారణంగా బతకడమే కష్టంగా మారింది. తనకు భార్య భరణం చెల్లించాలని కోరుతూ భర్త బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. మహిళ తన మాజీ భర్త అనారోగ్యం కారణంగా జీవనోపాధి పొందే స్థితిలో లేదనే విషయాన్ని మహిళ గుర్తించడం లేదని హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. భర్త తనను తాను పోషించుకోలేక పోతున్నందునా ఉద్యోగం చేస్తున్న భార్య భరణం చెల్లించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల్లో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైందని చెబుతారని జస్టిస్ షర్మిలా దేశ్‌ముఖ్‌తో కూడిన సింగిల్ బెంచ్ పేర్కొంది. అంటే కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని అర్థమని వివరించింది. అసలేమైందంటే.. మహారాష్ట్రకి చెందిన ఇద్దరు దంపతులు విడిపోయారు.తన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10 వేలు చెల్లించాలని సివిల్ కోర్టు 2020 మార్చిలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సదరు మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కుటుంబ న్యాయస్థానం దంపతులకు విడాకులు మంజూరు చేయడంతోపాటు తన మాజీ భార్య నుంచి నెలవారీ భరణం కోరుతూ భర్త దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించింది. అనారోగ్యం కారణంగా తాను పని చేయలేకపోతున్నానని, అందువల్ల బ్యాంక్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న తన మాజీ భార్య నుంచి భరణం పొందడానికి అర్హుడని బాధితుడు పేర్కొన్నారు. ఇప్పటికే గృహ రుణం చెల్లించడంతోపాటు ఇద్దరు పిల్లల పెంపకం తదితర బాధ్యతలు ఉన్నందున మాజీ భర్తకు భరణం చెల్లించే స్థితిలో లేనని ఆమె కోర్టులో వాదించింది. 2019 లో ఉద్యోగానికి రాజీనామా చేశానని, ఆ సమయంలో ఎలాంటి ఆదాయ వనరులు లేవని ఆ మహిళ పేర్కొంది.

ఆర్టీఐ కింద ఎన్నికల బాండ్ల డేటా అందించలేం

ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్స్ డేటాను అందిచడానికి నిరాకరించింది. ఈ సమాచారాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలక్షన్ కమిషన్ వెబ్ సైట్ లో ఈ పూర్తి డేటా ఉండగా.. దాన్ని ఆర్టీఐ కింద అందివ్వలేమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈసీకి సమర్పించిన డేటా డిజిటల్ కాపీ కావాలని ఆర్టీఐ కార్యకర్త లోకేశ్ బాత్రా కోరారు. వ్యక్తిగత సమాచారం విశ్వసనీయమైందని.. ప్రస్తుతం ఈసీ వెబ్ సైట్లో ఉన్నా సరే ఎన్నికల బాండ్ల వివరాలను ఇవ్వలేమని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. ఆర్టీఐ చట్టంలో ఉన్న సెక్షన్ 8(1)(ఈ), సెక్షన్ 8(1)(జే) ప్రకారం.. విశ్వసనీయ, వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయలేమని ఎస్‌బీఐ పేర్కొంది. ఎన్నికల బాండ్ల కొన్నవారు, రాజకీయ పార్టీల సమాచారాన్ని బహిర్గతం చేయడం ఆయా చట్టాల పరిధిలోకి వస్తుందని వివరించింది. అయితే లోకేశ్ ఈ డేటాతో పాటుగా

సుప్రీంకోర్టులో తమ కేసు వాదించడానికి సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు చెల్లించిన ఫీజు వివరాలను కూడా వెల్లడించాలని ఎస్‌బీఐని కోరారు. అయితే ఆ డేటా కూడా విశ్వసనీయ హోదాలో ఉన్నాయని, సమాచారం వ్యక్తిగతం అని పేర్కొంది. ఈసీ వెబ్ సైట్లో ఉన్న డేటాను ఆర్టీఐ చట్టం కింద వెల్లడించపోవడంపై లోకేశ్ బాత్రా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం: కేసీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలుచేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ

కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు
నమ్మి మోసపోవద్దు

- బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి మాలోతు కవిత

ఏటూరునాగారం, ఏప్రిల్ 11(జనంసాక్షి) : కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మినర్సింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మీరు నన్ను అశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో ఓటర్లు నమ్మి మోసపోయి ఓటు వేసినందుకు బాదపడుతున్నారన్నారు. 420హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 120 రోజుల పాలనాలో ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చలేక పోయిందని కవిత అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గద్దెనెక్కడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇస్తామని చెప్పి 100 రోజుల పరిపాలనలో కొన్ని గ్యారెంటీలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పబ్బం గడుపుతున్నారు. దీంతో ప్రజలలో నమ్మకం కోల్పోయిందన్నారు. గ్రామాలలో కరెంటు కోతలతో పంటపొలాలు ఎండిపోతున్న పరిస్థితి ఉందన్నారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక అభివద్ధి పనులు చేసింది బిఆర్ఎస్ పార్టీనేనని అన్నారు. సీఎం కేసీఆర్ చొరవతోనే జిల్లాల ఏర్పాటుతో పాలన సులభతరం అయ్యిందని వాపోయారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.

దేశానికి 'రాహుల్ గాంధీ' అవసరం

- బలరాం పార్టీకి వెయ్యి ఏనుగుల బలం
- మహబూబాబాద్ ఎంపీగా గెలిపించాలి
- మంత్రి సీతక్క

కొత్తగూడ, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : దేశానికి రాహుల్ గాంధీ సేవలు అవసరమని, ఆయన ప్రధాని కాబోతున్నారని మంత్రి సీతక్క అన్నారు. మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని వేలుపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ కార్యకర్తలకు మంచి జోష్ నింపారు.ఈ పార్లమెంట్ ఎన్నికలు అంటే సీతక్క, రేవంత్ రెడ్డి, బలరాం నాయక్ కాదని నేరుగా రాహుల్ గాంధీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. దేశం కోసం ఎన్నో సంవత్సరాలు కష్టపడిన కుటుంబానికి మనమిచ్చే గొప్ప కానుక అని అన్నారు. నాయకులు,బూతుల లీడర్లు ప్రతి ఒక్క కార్యకర్తను కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుంబం ప్రతి ఒక్క కార్యకర్త కష్టాలు తెలుసుకోవాలని అన్నారు.వ్యక్తిగత స్వార్థాలకు వ్యక్తిగత పోకడలకు వెళ్లకుండా ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని వెళ్లాలి.రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అదే లక్ష్యంగా పని చేయాలి.లీడర్లు రోడ్ల మీద కాకుండా గ్రామాలలో తిరగాలని అన్నారు.రాష్ట్రంలో మనమే ఉన్నాం కదా అని ధీమా తో ఉండొద్దని ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ,సీతక్క అండగా ఉంటుందని అన్నారు.అనంతరం మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఆపద కలిగించే వ్యక్తిని కాదని కోయ,లంబడ జాతుల కోసం కష్టపడి పని చేసే వ్యక్తిని అని అన్నారు.ఏజెన్సీ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను తీరుస్తాను అన్నారు.ఆదిలాబాద్ లో ఆదివాసి కోయ కు ఎంపీ టికెట్ ఇచ్చారని, మహబూబాద్ టికెట్ లంబడా జాతికి ఇచ్చారని అన్నారు. కేంద్రం పరిధిలో ఉన్నటువంటి అన్ని శాఖల నుండి అనుమతులు తీసుకొని ఈ ప్రాంతానికి డబల్ రోడ్స్ వచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైదాకుల అశోక్ కొత్తగూడ గంగారం మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,జాడి వెంకటేశ్వర్లు,జెడ్పిటిసి పుష్పలత,ఎంపీపీ విజయ రూప్సింగ్,బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,వెలుబెల్లి మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్,మండలాల ముఖ్య కార్యకర్తలు,గ్రామపటి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నం.. ఏదిపడితే అది మాట్లాడితే జాగ్రత్త

- కొండగట్టు అంజన్న స్వామి మాట్లాడితే నీ పోస్ట్ ఊస్టయితది
- కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి కరువు
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ వ్యాఖ్యలు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : మంత్రి పొన్నం ప్రభాకర్ కొండగట్టు అంజన్న మొక్కు తీర్చుకోవడానికి వెళ్లి పుణ్యక్షేత్రం వద్ద అసత్య వ్యాఖ్యలు చేశారని ఆయన ఫ్రస్టేషన్ లో ఉండి రాజకీయ అజ్ఞానిలా మాట్లాడుతున్నారని నోరు ఉంది కదా అని మంత్రి పొన్నం ఏది పడితే అది మాట్లాడితే కెసిఆర్ కు పట్టిన గతే పడుతుందని, గతంలో కెసిఆర్ ఆంజనేయ స్వామి సాక్షిగా అబద్ధాలు మాట్లాడారని, అందుకే ఆయన ముఖ్యమంత్రి మంత్రి పదవి పోయిందని, మంత్రి పొన్నం పోస్టు కూడా ఊస్ట్ అవుతుందని, కొండగట్టు అంజన్న స్వామి తో జాగ్రత్త అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. గురువారం రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అసలు కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్లో ఎంపీఅభ్యర్థి కరువైండన్నారు. అందుకే మంత్రి పొన్నం ప్రభాకర్ ఫ్రస్టేషన్లో ఉండి పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఎంపీ బండి సంజయ్ అభివృద్ధి గురించి మాట్లాడే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ లపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రైతు భరోసా 15000 ఇచ్చారా..? రెండు లక్షల రుణమాఫీ చేశారా..? కౌలు రైతులకు రైతు భరోసా అందించారా..? మహిళలకు రూ. 2500 అకౌంట్లో వేశారా..? 4000 రూపాయల పింఛన్లు అమలు చేశారా..? అని ఆమె ప్రశ్నించారు. ఇవన్నీ కూడా ఆరోగ్యారంటీల్లో భాగమేనని, వంద రోజుల్లో ఆర్ గ్యారంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ దాదాపు 12 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేయించారని, వాటికి సంబంధించిన వివరాలతో ఓ పుస్తకాన్ని ముద్రించి ఇంటింటికి పంపిణీ చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆ పుస్తకాన్ని చదివితే బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుందన్నారు. మంత్రి పొన్నంకు పుస్తకాన్ని పోస్టులో పంపిస్తామని, కళ్ళు సరిగా కనకబడకపోతే కళ్లద్దాలు పెట్టుకుని చదవాలని, లేకుంటే సహాయకులతో చదివించుకుంటే బండి సంజయ్ అభివృద్ధి పనులవిషయం అర్థమవుతుందన్నారు. మంత్రి హోదాలో ఉన్న పొన్నం ప్రభాకర్ ఎంపీ బండి సంజయ్ పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు కానీ, అక్రమాల్లో, అవినీతిలో కూరుకుపోయిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను, కేటీఆర్ ను, లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితపై విషయాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. మంత్రి పొన్నం కు, కేటీఆర్ కు మధ్య బంధం ఉందనే కారణం తో మాట్లాడడం లేదని ప్రతిఒక్కరు అనుకుంటున్నారన్నారు. మంత్రి పొన్నం పనికిమాలిన రాజకీయాలు మానుకొని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై , అభివృద్ధి పనులపై దృష్టి పెడితే మంచిదని ఆమె ఈ సందర్భంగా అన్నారు. మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, రాగి సత్యనారాయణ, బండ రమణారెడ్డి , మామిడి రమేష్ , అవదుర్తి శ్రీనివాస్, పోరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి

- ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గదగోని రవి

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని యం సి పి ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గదగోని రవి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ రావు ఎంఎల్పిఐ రెడ్ ఫ్లాన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపుని నిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ఎం సి పి ఐ(యు) జిల్లా కార్యదర్శి నీల రవీందర్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కయ్య సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు బాలరాజు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ పి ఐ రెడ్ ఫ్లాగ్ జిల్లా కార్యదర్శి భాస్కర్ ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి శివాజి అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల పైన విపరీతమైన నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతుందన్నారు గతంలో ఇచ్చిన హామీలు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు బ్యాంక్ అకౌంట్ లో 15 లక్షలు వారు విమర్శించారు రైతులకు రుణమాఫీ చేయకుండా కార్పొరేట్ పెట్టుబడుదారులకు 60 కోట్లు రాయితీలు ప్రకటించిందని వారు పేర్కొన్నారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ఎల్ఐసి బొగ్గు విమానయానం బిఎస్ఎన్ఎల్ బ్యాంకు లను ప్రైవేటుపరం చేస్తుందని వారు మండిపడ్డారు ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో బిజెపి అవినీతికి పాల్పడిందని, రాజ్యాంగబద్ధమైన ఈ డి, సి బి ఐ ఎలక్షన్ కమిషన్ లాంటి సంస్థలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీలను నాయకులను ఇబ్బందులకు గురి చేస్తుందని వారు మండిపడ్డారు.ప్రజాస్వామ్యం లౌకికత్వ విలువలు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్ర బీజేపీ చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను నుండి ప్రజలను పక్కదారి పట్టించడం కోసం దేశంలో కుల మతాల మధ్య వైశ్యామ్యాలు పెంచుతూ మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని వారు మండిపడ్డారుఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లే పు ఉపేందర్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి ఆదర్శ శ్రీనివాస్ సదాలక్ష్మి మల్లేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ త్ దొగ్గేలా తిరుపతి మంద భద్రయ్య పక్కల కిషన్ రమేష్ మంద శ్రీకాంత్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు

పూలే ఆశయ సాధనకు కృషి చేస్తాం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (జనం సాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా పురస్కరించుకొని గురువారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో, నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ లతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం శాతవాహన యూనివర్సిటీ వద్ద జిల్లా, పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ , పురుమళ్ళ శ్రీనివాస్ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ లతో కలిసి జ్యోతిభా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు రప్పించడంతోపాటు పూలే సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని కొన్ని అసాంఘిక శక్తులు బడుగులకు విద్యను దూరంగా పెట్టాలని చూసినప్పటికీ పూలే, ఆయన సతీమణి ఎన్నో ఇబ్బందులను ఎదిరించి బడుగు బలహీన వర్గాల వారికి గుర్తింపు తీసుకు వచ్చినటువంటి నాయకుడు జ్యోతిబాపూలే అని, పూలేను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పిస్తున్నామనీ, బడుగు బలహీన వర్గాలకు ఆదర్శ ప్రాయుడిగా నిలిచిన పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యులు అంజన్ కుమార్, మడుపు మోహన్, శ్రావణ్ నాయక్, మల్యాల సుజిత్ కుమార్, పురం రాజేశం, పంజాల స్వామి గౌడ్, గుండాటి శ్రీనివాస్, ముల్కల ప్రవీణ్, జనగామ సతీష్ రావు, దన్నా సింగ్, రామిడి రాజిరెడ్డి, విక్టర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వంగల విద్యాసాగర్, గంగుల దిలీప్, మామిడి అనిల్ కుమార్, మంద మహేష్ స్వప్నశ్రీ, మాలోపు మహాలక్ష్మి, వెన్ నెంబర్ రజిత రెడ్డి, బుర్ర హరీష్ గౌడ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డ శ్రీరాములు నాగుల శివ, నాగుల సతీష్, జీలకర్ర రమేష్ , రంగా లావణ్య, బోనాల మురళి, నూనె గోపాల్ రెడ్డి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ప్రచార రథాలకు శ్రీకారం

సంగారెడ్డి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : మెదక్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకార్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ప్రచార రథాలను ఎమ్మెల్యే ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గం నుంచి వెంకట్రా మిరెడ్డికి భారీ మెజార్టీ ఇస్తామని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుంద న్నారు. పాలన అనుభవం ఉన్న వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, మామిళ్ల రాజేందర్, బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెటిరోతో రేవంత్ సెటిల్‌మెంట్

- గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపణ

హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిని అడ్డు పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి వేల కోట్లు సెటిల్మెంట్లు చేస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదని.. సీఎం రేవంత్ రెడ్డి 5 ఏళ్లలో సగం రోజులు మాత్రమే సీఎంగా ఉంటారని.. ప్రతిపక్షాలు తరచూగా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై ఏలేటి మహేశ్వరరెడ్డి కూడా మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ అంటే.. వంతుల వారిగా అని.. తన వంతు ముఖ్యమంత్రిగా పదవీ కాలం ఎన్నిరోజులని ఢిల్లీ కాంగ్రెస్ హై కమాండ్‌ను అడగటానికి రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళుతున్నారని మహేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సొంత మనుషులతో కలిసి రేవంత్ ధరణిపై కన్నేశారని విమర్శించారు. హెటిరో డగ్స్ అధినేత పార్థసారథిరెడ్డికి చెందిన 15ఎకరాల భూమి విషయంలో భారీ సెటిల్మెంట్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. తంలో పార్థసారథిరెడ్డికి ఇచ్చిన భూమిపై కోర్టుకెళ్లిన రేవంత్.. ఇప్పుడు ఆయనతో ఎలా సెటిల్మెంట్లు చేసుకున్నారని ప్రశ్నించారు. జీవో నంబర్ 37తో పార్థసారథిరెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సహకరించారని విమర్శించారు.

స్థిరమైన పాలన బిజెపికే సాధ్యం

- జీపుయాత్ర ప్రారంభించిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్11(జనంసాక్షి) : దేశంలో స్థిరమైన పాలన కోసం భాజపాను గెలిపించాలని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆయన జీప్ యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలు, అవినీతి కుంభకోణాలేనని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే.. దేశంలో మళ్లీ కుటుంబ పాలన వస్తుందన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కిషన్ రెడ్డి జీప్ యాత్ర ప్రారంభించారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బిజెపిని గెలిపించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ వస్తే కర్ఫ్యూ, మతకలహాలు, అవినీతి కుంభకోణాలు జరుగుతాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారంటీల అమలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వస్తే.. మళ్లీ కుటుంబపాలన వస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

ఆధునిక యుగ వైతాళికుడు జ్యోతి రావు పూలే

- టీపిటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు
- జ్యోతి రావు పూలే నివాళులు

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (జనం సాక్షి) : ఆధునిక యుగ వైతాళికుడు జ్యోతిరావు పూలే అని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు అన్నారు.గురువారం రోజు పూలే జయంతి సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు మాట్లాడుతూ... భారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు జ్యోతి రావు పూలే అని దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త గాంధీ ముందే బడుగు బలహీనవర్గాల ప్రజలచే మహాత్మా అని పిలిచారని కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహనీయులు మానవతా వాది జ్యోతి రావు పూలే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపిటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అర్.చంద్ర శేకర్, ఆర్కాల శ్రీనివాస్, ఎన్. బాలయ్య, వి.బాలయ్య, ఎన్ శ్రీనివాస్, జె.రామచంద్ర రెడ్డి, జానకి దేవి, సీనియర్ నాయకులు కోల రాజమల్లు, పి.లచ్చయ్య, కె.కిషన్ రావు, రాజా నర్సయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు. తమ అభిమాన నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ని చేవెళ్ల ఎంపీగా గెలిపిస్తామని వికారాబాద్ జిల్లా తొర్మామామిడి గ్రామంలో స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు ప్రత్థి పూనడం జరిగింది. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు టి.వీరప్ప ముదిరాజ్ అబ్బని బసయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12 ఏప్రిల్ 2024

బీజేపీ అభ్యర్థుల 'స్క్రిప్టెడ్ స్పీచెస్'!

దేశంలోనే అతిపెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఈటల రాజేందర్ ను భారతీయ జనతా పార్టీ బరిలోకి దింపింది. వామపక్ష భావాజాలంతో విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఆయన.. టీఆర్ఎస్ ద్వారా రాజకీయ ఆరంగేట్రం చేశారు. కమలాపూర్, హుజూరాబాద్ ల నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తదనంతర రాజకీయ పరిణామాలతో ఆయన బీజేపీ పార్టీలో చేరారు. మొదట్లో వామపక్ష భావాజాలం, రెండు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉన్న ఆయన.. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో చేస్తున్న ప్రచారంలో ఆయన చేస్తున్న ప్రసంగాలు చూసి రాజకీయ నాయకులే కాదు.. ఆయన సన్నిహితులు సైతం నోరెళ్లబెడుతున్నారు. తెలంగాణపై పూర్తి పట్టు, రాజకీయ అంశాలపై సమగ్ర అవగాహన, పార్టీల్లోని లోటుపాట్లు తెలిసిన ఆయన.. తన విజయభారాన్ని కేవలం మోడీపైనే వేసినట్లు స్పష్టంగా తెలుస్తున్నది.

అతనే కాకుండా సికింద్రాబాద్ నుంచి బరిలో ఉన్న కిషన్ రెడ్డి, నిజామాబాద్ నుంచి బరిలో ఉన్న ధర్మపురి అర్వింద్, కరీంనగర్ నుంచి బరిలో ఉన్న బండి సంజయ్, మెదక్ నుంచి బరిలో ఉన్న రఘునందన్ రావు, మహబూబ్ నగర్ నుంచి బరిలో ఉన్న డీకే అరుణ ప్రసంగాలను వింటే కూడా అలాగే కనిపిస్తున్నది. స్థానిక సమస్యలను అసలు ప్రస్తావించకుండా, అభివృద్ధి గురించి చర్చించకుండా.. 'జమ్మూ కాశ్మీర్, బాంబు పేలుళ్లు, మందిర్-మస్జిద్, హిందూ-ముస్లిం' చుట్టే ప్రసంగాలు ఉంటుండడం గమనార్హం.

మోడీ నామజపమే

దక్షిణాదిలో ఏ నినాదంతో వెళ్లాలో తెలియక కేవలం బీజేపీ అభ్యర్థులకు అర్థం కావడం లేదు. బీసీ, ఎస్సీ నినాదాలను ఎత్తుకున్నా వర్కవుట్ కాకపోవడంతో నేతలంతా రొడ్డకొట్టుడు విమర్శలు, మోడీ నామజపంపైనే ఆధారపడ్డారు. బాంబు పేలుళ్లు లేవని, మందిరం నిర్మించారని, ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపారంటూ చెప్పిన మాటలే మళ్లీ మళ్లీ చెబుతూ మనుషుల మెదళ్లలో చొప్పించడానికి ప్రయత్నిస్తున్నారు. రెండు దశాబ్దాలుగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో అనుసరించిన స్ట్రాటజీని దక్షిణాది రాష్ట్రాల్లో అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

విద్వేషపూరిత ప్రసంగాలే..

దేశంలో ద్వేషపూరిత ప్రసంగాలు పెరుగుతున్నాయని ఇండియా హేట్ ల్యాబ్ ఇటీవల స్పష్టం చేసింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 75 శాతం ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు చోటు చేసుకున్నాయని వెల్లడించింది. బీజేపీ నేతలతోపాటు వీహెచ్ పీ, బజరంగ్ దళ్ వంటి సంఘాల నేతలు వీటిని ఎక్కువగా చేస్తున్నట్లు పేర్కొన్నది. 2023లో ముస్లింలను టార్గెట్ చేస్తూ 668 ద్వేషపూరిత ప్రసంగ సంఘటనలు నమోదు కాగా, ఇందులో 498 ప్రసంగాలు బీజేపీ పాలిత, కేంద్ర పాలిత, ఢిల్లీలోనే జరిగినట్లు నిర్ధారించారు. వాటిలో 239 ప్రసంగాలు ముస్లింలపై ప్రత్యక్ష హింసాకాండను ప్రేరేపించేవిగా ఉన్నట్లు గుర్తించారు. 420 ప్రసంగాలు లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్, హలాల్ జిహాద్, పాప్యులేషన్ జిహాద్ లకు సంబంధించినవిగా ఉన్నాయి. 169 ఘటనలు ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకున్నవి. ముఖ్యంగా ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. అత్యంత విద్వేష ప్రసంగాలు చేసిన ఎనిమిది మంది నేతల్లో నేతల్లో తెలంగాణకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఉండడం గమనార్హం.

ఆ ఆరుగురి స్పీచెస్ వింటే..

బీజేపీకి చెందిన ఆరుగురు కీలక నేతలు ఈ సారి పార్లమెంట్ బరిలో ఉన్నారు. ప్రతి రోజు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణకు వారివారి నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. టిఫిన్ బ్రేక్, చాయ్ పే చర్చ, మార్నింగ్ వాక్, అల్పాహార విందు.. వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి చొచ్చుకొని వెళ్తున్నారు. అయితే గత వారం రోజులుగా వారి ప్రసంగాలు వింటే.. సేమ్ టూ సేమ్ కనిపిస్తున్నాయి. కాపీ కొట్టినట్టే ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'అయోధ్యలో రామమందిర నిర్మాణం, గతంలో బాంబు పేలుళ్లు.. ఇప్పుడు ప్రశాంత వాతావరణం, రష్యా - ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపించిన మోడీ, జమ్మూకాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, మేకిన్ ఇండియా, లవ్ జిహాద్,' ఇవే అంశాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. దీంతో స్థానిక, రాష్ట్ర సమస్యల గురించి పట్టించుకోకుండా.. ఢిల్లీ హై కమాండ్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ నే వీరు చదువుతున్నట్టు అర్థమవుతున్నది.

- ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్ట్
9640466464

ఎన్నికల వేళ ఏదైనా చెల్లునా!

ఎన్నికల వేళ నేతలు ఏది మాట్లాడినా అది చెల్లు బాటే అనే పరిస్థితి ఉన్నది. మొన్నటికి మొన్న సినీ నటి బీజేపీ మండి అభ్యర్థి కంగానా రనవత్ దేశానికీ మొదటి పీఎం సుభాష్ చంద్రబోస్ అంటూ మాట్లాడుతుంది.అంతా అయోమయం,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో,అధికార బీజేపీ నేతలు, బీజేపీ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న సీఎం లు సైతం ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కాని పరిస్థితి ఉన్నది.

ఇటీవల బీహార్ లో పీఎం మోడీ పాల్గొన్న ఒక సభలో దేశానికీ ఉన్నదే 543 పార్లమెంట్ సభ్యులు కాగా,సీఎం నితీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సారి బీజేపీ 4,000 ఎంపీ సీట్లు దాటి వస్తాయని, బీజేపీ గెలుచుకుంటుందని అంటారు. ఆయన ఉపన్యాసం ను పీఎం వేదిక మీది నుంచి కూర్చుని ఉంటూ ఆశ్చర్యం వ్యక్తం చేయడం విశేషం! ఉపన్యాసం ముగించి వచ్చి నితీష్ కుమార్ పీఎం మోడీ కాళ్ళు మొక్కడం దేశం చూసింది. ఒక సీనియర్ నేత, వయసు లోనూ పెద్ద నితీష్ పీఎం మోడీ కాళ్ళు మొక్కడం ను చూసి బీహార్ సిగ్గుపడిందని, ఇంతగా నితీష్ ఎందుకు దిగజారారో, అంటూ మాజీ బీహార్ ఉప ముఖ్యమంత్రి, ఆర్జెడి, నేత తేజస్వియాదవ్ పేర్కొన్నారు.

రాజస్థాన్ లో ఇదే!

మరో దిక్కు రాజస్థాన్ సీఎం భజన్ లాల్ ఒక సభలో మాట్లాడుతూ 2014 లో బీజేపీ రాజస్థాన్లో 25 ఎంపీ సీట్లు సాధించింది అని, అని,2025 లో 25 సీట్లు సాధించి తీరుతుందని అని అంటారు. అంతా ఆగమాగం మాటలు,2024బదులు 2025 అంటారు. పీఎం రోడ్ షో లలో జనం కూడ రావడం లేదు.ఇలాంటివి ఎన్నో సంఘటనలు, దృశ్యాలు సోషల్ మీడియా లో ట్రోల్ అవుతున్నాయి.

ఖర్గే మాటల్లో కూడ!

అప్పట్లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే ఒక సభలో మాట్లాడుతు ఇలాగే మాజీ పీఎం రాజీవ్ గాంధీ బదులు రాహుల్ గాంధీ పేరు ఎత్తుతూ దేశం కోసం ప్రాణం త్యాగం చేసారు అన్నారు.ఇలా వృద్దులు అయిపోయిన ఈ నేతలు తమ ఉపన్యాసాల్లో ఆవేశం పాలు ఎక్కువ జోడించడం వల్ల పరిస్థితి ఇలాగే ఉంటుంది.

తేజస్వి నాన్వెజ్ తో ఇబ్బందే!

ఎన్నికల ప్రచారంలో హెలికాప్టర్ లో కూర్చుని నాన్ వెజ్ తిన్నాడని బీజేపీ నేతలు బీహార్ లో తేజస్వి యాదవ్ ను ట్రోల్ చేసారు. ఆయన నాన్వెజ్ తో ఇబ్బందే, రాహుల్ గాంధీ నాన్ వెజ్ వండితే ఇబ్బందే! అసలు తేజస్వి చేసింది ఏమిటంటే!అదికూడా శ్రీరామ నవమి ప్రారంభం నాడు తేజస్వి నాన్ వెజ్ తిన్నారని అన్నారు.ఈ విషయాన్ని తిన్నట్లు స్వయంగా తేజస్వి ట్విట్ చేశారు.నిజానికి ఆయన ఆ చేప కూర తిన్న తెల్లారి నుంచి శ్రీరామ నవమి ప్రారంభం ఉంది. అయినా బీజేపీ కి ఎన్నికల్లో ప్రచారానికి, ఇండియా కూటమి ని డామేజ్ చేయడానికి ఒక తురుపు ముక్క కావాలి కాబట్టి ఎన్నికాలాలు మటన్ దంచి తినే గిరిరాజ్ అనే ఈ బీజేపీ నేతే ముందు ఈ ప్రచారం మొదలు పెట్టారని, ఆర్జెడి నేత లు అంటున్నారు. ఎవరు ఏమి తినాలి, ఏది తినవద్దు, అని బీజేపీ వారే నిర్ణయించాలా? మనిషికి తినే స్వేచ్ఛ కూడ లేదా?రాజ్యాంగం ఇచ్చిన ఈ హక్కును హరిస్తారా? అంటూ విషయం మీద దేశం జనం ప్రశ్నించే పరిస్థితి ఉన్నది. ఇదంతా ఎన్నికల ప్రచార నేపథ్యంలో జరుగుతున్నది

రాముడి ఫోటో పెట్టుకుని ఓట్లు!

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రాముడి ఫోటోను తన ముందు పెట్టుకుని బీజేపీ అభ్యర్థి అరుణ్ గోవిల్ ఓట్లు అడుగుతున్నాడు. అరుణ్ గోవిల్ సినీ నటుడు, ఆయన చాలా ప్రాచుర్యం చెందిన రామాయణం టీవీ సీరియల్ లో రాముడి పాత్ర ధారి కూడ, ఇప్పుడు ఆ పాత్ర ను రాజకీయాల్లో అరుణ్ ఉపయోగించు కోవడం విశేషం! ఇండియా కూటమి పరిస్థితి దేశంలో చాలా బాగుంది అనే టాక్ వచ్చేసింది. అందరి నోట ఈ విషయం చర్చగా మారింది!.

ఎన్నికలలో ప్రచార శైలే కారణం!

పార్లమెంట్ ఎన్నికల ప్రచార శైలి ఇప్పుడు అంతా గందరగోళంగా మారింది. అధికారం కోసం ఏమైనా చేయాలి. లక్ష్యం ఒక్కటే రూలింగ్ అండ్ రూలింగ్ అండ్ రూలింగ్, పవర్ చేతిలో ఉంటే ఏమైనా చేయవచ్చు, అనే సాహసం, ఆచరణ ఈ పది ఏండ్ల బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ పరిపాలనలో స్పష్టంగా కనిపించింది. ఇక్కడ ఎవరికి స్వతంత్రత లేదు. అన్నీ ప్రభుత్వం చేతి కిందికే! ప్రభుత్వం చేతిలో అందరూ కీలు బొమ్మలే! ఆడించినట్లు ఆడకుంటే, కటాకటాల వెనక్కే అనే పరిస్థితి వచ్చేసింది. రాజ్యాంగం అంటే పాలకులకు గౌరవం లేదు! ప్రజాస్వామ్యం ను ఫాదర్ ఆఫ్ పవర్ ఎలా అణిచి వేసిందో చూసాము! ఇంకా చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదు. అధికార మార్పు జరగాలి! అందుకు భారతదేశం పౌరులు సిద్ధం అయ్యో సమయం ఆసన్నం అయ్యింది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

రైల్వేల తీరు మారేనా..? సౌకర్యాలు పెరిగేనా..?

రైలులో స్వల్పదూర ప్రయాణాలకు తప్పనిసరిగా సాధారణ టికెట్, దూరప్రాంత ప్రయాణాలకు సాధారణ లేదా ముందస్తు రిజర్వేషన్ ద్వారా టికెట్లను పొందాలి. టికెట్ కొనుగోలు నుండి గమ్యం చేరే వరకు సాధారణ ప్రయాణీకులు చాలా అవస్థలు పడుతున్నారు. సాధారణ టికెట్లను స్టేషన్ కౌంటర్లు దగ్గర, రిజర్వేషన్ టికెట్లను స్టేషన్ కౌంటరుతో సహా ఆన్లైన్లో వ్యక్తిగత ఐడిల ద్వారా తగిన రుసుము చెల్లించి బుక్ చేసుకోవచ్చు. ఇక్కడ నుండే ప్రయాణికుల పాట్లు మొదలవుతాయి. స్టేషన్ కౌంటర్ దగ్గర చేంతాదంత లైన్ ఉంటుంది. స్టేషన్లో సరిపోనన్ని కౌంటర్లు ఉండవు. క్యూలైన్లో జనాలను నియంత్రణ చేసేందుకు రైల్వే పోలీసులు లేని కారణాన బలమున్నోడుకి ముందుగా టికెట్స్ దొరుకుతాయి. మహిళల, వృద్ధుల పరిస్థితి చెప్పనలవి కాదు. ఒక్కోసారి టికెట్ తీసే లోపే ట్రైన్ వచ్చి వెళ్ళిపోతుంది. ఇలాంటి సందర్భంలో ఏమీ చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో ప్రయాణికుడు ఉంటాడు. " మీరు వెళ్ళవలసిన బండి ఒక గంట లేటుగా నడుస్తుంది. అసౌకర్యానికి చింతిస్తున్నాం "అనే స్వాగత పలుకులతో రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశించిన వెంటనే లెక్కలేనన్ని సమస్యలు ఎదురవుతాయి.

రైలు నిలయంలో సౌకర్యాల లేమికి కొదువుండదు. దాహం వేస్తే ఉన్నోడు వాటర్ బాటిల్ కొనుక్కుంటాడు. లేనోడు కుళాయిని వెతుక్కుంటాడు. ప్లాట్‌ఫారమ్ మీద కుళాయి లుంటాయి. కానీ వచ్చే నీరు త్రాగడానికి పనికిరాదు. మరి చల్లని నీటి సౌకర్యం అందుబాటులో ఉంటుంది కదా అని కొంత మంది అనొచ్చు. అవి అందరికీ అందుబాటులో ఉంటాయా అనేదే అంతు చిక్కని ప్రశ్న. చిన్న చిన్న స్టేషన్లో అసలు ఇవి ఉండనే ఉండవు. ఆకలేస్తే తినడానికి ఏది కొందామన్నా స్పెషల్ ధర. పులిసిపోయిన, పాచెక్కిన ఆహార పొట్లాల నాణ్యతను చూసే వీలులేకుండా అందమైన ప్యాకెట్లలో విక్రయిస్తారు. ఇవి కొనుక్కొని తినాల్సిందే. తప్పదు...! ఆకలికి ఏదో ఒక గడ్డి తినాలి కదా..! తినే పదార్థాలు తాజాగా లేకపోయినా ధరలు మాత్రం ఫ్రెష్గా ఉంటాయి. అంత ధరెందుకు అని షాపువాల్లని ప్రశ్నిస్తే..." కొంటే కొను లేకపోతే పో " అనే అర్థం వచ్చేలాంటి చూపులని చూసి నిశ్చేష్టులవడమే తప్ప ఏమీ చేయలేని పరిస్థితి. ఇలాంటి వారి మీద ఫిర్యాదు ఎవరికి చేయాలో తెలియదు. అయినా అంత తీరుబాటు ఉంటుందా? మూత్రానికి పోయి రావాలంటే " పే అండ్ యూజ్ " అనే బోర్డులు కనిపిస్తాయి. దీనర్థం తెలియని సాధారణ ప్రయణికునికి అక్కడికి వెళ్లేంత వరకూ తెలియదు. దీనికి కూడా "రుసుము చెల్లించాలా ? " అని. ఉచిత మూత్రశాలల గురించి చెప్పనవసరం లేదు. అపరిశుభ్రంగా ఉంటాయి. అందుకే చాలా మంది బహిరంగ మల మూత్ర విసర్జన చేస్తున్నారు. దీని కారణాన పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. కొన్నిసార్లు బండి వచ్చే వరకూ ప్లాట్‌ఫారమ్ నంబర్ తెలియపరచరు. కొద్ది సేపు ముందుమాత్రమే అనౌన్స్ చేస్తారు. ఎక్కవలసిన బోగీ ఎక్కడ ఆగుతుందో తెలియక సామాన్యుడు పరుగు పెట్టాల్సిందే. ఈ కారణంతో బండి తప్పిపోయిన వారెందరో ఉంటారు. ఇటువంటి పరిస్థితుల్లో కొన్నిసార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఒక్కోసారి మరణాలు కూడా సంభవిస్తున్నాయి.



సాధారణ బోగీలలో పరిస్థితి: సాధారణ బోగీలలోని అవస్థలను చూస్తే భారత దేశంలో జనాభా పెరిగిందనే విషయం స్పష్టంగా కనిపించేటంత జనాలు ఉంటారు. లోపల సౌకర్యాలు గురించి అడక్కండి. ప్రస్తావించాలంటే ఈ పేజీ చాలదు. తెలుగు టీవీ సీరియల్స్ మించి ఉంటుంది. సాధారణ ప్రయాణీకునికి సాధారణ బోగీలో మాత్రం వెళ్ళే స్థోమత ఉంటుంది. ఈ బోగీలు ఇంచుమించుగా రైలింజన్ తరువాత రెండు, చివర్లో రెండు ఉంటాయి. ప్రతీ స్టేషన్లో పరిమితికి మించి సాధారణ టికెట్స్ విక్రయిస్తారు. అంతమంది ప్రయాణికులకు ఈ నాలుగు బోగీలు సరిపోతాయా..? వీళ్లందరూ ఈ పరిమిత బోగీల్లో సర్దుకోవలసిందేనా..? రైలు ఆగిన రెండు నిమిషాలలోనే పరుగు పరుగున వీటిల్లోకి ఎక్కవలసిందే. జనరల్ కోచ్ లోపల కనీసం కాలు కదపడానికి కూడా వీలుకాదు. పిల్లలు,మహిళలు, వృద్ధులు సామాన్యునిగా ఎందుకు పుట్టామా అని వాళ్లకు వారే తిట్టుకొని ఓర్చుకొని మన ఖర్మ అనుకొని అలా ఉండాల్సిందే. కూర్చోడానికి వీలుకాదు. మరి రాత్రి వేళయితే బాధలు చెప్పనవసరం లేదు. తిరుగుదామా...వద్దా లాంటి ఫ్యాన్లు ఉంటాయి. కనీసం మరుగుదొడ్లకి వెళ్లాలంటే కిక్కిరిసిన జనాల దాటే వీలుకాదు. మరి ఎలా ప్రయాణించాలనే సామాన్యుని ఆవేదనను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

ఆన్లైన్ కష్టాలు: ఇక ఆన్లైన్ బుకింగ్ అవస్థలను చూస్తే ఆన్లైన్లో టికెట్ బుక్ చేసుకునే అవకాశం, సామర్థ్యం ఎంతమంది సామాన్యులకు ఉంటుంది..? పోనీ ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ వాడిని ఆశ్రయిస్తే మన పేరిట ఐడి ఉందా అని అడుగుతాడు. లేకపోతే సృష్టించాలని చెపుతాడు. దీనికి టికెట్ చార్జీతో పాటు అదనపు చార్జీలు వసూలు చేస్తాడు. దీని కోసం ప్రయాణికునికి ఫోన్, పేమెంట్ చెయ్యడానికి ఎటిఎం కార్డ్ ఉండాలి. ఇవి ఎంతమందికి ఉంటాయి. కొన్ని సార్లు పేమెంట్ ఫెయిల్ అవుతుంది. వెంటనే ఖాతాలోకి అమౌంట్ రాదు. మరి వెంటనే టికెట్ బుక్ చేయాలంటే ఎలానో ఆ రైల్వే అధికారులకే ఎరుక. పోనీ నెట్ సెంటర్ వాడి ఖాతాతో బుక్ చేస్తే భవిష్యత్తులో టికెట్ రద్దు చేస్తే వాడి అకౌంట్కే అమౌంట్ వెళుతుంది. వాడి నుండి వసూలు చేయాలంటే చాలా టైం పడుతుంది. రిజర్వేషన్ టికెట్స్ 120 రోజుల ముందుగా విడుదల చేస్తున్నారు. అన్ని రోజుల ముందే ప్రయాణాన్ని ఎంతమంది ప్లాన్ చేసుకుంటారు. ముందుగానే టికెట్ ధర చెల్లించడం వలన రైల్వే శాఖ దగ్గర పెద్ద మొత్తంలో టికెట్ అమౌంట్ నిలువ ఉండడం వలన ఆ శాఖకు వడ్డీ బాగానే వస్తుంది. కానీ సామాన్యుల అంత పెద్ద మొత్తంలో ముందుగానే మదుపు పెట్టాలంటే కష్టం. అప్పులు చేయక తప్పదు.

ఒక్కోసారి కాన్సిల్ చేయాలంటే కాన్సిలేషన్ చార్జీలు ఎక్కువే..! రద్దు చేసిన టికెట్స్ వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి ఎలానూ కేటాయిస్తారు కదా! మరి ఎందుకు రద్దు చార్జీలు వసూలు చేయాలి. ఒక వేళ ఎవరికీ ఈ సీట్లు కేటాయించక పోతే రద్దు చార్జీలు వసూలు చేసినా తప్పులేదు.

ప్రతీ రైలులో సామాన్యులు ఎక్కువగా ప్రయాణించే ద్వితీయ శ్రేణి బోగీల సంఖ్య తక్కువగా, ఎ.సి బోగీల సంఖ్య ఎక్కువగా ఉంటున్నాయి. అందువలన సాధారణ ప్రయాణీకునికి ఇబ్బందులు తప్పడం లేదు. సెకెండ్ క్లాస్ బోగీలు పరిస్థితి చూస్తే, ఆకుడైనా సౌకర్యంగా ఉంటుందా...? అంటే అదీ ఉండదు. కొంతమంది జనరల్ టికెట్ తీసుకొని రిజర్వుడ్ బోగీలు ఎక్కిస్తున్నారు. మరి వీళ్ళని టి.సి లు చూడడం లేదా? లేదా ఇంకేమైనా తెలియని లాజిక్ ఉందా ? అని తెలుసుకోడానికి పెద్ద పెద్ద డిగ్రీలు అవసరం లేదు. ఇవన్నీ బహిరంగ రహస్యాలే..! మరి ముందుగానే రిజర్వేషన్ చేసుకోవడం ఎందుకు ? ఎ.సి టికెట్ ధర ఎక్కువే కానీ సౌకర్యాలు తక్కువే. ఎ.సి లో రగ్గులు, దుప్పట్ల వాసన బాగోదు. ఆడుగుదాం అంటే అటెండెంట్ భాష మనకి రాదు. మన భాష వారికి అర్థంకాదు. ప్రాంతీయ భాష లో మాట్లాడే వారుండరు.

బోగీల్లో భోజనం ధరకు తగ్గ నాణ్యత ఉండదు. మూత్రశాలలు బాగుండటం లేదు. ఒక్కోసారి నీరు రాదు. ఎవరికి చెప్పాలి..? లగేజీ, సెల్ ఫోన్ దొంగతనాలు జరుగుతున్నాయి.139 నంబర్కి ఫోన్ చేద్దామంటే లైన్ కలవదు. కలిసినా రకరకాల ఆప్షన్స్ అడుగుతుంది. అదీ దాటి వెళ్తే చివరికి మనకు తెలియని భాషలో అవతలి వారు మాట్లాడుతారు. అందరికీ హిందీ, ఇంగ్లీష్ రాదు కదా..! ఆన్లైన్లో రైల్ మదాద్ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చని ఎంతమందికి తెలుసు ?

ముందుగా వేళకు ట్రైన్ వచ్చేటట్లు చూడాలి. టికెట్స్ కొనుగోలుకు సరిపడినన్ని ఆఫ్ లైన్ కౌంటర్స్ ఏర్పాటుచేయాలి. రద్దీ నియంత్రణ కొరకు రైల్వే పోలీసులను ఉంచాలి. జనరల్ బోగిల సంఖ్య పెంచాలి. పరిశుభ్రమైన ఉచిత మరుగుదొడ్లు అందుబాటులో ఉండాలి. స్టేషన్ ఆవరణలో, బోగీల్లో సౌకర్యాలు బాగుండాలి. ఆహార ధరలు, నాణ్యతపై నియంత్రణ ఉండాలి. సాధారణ టికెట్ తీసుకున్న వారికి ఉన్నత శ్రేణి కోచ్లలో ప్రవేశాన్ని నిషేధించాలి. స్లీపర్ కోచ్లలో తెల్లవారు ఝామునే 3 గంటలకే టీ కాఫీలు విక్రయాలు అరికట్టాలి. లగేజీ , సెల్ ఫోన్లు దొంగలించే వారి నుండి ప్రయాణీకులను రక్షించాలి. ముందస్తు రిజర్వేషన్ 120 రోజుల నుండి 30 రోజులకు తగ్గించాలి. రిజర్వేషన్ చేసేటప్పుడు తక్కువ ధర వసూలు చేసి ప్రయాణ తేదీకి 10 రోజుల ముందు టికెట్ ధర మొత్తం చెల్లించే విధానాన్ని తీసుకురావాలి. తత్కాల్ టికెట్ల సంఖ్య పరిమితం చేయాలి. రిజర్వేషన్ టికెట్ రద్దు చార్జీలు తగ్గించాలి.

జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

పొద్దు వాలిపోతుంది..? కాయ రాలిపోతుంది?

ఎగిరిపోతున్నాయి
...ఎండుటాకులు
కూలిపోతున్నాయి
...ఆశలసౌధాలు
కృంగిపోతున్నాయి ...ఆశయాల
పునాదులు
కమ్ముకొస్తుంది ...చిమ్మచీకటి
వినిపిస్తున్నాయి ...విషాదగీతాలు
కలిసిపోతున్నాయి ...గాలిలో
తీపిజ్ఞాపకాలు
విడిపోతున్నాయి ...అనుబంధాలు
తెగిపోతున్నాయి ...బంధాలు
సమాధి అవుతున్నాయి
...రాత్రికిరాత్రే రక్త సంబంధాలు
పక్కుమని నవ్వుతున్నాయి
...పెరటిలోని మొక్కలన్నీ...
...నింగిలోని చుక్కలన్నీ..... నిన్న
...కలిసి...నవ్విన
కమ్మని కబుర్లు చెప్పిన మనిషి
నేడు జీవితమంటే నీటిబుడగని...
ఏక్షణమైనా మాయమౌతుందని...
జీవితమంటే..?
ఎండిపోయిన ఆకేనని...
పండిపోయిన కాయేనని...
నేడోరేపో నేలరాలి గాలిలో
ధూళిలో కలిసిపోక తప్పదని...
హెచ్చరిక చేసిన మనిషే...
నేడు భళ్ళున తెల్లవారినా ఇంకా
కళ్ళుతెరవకపోతే...
వెక్కివెక్కి ఏడుస్తున్నాయి
...ఆర్జించిన ఆస్తులు
తమను వెంటతీసుకు పొమ్మని...
కన్నీరు కారుస్తుంది...కారు
తన యజమాని పార్థివదేహాన్ని
కాటివరకైనా మోసుకు
పోనిమ్మని...
ప్రపంచానికే ప్రాణాధారమైన
ఈ సూర్యచంద్రులు
ఈ మనిషి పుట్టి గిట్టేవరకు
ఆహారాన్ని...నిద్రను...నీడనివ్వగలే
ం
కాని కన్నుమూసి పడివున్న
ఆ కట్టెకింతప్రాణం
పోయలేకున్నారు
ఈ సూర్యచంద్రులకన్న
శక్తివంతమైన
ఆగ్రహించే గ్రహాలను సైతం
నియంత్రించే అతీంద్రియశక్తి
ఏదో విశ్వంలో దాగిఉంది
ఎండిపోయిన ప్రతిఆకు...
పండిపోయిన ప్రతిపండు...
చెట్టు నుండి రాలిపోక తప్పదు
గాలిలో ధూళిలో కలిసిపోక
తప్పదు
మట్టిలో పుట్టి పెరిగిన ప్రతి
మనిషి
మట్టిగా మారి
మాయమైపోతున్నాడు
మంచు ముక్కలాగ కరిగి
పోతున్నాడు
తిరిగిరాని లోకాలకు తరలి
పోతున్నాడు
ఔను సోదరా మానవ జీవితమే
ఇంతరా..!
అది ఎవరికీ అంత బట్టని ఒక
వింతరా...!!

పోలయ్య కవి కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

బహుజన బతుకుల్లో జ్యోతి మహాత్మా పూలే

జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో గోవిందరావు చిన్నాబాయి దంపతులకు జన్మించాడు వెలుగును సూచిస్తూ అతని తల్లిదండ్రులు అతనికి జ్యోతి అనే పేరు పెట్టారు. ఆ రోజుల్లోనే కుమారునికి చదువు చెప్పించాలనే ఆలోచన తండ్రి గోవిందరావుకి కలిగింది. అయితే బ్రాహ్మణేతరులకు విద్య నేర్పే సంప్రదాయం ఆనాడు లేదు దింతో పూలే తండ్రి తన కుమారుడికి విద్యా నేర్పించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తండ్రి పట్టుదలతో పూలే క్రమంగా మరాఠీ భాష పై పట్టు సాధించారు.పగలు తండ్రికి పనిలో సహాయపడుతు రాత్రిళ్లు గుడి దీపం వెలుగులో చదువుకునేవాడు,క్రమంగా ఆయన ఇంగ్లీష్ భాషపై కూడా పట్టు సంపాదించాడు. నాటి ఆచారాల ప్రకారం ఆయనకు 13 ఏళ్ళకే వివాహం జరిపించారు. వధువు పుణె వద్ద ఉన్న కవాడీ గ్రామానికి చెందిన సావిత్రిబాయి పెళ్లి సమయానికి ఆమె వయస్సు ఎనిమిదేళ్లు. నిమ్న వర్గాల బాలికల కోసం పూలే పాఠశాల స్థాపించినప్పుడు ఆయన ఉపాధ్యాయునిలు దొరక్క ఇబ్బంది పడుతున్నాడని గమనించిన ఆమె తను స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారారు. అప్పట్లో మహారాష్ట్ర లో వచ్చిన కరువు కాటకాలల్లో ఆమె చేసిన సేవలు అపూర్వం. రాష్ట్రంలో ప్లేగువ్యాధి ప్రబలిన రోజుల్లో రోగులకు సేవ చేస్తూ ఆ ప్లేగు వ్యాధికే ఆయె బలయ్యారు. జ్యోతిరావ్ పూలే జీవితంలో జరిగిన ఓ ఘటన ఆయన జీవన గమనాన్ని మార్చేసింది ఓ బ్రాహ్మణ స్నేహితుని ఆహ్వానాన్ని మన్నించి వివాహానికి వెళ్లిన పులేకి ఊరేగింపులో బ్రాహ్మణులు తప్ప ఎవరు ఉండకూడదన్న మాటలు సూలల్లా తాకాయి. అది వర్ణవ్యవస్థ పై ఆయన తిరుగుబాటుకు నాదిగా మారింది. శూద్రులు పడుతున్న బాధలు ఎదుర్కొంటున్న అవమానాల నుంచి వారిని విముక్తి చేయాలని పూలే సంకల్పించారు. తాను బ్రాహ్మణికానికి వ్యతిరేకం కానీ బ్రాహ్మణులకు కాదని ప్రకటించి అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా జ్యోతిరావుపూలే పోరాటం చేశారు. విద్యా ద్వారానే నిమ్న వర్గాలకు అణచివేత నుంచి విముక్తి లభిస్తుందన్న దృఢ విశ్వాసంతో ఆయన వారి విద్యా వ్యాప్తి కోసం కృషి చేశారు. విద్యా సంస్థల స్థాపనకు సహృదయులైన విదేశీయుల నుంచి సైతం విరాళాలు సేకరించేవారు. ఆయన సేవలకు విదేశాలలో కూడా ప్రచారం లభించడంతో బ్రిటిష్ ప్రభుత్వం 1852లో పూణే కళాశాల ప్ర

బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలి

- మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల
- కాలనీల సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఈటల

ఎల్బీనగర్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్ళం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఈటల రాజేందర్‌కి మద్దతుగా హయత్ నగర్ డివిజన్ కాలనీల సంక్షేమ సంఘల ఆత్మీయ సమ్మేళనం డివిజన్‌లోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ..కరోనాలో మంత్రిగా మొట్టమొదటి కరోనా పేషంట్ ను స్వయంగా వెళ్లి కలిసిన మొదటి మంత్రిని నేను. కష్టకాలంలో అండగా ఉన్నానని అన్నారు .మోదీ పేదవాళ్లకు కరోనా సమయం నుండి 5 కేజీల బియ్యం అందిస్తున్నారు. ఇంకా 5 ఏళ్లు ఇస్తమంటున్నారు. కరోనా మహమ్మారి కాలంలో ప్రతీ ఒక్కరికీ తిండికి లోటు లేకుండా మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యం ఇచ్చారు మోదీ. రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజానీకానికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇప్పించారు మోదీ. ఎంతో అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఉచితంగా కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేయలేకపోయాయని అలాంటిది మనదేశం ఇతర దేశాలకు కూడా కరోనా వ్యాక్సిన్స్ అందించి ఆదుకుందని తెలిపారు. గతంలో బ్యాంకులంటే తెలియని పేద ప్రజానీకానికి కూడా జన్ ధన్ ఖాతాల ద్వారా జీరో బ్యాలెన్స్ ఎకౌంట్లు ఓపెన్ చేయించారు ప్రధాని మోదీ. నేడు ప్రతీ చిన్న వ్యాపారులు కూడా డిజిటల్ పద్ధతిలో ఫోన్‌పే ద్వారా సులువుగా డబ్బు ట్రాన్సఫర్స్ చేసుకుంటున్నారు. మోదీ 2 లక్షల 50 వేల ఇళ్లు అర్బన్ హౌసింగ్ కింద తెలంగాణకు మంజూరు చేస్తే అవికూడా కెసిఆర్ కట్టలేకపోయాడు. 1.75 లక్షల ఇళ్లు కట్టిన అంటారు. కానీ పంచింది 70 వెలు. కట్టినవి పేదలకు ఇవ్వక దర్వాజాలు, కిటికీలు పీక్కు పోతున్నారు.కానీ మోదీ గారు దేశంలో 4 కోట్ల ఇళ్లు కట్టించారు.12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన బిడ్డ నరేంద్ర మోదీ అని గుర్తు చేశారు. 11 స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ను 5వ స్థానంలో ఉంచారు. మళ్ళీ అధికారం ఇస్తే మూడవ స్థానానికి తీసుకు వస్తా అంటున్నారు.ఒకే దేశం ఒకే చట్టం అమలులోకి తెచ్చిన వ్యక్తి నరేంద్ర మోదీ. రామమందిరం నిర్మాణం చేసి మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడారని .ఇంతటి గొప్ప నేత అయిన నరేంద్రమోదీని మనం గెలిపించుకోవలసిన అవసరం ఉందని ప్రజలకు వివరించారు. అందుకే ఇప్పుడు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ పార్టీని కమలం పువ్వు గుర్తుకే ఓటేసి గెలిపించవలసిందిగా వారు తెలిపారు..అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న గొప్ప నాయకులు, భారతియా జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి, మచ్చలేని నాయకత్వం ఉన్న ఈటల రాజేందర్‌కి రాబోవు పార్లమెంట్ ఎన్నికలో ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష,, రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, ఎల్‌బి నగర్ కన్వీనర్ కొత్త రవీందర్ ,డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, బీజేపీ నాయకులు, హయత్ నగర్ డివిజన్ కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక దార్శనికుడు పూలే

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11(జనం సాక్షి):

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని, ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, జ్యోతి రావు పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు సావిత్రి బాయిచే విద్య నేర్పించారని, చరిత్రలో సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి పోయారని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను పూర్తి చేసే క్రమంలో ప్రతి ఒక్కరు పునరంకితం కావలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, బిసి సంక్షేమ అధికారి విమల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ త్యాగాలకు నిలువెత్తు నిదర్శనమే రంజాన్

కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :

రంజాన్ పండుగ అంటేనే ప్రేమ, త్యాగాలకు నిలువెత్తు నిదర్శమని, మహమ్మద్ ప్రవక్త పిలుపు ప్రకారం ప్రపంచంలోని ఏ ముస్లిం కూడా పవిత్రమైన రంజాన్ పండుగ రోజున ఉపవాసం ఉండకూడదు అనేదే ఆయన అభిమతం అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాస్ జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నిర్వహించుకునే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అరె శేర్లింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ముస్లిం సామాజిక అభ్యున్నతి కోసం, అల్లాహ్ ప్రవచనాలను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఎంతో శ్రమించి యావత్ ప్రపంచానికి ప్రేమానురాగాలను పంచిన మహోన్నత దైవమని అభివర్ణించారు. ఈ సందర్భంగా మాదాపూర్, ఆల్వేల్ కాలనీ డివిజన్ పరిధిలోని ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌడ్, కనకమామిడి, నరేందర్ గౌడ్, జమీర్, సయ్యద్ తాహిర్, హుస్సేన్, మల్లేపల్లి సాంబశివరావు, ప్రభాకర్, రెహమాన్, మారెళ్ళ శ్రీనివాస్, పట్వారి, శశిధర్ శిరీష, సత్తూర్, సుదర్శన్, మూర్తి, అశోక్, రవి, రాజా, మజ్జర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

- దేశంలో మార్పు రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రావాలి
- రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 11(జనం సాక్షి)

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని ప్రైవేటు కళ్యాణ వేదిక లో జరిగిన తాండూర్ మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజీత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కూడా తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి పనిచేయడం వల్లనే తాండూర్‌లో నేను ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంకు ప్రజలు పది సంవత్సరాలు సమయం ఇచ్చిన పూర్తి స్థాయిలో ఇచ్చిన హామీ లు అమలు చేయలేదని అన్నారు. ప్రజా పాలన ద్వారా గ్రామాల వారీగా లబ్దిదారుల వివరాలు ఇంటి వద్దకే వచ్చి తీసుకున్నామని త్వరలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీ నేరవేర్చే స్థానిక ఎమ్మెల్యేగా నేను భాధ్యత తీసుకుంటాననీ అన్నారు. సికింద్రాబాద్–హైదరాబాద్ జంట నగరాలుగా ఏ విధంగా అయితే అభివృద్ధి చెందినయో అతి త్వరలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కొడంగల్ తాండూర్ కూడా జంట నగరాలుగా అభివృద్ధి కాబోతున్నాయని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో మనకి బిఆర్ఎస్ – బిజెపి రెండు పార్టీలు కలిసి వస్తున్నాయి. ఆ రెండు పార్టీలకు అభ్యర్థులు పైపైకి వేరే అయిన లోలోపల రెండు పార్టీలు ఒక్కటేనని వారిని నమ్మవద్దని అన్నారు. అదే విధంగా మన ప్రజా ప్రభుత్వం వందరోజుల పాలనలో 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత మన ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజీత్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తోగెలిపించే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఎంపీ అభ్యర్థి రంజీత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి అందుబాటు అంటూ రాజకీయలోకి వచ్చిన నాకు చేవెళ్ల ప్రజల ఆశీస్సులతో ఎంపీగా నాకు మొదటి సారి అవకాశం వచ్చిందని ,ఈ గడిచిన 5 సంవత్సరాలు ప్రజలకు సేవా చేసే అదృష్టం నాకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. తాండూర్ నియోజకవర్గం నుంచి అత్యధిక మేజార్టీ వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, ఎన్నికల అనంతరం తాండూరు అభివృద్ధిలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి తోడుగా ఉంటానని అన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్కపూర్ మాజీ సర్పంచ్ పాండరి ,రవి సింధే మాజీ యంపిటిసి, కొత్లపూర్ మాజీ సర్పంచ్ సాయిలు, కోటాబాస్పల్లి శ్రీశైలం, వడ్డే తిమ్మప్ప లక్ష్మణ్, నారాయణపూర్ భీం రెడ్డి, హమీద్ మీయా ,చెన్ గేష్ పూర్ కోనాపూర్ నుండి కె.రాజు గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి, రవిందర్ గౌడ్, అంతారం తాండ నుంచి భద్ర్యా, రాంజీ నాయక్‌తో పాటు సుమారు 500 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఖండించాలి

మేడ్చల్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నిమ్మల నరసింహులు

జవహర్ నగర్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)

అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జెండాలను ఎగురవేసి వాడవాడలా గ్రూప్ మీటింగులు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లోని గిరి ప్రసాద్ నగర్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ రాష్ట్ర సెక్రటరీ పశ్య పద్మ రైతు సంఘం జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నిమ్మల నరసింహులు, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. పశ్య పద్మ మాట్లాడుతూ.. అఖిల భారత కిసాన్ సభ ఏర్పడి 88 సంవత్సరాలు నాడు బ్రిటిష్ పాలకులకు నిరంకుశత్వానికి వ్యతిరేక దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతులను సమీకరించి సంఘాలను ఏర్పాటు చేశారు. బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి విజయాన్ని సాధించగలిగాం నేడు బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న ఎన్డీఏ పాలకుల రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఖండించడానికి సాగుతున్న రైతు ఉద్యమంలో ఏఐకేఎస్ కీలకమైన పాత్రను నిర్వహిస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతు వ్యతిరేకి బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులను ఓడించడానికి సమయత్నం కావాలని పశ్య పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిహెచ్ దశరథ, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట్రెడ్డి, మోతే రాజేశ్వరి, జంగయ్య, కనకయ్య, లక్ష్మణ్, చంద్రయ్య, చైతన్య, పద్మ, లక్ష్మి,లత కవిత, ఫాతిమా, లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మోడీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం

బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శంషాబాద్, ఏప్రిల్ 11 (జనం సాక్షి)

దేశవ్యాప్త పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి చేవెళ్ల అభ్యర్థి కోండా విశ్వేశ్వర్ రెడ్డి శంషాద్ మండల గ్రామాలను చుట్టేస్తున్నారు. శంషాబాద్ మండల అధ్యక్షులు చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బుక్కా వేణుగోపాల్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి సీనియర్ బిజెపి నాయకులతో కలసి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి శంషాబాద్ మండలంలోని రాయన్నగూడ, ననాజీపూర్, కాచారం, జుకల్, అల్లికోల్ తాండ, పెద్ద షాపూర్, మదనపల్లి, మదనపల్లి పాత తాండ, పాలమకుల, పిల్లనిగూడ, పెద్ద తూప్ర, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కోండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా ఆరోగ్యారెంటీలు ఎటు పోయాయని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు. నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఆరోగ్యారెంటీలు తెలంగాణలో అమలుకు నోచుకోలేదన్నారు. అమలు నోచుకోలేని హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేశారు. ఓటు అడిగి హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ నుండి మారీ 70 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ మోసాలని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. చేవెళ్లలో బిజెపి భారీ మెజార్టీతో గెలుస్తామన్నారు. ప్రచారంలో బిజెపి నాయకులు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నందకిషోర్ గుప్తా, మదన్ రెడ్డి, వినయ్ రెడ్డి, నాన్న వాళ్ళ కుమార్ యాదవ్, సిద్ధులు, ఎంపీటీసీ బుక్క ప్రవీణ్, సీనియర్ నాయకులు చంద్రయ్య, లక్ష్మయ్య, స్వామి, మహిపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజ్ రెడ్డి, వంశి యాదవ్, పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయాల్లో కాగ్నా నీటిని వాడుకునేందుకు చర్యలు చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

తాండూరు ఏప్రిల్ 11(జనం సాక్షి)

వేసవినీ దృష్టిలో పెట్టుకొని అత్యవసర సమయాల్లో ప్రజలకు తాగు నీటిని అందించేందుకు కాగ్నా నది నీటిని వాడుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. గురువారం తాండూర్ పరిసర ప్రాంతంలోని కగ్నా నది సమీపంలోని పంపు హౌస్ ను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా వెళ్లి పరిశీలించారు. వేసవిలో మిషన్ భగీరథ నీరు అనుకోని పరిస్థితుల్లో నిలిచిపోయినట్లయితే ప్రజలకు త్రాగునీరు కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా కాగ్న నీటిని వాడుకునేందుకు విలుగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కాగ్నా నదిలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్‌తో పాటు మిషన్ భగీరథ తాండూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, డిఈ శశాంక్ మిశ్రాలు ఉన్నారు.

రంజాన్ మాసం త్యాగానికి నిలువెత్తు నిదర్శనం

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 11 (జనం సాక్షి) :

త్యాగం దయా సానుభూతి వంటి మానవతా విలువలపై ఆధారపడి అల్లాహ్ పుట్టినరోజున జరుపుకునేదే రంజాన్ పండుగని, యావత్ ప్రపంచంలోని ముస్లిం సోదరులంతా ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగను తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నదే తమ అభిపాతమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు రంజాన్ ముగింపును పురస్కరించుకొని పర్వదినం రోజున ఆయన గురువారం పలువురు ముస్లిం సోదరుల ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రంజాన్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే తో పాటు శేలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం ప్రవక్త అల్లాహ్ ఇచ్చిన ప్రేమ పిలుపులో భాగంగా త్యాగం, మానవత్వం, ప్రేమలను ఆధారంగా చేసుకొని ముస్లిం సోదరులంతా రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, గత 30 రోజులుగా నిర్వహిస్తున్న ఉపవాస దీక్షలను తెలంగాణ రాష్ట్ర, భారతదేశ సంక్షేమం కోసం అల్లాహ్ ను కోరుతూ విరమించాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విజ్ఞప్తి చేశారు. ఆయా ప్రాంతాలలో ముస్లిం సోదరులు ఇచ్చిన రంజాన్ పండుగ దావత్ లో ఎమ్మెల్యే పాల్గొని వారికి రంజాన్ పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్, అక్బర్ ఖాన్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు, ముస్లిం సోదరులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పవిత్ర రంజాన్‌లోని అంతరార్థం తెలుసుకుని ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గాన్ని అనుసరించాలని మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ న్యూ గంజ్ ఈద్గా వద్ద రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలిపారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులతో కాసేపు ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తాను వరిలో ఉన్నానని తనను గెలిపించాలని కోరారు. మైనార్టీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఆమె తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా హిందువులు ముస్లిం మైనారిటీ సోదరులు పరస్పరం పండగ శుభకాంక్షలు చెప్పుకోవడం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినుల పట్ల అనునిత్యం జాగ్రత్తగా ఉండాలి

- విద్యార్థినిల అస్వస్థతపై విచారణ
- జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేత
- ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

తాండూరు ఏప్రిల్ 11(జనం సాక్షి)

వసతిగృహంలోని విద్యార్థినుల పట్ల అనునిత్యం జాగ్రత్తగా ఉండాలని ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. విద్యార్థినులు అస్వస్థతపై వచ్చిన ఫిర్యాదు లకు జిల్లా కలెక్టర్ పూర్తి నివేదిక కోరినందున గురువారం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల చెన్ గేష్ పూర్, మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ,ఐనెల్లి గ్రామం జిన్‌గుర్తి ఎక్స్ రోడ్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ..మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో బుధవారం సాయంత్రం మౌనిక తండ్రి నరసింహులు, సుమిత్ర తండ్రి రామకృష్ణ అను ఐదవ తరగతి విద్యార్థినులు అస్వస్థతకు గురికాగా, సుమిత్రకు తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం సాయంత్రం చికిత్స అందించారు. మౌనికను వారి తల్లిదండ్రులు యాలాల మండలం రాఘవపూర్ వారి సొంత గ్రామానికి తీసుకెళ్లడం జరిగింది. ప్రస్తుతం ఇద్దరు విద్యార్థినులు క్షేమంగా ఉన్నారు. మౌనిక తండ్రితో చరవాణిలో సంప్రదించి తగు సూచనలు జారీ చేశారు.కేజీబీవీ పాఠశాల జిన్ గుర్తి క్రాస్ రోడ్ వద్ద గల పాఠశాలలో వి.అలేఖ్య తండ్రి కీ.శే.ఎల్లప్ప, గ్రామం అంతారం , తాండూరు మండలం విద్యార్థిని ఈనెల 28వ తేదీ నాడు అస్వస్థతకు గురికాగా వారి తల్లిదండ్రులకు పాఠశాల ప్రత్యేక అధికారి సమాచారం అందించగా, విద్యార్థిని యొక్క అన్న వచ్చి తీసుకెళ్లడమైనది. ఆ విద్యార్థిని రక్తహీనతతో బాధపడుతున్నందున విద్యార్థిని యొక్క తల్లి మరియు బంధువులు అలేఖ్య ను గాంధీ హాస్పిటల్ , సికింద్రాబాద్ లో చేర్పించారు. ప్రస్తుతం చికిత్స కొనసాగుతుందని తెలిపారు. రెండు పాఠశాలలలో విద్యార్థులలో మాట్లాడి తగు విచారణ చేసి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాల యొక్క వంటశాల గదులను, నీటి సరఫరా గదులను పరిశీలించారు. సమగ్ర నివేదిక జిల్లా కలెక్టర్ కు పంపించామని తెలిపారు. విద్యార్థినుల పట్ల అనునిత్యం జాగ్రత్తగా ఉండాలని సంబంధిత అధికారులకు, ప్రిన్సిపాల్ లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఉప తహసిల్దార్ విజయేందర్, మండల గిర్దావర్ బాలరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడు

జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాలన్నడిగడ్డ, మార్చి 11 (జనం సాక్షి)

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ వీరబద్రప్ప, బిసి సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, ఈడి ఎస్సి కార్పోరేషన్ రమేష్ బాబు, డివైఎస్ఓ బివిఎస్ ఆనంద్, కలెక్టరేట్, బిసి వెల్ఫేర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రైతుబంధుపై మాట్లాడరెందుకు?

పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం

మక్తల్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)

మక్తల్ మండల పరిధిలోని గోలపల్లి, మంతన్ గోడ్, సామన్ పల్లి, జక్లేర్ గ్రామాలు పర్యటించి రైతులు, యువకులతో రామలింగం మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రైతుబంధు విషయంలో రైతులను చాలా ఇబ్బంది పెడుతుందని వారు ఆగ్రహ వ్యక్తం చేశారు. నిజంగా మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఇప్పటివరకు రైతుబంధును పూర్తి చేయలేకపోయారని వారు ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో 45% రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో రైతుబంధు నిధులు దుర్వినియోగం అయ్యాయని మోసపూరితమైన మాటలు మాట్లాడుతూ రోజూ రైతులను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. యువత ఆశయాలను తుంగలో తొక్కి రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వేస్తామని చెప్పి నేటికీ జాబ్ క్యాలెండర్‌ను సైతం మరిచిపోయి యువకులను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని వారు అన్నారు. పాలమూరు పార్లమెంటు పరిధిలో విద్యారంగంలో వెనుకబడి ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏడు నియోజకవర్గాలకు పాలిటెక్నిక్ కళశాలలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, సూరి, నరసింహ, రాజేందర్, ఎల్లప్ప, అనిల్ బాలు పాల్గొన్నారు.

అల్లా దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (జనం సాక్షి)

రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం మహబూబ్ నగర్ లోని మార్కెట్ యార్డ్ సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సామూహిక ప్రార్థనలలో మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రహమాన్ మరియు తదితరులున్నారు.

జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పద్మావతి కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డిలు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను మరువలేనివన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న సంకల్పంతో సమాజంలో మార్పు తెచ్చేందుకు ఆయన చేసిన సేవను వారు కొని ఆడారు. జ్యోతిరావు పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చను బలోపేతం చేయాలి

నాగురావు నామాజి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఓబీసీ మోర్చా ను బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ కోరారు. గురువారం నారాయణపేట బిజెపి జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఓబీసీ మోర్చా నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా నాగురావు మాట్లాడుతూ ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పెద్దపీట వేశారని అన్నారు. అంతే కాకుండా మంత్రి పదవుల్లో ప్రాధాన్యత కల్పించారని అన్నారు. కాగా పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపు లో సరైన ప్రాధాన్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఓబీసీ మోర్చా ను పటిష్టం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి విజయం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వెంకట్రములు (మక్తల్)జిల్లా కార్యదర్శిగా సింగారం ఆంజనేయులు గౌడ్, మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడుగా వాకిటి మల్లేష్, జిల్లా కార్యదర్శిగా బట్టి మహదేవ్ నియమితులయ్యారు .వారిని నాగురావు నామా జీ, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అపిరెద్ది పల్లి రాము, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రఘుపాల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

- పార్లమెంట్ ఎన్నికల ప్రచార రథయాత్ర ప్రారంభం
- ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)

పేదల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధియో కలిగి ఉన్న వ్యక్తి మెదక్ టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అని సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి సదాశివపేట రెండు మున్సిపాలిటీలు నాలుగు మండలాలకు టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ప్రచార రథయాత్రలను పోతిరెడ్డిపల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి రథయాత్రలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్ రామ్ రెడ్డికి ప్రజాసేవ చేసే గుణమున్న వ్యక్తి కలెక్టర్‌గా సేవలందించిన వ్యక్తి వెంకటరామిరెడ్డి అని అన్నారు. అలాంటి వ్యక్తికి పార్లమెంట్ కుపంపిస్తే మెదక్ పార్లమెంటు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. విద్యార్థుల కోసం పివిఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి నియోజకవర్గంలో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్న ఆలోచన గొప్పదని పేద కుటుంబాలకు భారం పడొద్దని ఆలోచనతో నియోజకవర్గంలో రూ. 1 రూపాయికే ఫంక్షనల్ అందుబాటులోకి తెస్తామని చెప్పడం అభినందనీయం.. పేదరిక నిర్మూలన కావాలంటే మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, మామిళ్ల రాజేందర్, విజేందర్ రెడ్డి, విఠల్, నాగరాజ్ గౌడ్, నర్సింలు, విష్ణు ,విఠల్, చీల మల్లన్న, శ్రావణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అల్లా దయతో ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవాలి

- పంటలు బాగా పండి ప్రజలు రైతులు సంతోషంగా జీవించాలి
- గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

గద్వాల నడిగడ్డ, మార్చి 11 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీలో గల ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించేలా అల్లాను ప్రార్థించాలని ముస్లిం సోదరులను కోరారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల ప్రాంతంపై అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, గద్వాల పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్ కుమార్ జడ్పిటిసి రాజశేఖర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి మురళి నరహరి శ్రీనివాసులు విష్ణుప్రియ దౌలు, పట్టణ అధ్యక్షులు గోవింద్, పట్టణ ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 11 (జనం సాక్షి)

నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వనపర్తి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా అన్నారు. భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా కార్యాలయంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో మహిళా మోర్చా పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఎన్నికకు సంబంధించిన, సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో పూర్తిస్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకుని మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపుకు మహిళా మోర్చా ముందుండి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పూలే 197వ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడే చదువు ప్రాముఖ్యతను గుర్తించిన ఆయన మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని గ్రహించి, సావిత్రి బాయ్ పూలే తో కలిసి మహిళలు చదువుకునేందుకు కృషి చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని వారి జీవిత చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దేవరకద్ర నియోజకవర్గంలో రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మైనార్టీ సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ అలీ, అన్వర్‌ల నివాసంలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అల్లా దయవల్ల నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 11 (జనం సాక్షి)

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో గురువారం జిల్లా బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది హాజరై మహాత్మా జ్యోతిబా

పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మతసామరస్యానికి ప్రతిక రంజాన్

- ఈదిగ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)

పవిత్ర రంజాన్ వేడుకలను మక్తల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి ఈద్గకు వెళ్లి ప్రార్థనలు చేశారు. మత పెద్దలు శాంతి సందేశాన్ని ఇచ్చారు. మానవతా స్వభావంతో జీవించాలని ఉద్బోధించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు అన్నదానాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులను కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వివిధ పార్టీలకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ, వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ నియోజకవర్గ ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలని కోరుకున్నారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ.. సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అన్నారు. అల్లాహ్ దీవెనలతో నియోజకవర్గ ప్రజలకు సకల శుభాలు కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, కోళ్ల వెంకటేష్, బోయ రవికుమార్, కట్ట సురేష్, గణేష్ కుమార్, ఆశిరెడ్డి, మల్లికార్జున్, తాయప్ప, నారాయణ, గోవర్ధన్, మైనార్టీ పెద్దలు మౌలానా అబ్దుల్ కబీ సాబ్, చిట్యాల నిజాం పాషా, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా

ఆదివాసీ మహిళల పోరాటం

1822, 1825-26, 1839-41 మధ్య జరిగిన రామోశి తిరుగుబాటులో, మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలలో నివసించే రామోశి తెగ వారు కరువు, ఆకలితో విసిగిపోయారు, సతారా చుట్టుపక్కల ప్రాంతాలను దోచుకున్నారు, బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేశారు. అల్లూరి సీతారామ రాజు నాయకత్వంలో ఆంధ్ర ప్రదేశ్‌లో రంపా తిరుగుబాటు (1822-24) గెరిల్లా యుద్ధంగా జరిగింది. మణిపూర్, నాగాలాండ్‌లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆదివాసీలు అనేక తిరుగుబాట్లు చేశారు. ఈ ఉద్యమాలన్నింటిలో స్త్రీలు ప్రధాన భాగంగా వున్నారు. కొన్నింటిలో సమాన భాగస్వామ్యం వుంటే మరి కొన్నింటిలో సహాయక శక్తులుగా వున్నారు.

1855లో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన సంథాల్ 'హుల్ విప్లవం' చరిత్రలో చాలా ప్రసిద్ధి చెందింది. దీని నాయకులు సిద్దు ముర్ము, కాను ముర్ము. జార్ఖండ్‌లోని హజారీబాగ్, గిరిడి మధ్య ఉన్న భోగనాడిహ్ అనే గ్రామం దీనికి కేంద్రంగా ఉండింది. సిద్దు-కాను కుటుంబం ఇక్కడే వుండేది. అతని కుటుంబంలోని నలుగురు అన్నదమ్ములు సిద్దూ, కాను, చాంద్, భైరవ్‌లు, ఇద్దరు అక్కాచెళ్ళెళ్ళు ఫూలో- ఝూనులు అందరూ ధైర్య సాహసాలతో తిరుగుబాటుకు నేతృత్వం వహించారు. ఈ ఉద్యమం స్థానిక వడ్డీ వ్యాపారులు, వారి గూండాలకు వ్యతిరేకంగా ప్రారంభమైంది. కానీ వారిని రక్షించడానికి, మద్దతు ఇవ్వడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ రావడంతో ఈ తిరుగుబాటు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సంతాల్ ప్రాంతంలో పెద్ద ఉద్యమంగా రూపు చెందింది. సిద్ధూ -కానూల అక్కాచెళ్ళెళ్ళు ఫూలో, ఝూనులుమహిళలను సంఘటితపరచి, ఉద్యమాన్ని క్రమశిక్షణతో కూడిన ఒక క్రమబద్ధమైన పోరాటంగా మార్చారు. మహిళలతో కూడిన చిన్న గూఢచర్య (నిఘా) కమిటీలను, అందిన సమాచారాన్ని విప్లవకారులకు తెలియజేయడానికి బృందాలను ఏర్పాటు చేసుకొన్నారు. ఆ కార్యకలాపాల కోసం వివిధ పద్ధతులను కనుగొన్నారు. తమ చొరవతోనే ఒక క్రమబద్ధమైన ప్రణాళికను రూపొందించి, తెల్లవారుజామున ఆంగ్లేయుల శిబిరంపై దాడి చేసి 21 మంది ఆంగ్ల సైన్యాన్ని చంపారు. బీర్భూమ్ జిల్లా సంథాల్‌ల ఆధీనంలోకి వచ్చింది. అనేక ప్రాంతాలలో ఫూలో- ఝూనోలు పాలనా బాధ్యతను నిర్వహించారు. ఈ తిరుగుబాటును అణచివేయడానికి బ్రిటీష్ వారు చాలా కష్టపడాల్సి వచ్చింది. చివరికి ఫూలో, ఝూనోలు పట్టుబడినప్పుడు వారిని మామిడి చెట్టుకు ఉరితీశారు. వారి ధైర్యసాహసాలు, ఉరితీత ఘటనలను ఇప్పటికీ సంతాలీ భాషలో పాటలుగా పాడుకుంటారు. ఆదివాసీ సముదాయం తము పూర్వజుల శౌర్యాన్ని మదిలో నిలుపుకుని, మౌఖిక సంప్రదాయంలో తమ పిల్లలకు చరిత్రగా బోధిస్తుంది కాబట్టే వారి సమరశీలత ఎప్పుడూ తాజాగా ఉంటుంది. ఈ తిరుగుబాటు ఆదివాసీ చరిత్రలోనే కాదు, భారత విప్లవ చరిత్రలో కూడా ఒక ప్రధాన ఘట్టం. కానీ నేడు ప్రభుత్వమే ఆదివాసీలను క్రూరంగా అణిచివేస్తోంది, సిద్దూ-కాను, ఫూలో-ఝూను స్ఫూర్తితో జరుగుతున్న ప్రతిఘటనా ఉద్యమాలను ఎదుర్కోవాల్సి రావడంతో అలాంటి సమర వీరులను స్మరించుకోవడం మానేసింది. ప్రజలే వారిని సజీవంగా వుంచారు.

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా 1894-1900

మధ్య బిర్సా ముండా నేతృత్వంలో జరిగిన ముండా తిరుగుబాటు 'ఉల్‌గులాన్" కూడా చరిత్రలో ప్రసిద్ధి చెందింది. నేటికీ ఈ ఉద్యమం ఆదివాసీలకే కాకుండా దేశంలోని ఇతర వర్గాల ఉద్యమకారులకు కూడా స్ఫూర్తినిస్తోంది. ప్రముఖ సాహితీవేత్త మహాశ్వేతాదేవి దీనిపై "జంగల్ కే దావేదార్' (అడవి హక్కుదారుడు) అనే నవల రాశారు. బ్రిటీష్ పాలనను నేరుగా కదిలించిన ఈ ఉద్యమ నాయకుడిగా బిర్సా ముండా పేరు మాత్రమే ప్రసిద్ధి చెందింది, కానీ ఈ ఉద్యమంలో బిర్సాకు అత్యంత విశ్వాసపాత్రురాలైన, అతనితో పాటు ధీరోధాత్తంగా పోరాడిన యోధురాలు సాలి. సాలితో పాటు మాకి, ధీంగి, నేగి, లింబు, చందీలు కూడా ఈ పోరాట ప్రధాన యోధురాళ్ళు. వారు మహిళలను సంఘటితం చేసారు. పోరాటంలో పురుషులతో సమాన భాగస్వాము లయ్యారు. గయా ముండా భార్య మాకీ ముండా. ఆమె ఈటెను, గొడ్డలిని ప్రయోగించడంలో నిపుణురాలు. ఒకసారి గయా ముండాను ఆంగ్లేయ సైనికులు చుట్టుముట్టినప్పుడు, ఒక ఆంగ్ల అధికారిపై గొడ్డలితో దాడి చేసింది. కానీ పట్టుబడి రెండేళ్ల జైలు శిక్ష అనుభవించింది. ఏదైనా ఆదివాసీ ఉద్యమం ఉచ్ఛస్థితిలో లేనప్పటికీ కూడా పురుషులతో పాటు మహిళలు కూడా ఉద్యమ తయారీలో పాల్గొన్నారు. అలాంటి కొందరు స్త్రీలను గురించి కూడా మనం తెలుసుకోవడం అవసరం.

1850 నుండి 1880 వరకు చోటానాగ్‌పూర్‌లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వారిలో తెలంగా ఖడియా, అతని భార్య రత్ని ఖడియా కూడా ఉన్నారు. రత్ని ఖడియా ప్రతిరోజు విలువిద్య, ఖడ్గ యుద్ధం అభ్యాసం చేసేది. ప్రజలను సిద్ధం చేసేందుకు గ్రామ గ్రామానికి వెళ్లింది. తిరుగుబాటును బలపరిచింది.

ఒడిశాకు చెందిన గురూబడి జనీ, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా మహిళలను సంఘటితం చేయడానికి ఉపన్యాసాలివ్వడం నేర్చుకున్నది. బ్రిటిష్ వారితో పోరాడటానికి యుద్ధ కళలో శిక్షణ తీసుకుంది. ఆమె ధైర్యసాహసాలు అందరికీ తెలిసినవే. ఒకసారి బ్రిటీషు పోలీసులు అకస్మాత్తుగా ఆమె ఇంటిని చుట్టుముట్టినప్పుడు, ఇంట్లో వున్న ఎత్తైన చెట్టు ఎక్కి దాక్కోవడంతో, ఆమెను కనిపెట్టలేకపోయారు. దీంతో కోపోద్రిక్తులైన బ్రిటిష్ పోలీసులు ఆ తర్వాత ఆమెని అరెస్టు చేసినప్పుడు తీవ్రంగా హింసించారు. వీధుల్లో ఈడ్చుకెళ్లారు, పాక్షిక నగ్న స్థితిలో, గాయాలతో ఉన్న ఆమెని గ్రామాలలో ఊరేగించారు. అయినప్పటికీ ఆమె తన భర్త గురించి ఏమీ చెప్పలేదు.

అటువంటి మరో ఆదివాసీ మహిళ ముంగారి ఒరాన్. ఆ సముదాయం నుండి అస్సాంలో మొదటి అమరురాలు. 1930ల్లో ఒక బ్రిటిష్ అధికారి యింట్లో పనిమనిషిగా ఉండేది. వాస్తవానికి ఆమె ఆదివాసీలు నియమించిన గూఢచారి. తాను సేకరించిన సమాచారాన్ని తిరుగుబాటుదారులకు చేరవేసేది. కానీ ఒక రోజు ఈ రహస్యం బయటపడి, ఆ ఆంగ్ల యజమాని ఆమెను చంపేసాడు. 1910 ఫిబ్రవరి 10న జరిగిన భూమ్‌కాల్ తిరుగుబాటు బస్తర్‌లోని ఆదివాసీలకు చాలా ప్రముఖమైనది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఈ కోయ ఆదివాసీల తిరుగుబాటు నాయకుడు గుండాధుర్ అంటే బ్రిటిష్ వారు ఎంతగా భయపడే వారు అంటే కొంతకాలం గుహలు, కొండల్లో తలదాచుకొన్నారు. ఈ ఉద్యమంలో విప్లవకారులు ఎర్ర మిరపకాయలు, మామిడి కొమ్మలు, విల్లు, బాణాలు మొదలైనవాటిని సంకేతాలుగా ఉపయోగించారు. భూమ్‌కాల్ తిరుగుబాటులో మహిళలు కూడా ముఖ్య పాత్ర పోషించారు. పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనడంతో పాటు, పురుషులకు రక్షణ, ఆహారం, సమాచారం అందించడం వరకు అన్ని కార్యకలాపాలు మహిళలు

రేపటి సంచికలో

పనిచేసే చోట లైంగిక వేధింపుల

చట్టం ఆచరణలో ఏది?



మహిళలు ఉత్పత్తిలో భాగం పంచుకోవడం వారి హక్కు. మాతృ స్వామిక వ్యవస్థలో వేట మహిళలకు ప్రధాన బాధ్యతగా ఉండేది. సమాజ అభివృద్ధి జరగాలంటే, వేటను మహిళల నుండి మినహాయించడం తప్పనిసరి అయింది. సమాజంలో ఆరోగ్యకరమైన అభివృద్ధి జరగాలంటే పిల్లలను పెంచడం, ఇంటి పని స్త్రీలు చేయాలని, వేట ఉత్పత్తి పురుషులు చేయాలని ఒక అనివార్యమైన సామాజిక శ్రమ విభజన జరిగింది. ఇనుము కనుగొనడంతో ఉత్పత్తి శక్తులు అభివృద్ధి జరిగి, మిగులు ఏర్పడడంతో సొంత ఆస్తి ఏర్పడి, సమాజం పితృస్వామిక వ్యవస్థకు రూపాంతరం చెందింది. ఆతర్వాత వచ్చిన బానిస, భూస్వామ్య సమాజాలలో మహిళల శ్రమకు గుర్తింపు లేకుండాపోయింది. పెట్టుబడిదారీ సమాజంలో పెద్దఎత్తున కార్మికుల అవసరం ఉన్నందున మహిళల శ్రమను ఉపయోగించుకోవడం కొరకు ఇంటికే పరిమితమై ఉన్న స్త్రీలకు ఉద్యోగాలు కల్పించి బయటకు తీసుకు వచ్చింది పెట్టుబడి దారి సమాజం. ఈ సమాజం మహిళల శ్రమను అదనపు విలువ ద్వారా దోచుకున్నా, వారి శ్రమకు వేతనం ఇచ్చింది. మహిళలు ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్టి ఉద్యోగాలు చేయడంతో, ఇంటిపని పురుషులు పట్టించుకోనందు వల్ల, ఉద్యోగం వారికి డబుల్ బర్డెన్ అవటంతో పాటు పనిచేసే చోట లైంగిక వేధింపులు మొదలైనాయి.

1992లో రాజస్థాన్‌లో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఒక ఎన్జీవో సంస్థలో బన్వారీ దేవి అనే దళిత మహిళ పనిచేసేది. స్థానికంగా ఉండే అగ్రకులమైన గుజ్జర్ల కమ్యూనిటీలో జరిగే బాల్య వివాహాన్ని ఆపడం కొరకు ఆమె ఉన్నతాధికారి వరకు వెళ్లి ఫిర్యాదు చేసింది. ఒక దళిత మహిళ తమను ఎదిరించడాన్ని సహించలేని గుజ్జర్లు ఆమెపై అత్యాచారం చేశారు. వారిని శిక్షించాలని ఆమె సుప్రీం కోర్టు వరకు వెళ్ళింది. ఈ వేధింపులను వ్యతిరేకిస్తూ పని స్థలాల్లో భద్రత కల్పించాలని విశాఖ అనే ఒక స్వచ్ఛంద సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సుప్రీంకోర్టు విశాఖ గైడ్‌లైన్స్ అని కొన్ని మార్గదర్శకాలు ఇచ్చింది. ఇది చట్ట రూపం దాల్చాలని మహిళా మేధావులు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేయగా, పనిచేసే చోట లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 చట్ట రూపం తీసుకుంది.

న్యాయస్థానాలలో పనిచేసే వారికే దక్కని న్యాయం:

తాజాగా ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఒక యువతి ప్రజలకు న్యాయం చేయాలన్న అశయంతో జ్యుడిషియల్ సర్వీసులో చేరింది. ఆమె వృత్తిలోకి వచ్చిన కొద్ది సమయం లోనే బహిరంగ కోర్టులోనే డయాస్ మీదే లైంగింక వేధింపులకు గురయింది. ఒక జిల్లా జడ్జి ఆయన సహచరుడు ఆమెను లైంగికంగా వేధించారు. అంతేకాకుండా జిల్లా జడ్జీ ఆమెను రాత్రికి రమ్మన్నాడు. ఈ వేధింపులపై 2022లో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేసినా ఉపయోగం లేకపోయింది. దీంతో 2023 జూలైలో అంతర్గత ఫిర్యాదుల కమిటీకి కూడా ఆమె ఫిర్యాదు చేశారు. వెయ్యి మెసేజ్‌లు పంపిన తర్వాత దీనిపై విచారణ మొదలైంది.

ఒక ఉన్నతాధికారి దగ్గర పనిచేసే ఉద్యోగస్తులు ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడం అంత సులభం కాదు. అందువల్ల ఆయనను ట్రాన్సర్ చేసే విచారణ ప్రారంభించాలి. కానీ అలా జరగకపోవడంతో బాధితురాలు సుప్రీం కోర్టులో పిటిషన్ వేయగా ఎనిమిది సెకండ్లలో ఒక వాక్యంతోనే ఆ కేసును డిస్మిస్ చేసేసారు.

తన కేసే కాదు తన జీవితం, తన గౌరవం, తన ఆత్మ కూడా డిస్మిస్ అయిపోయాయని అందుకే తనకు బతకాలని లేదని ఏడాదిన్నరగా నడిచే శవంలా బతుకుతున్నానని తనకు చావటానికి (తన జీవితాన్ని డిస్మిస్ చేసుకోవడానికి) అనుమతి ఇవ్వమని సుప్రీం కోర్టు సీజే చంద్రచూడ్‌కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసింది. ఒక మహిళా న్యాయాధికారి అయ్యి ఉండి తనకు న్యాయం కావాలని అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లినా, ఆమెకు న్యాయం జరగకపోతే ఇక మామూలు మహిళల పరిస్థితి ఏమిటి? చాలా మంది తాము లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నా కుటుంబ సపోర్టు లేక ఫిర్యాదు చేయడానికి ఇష్టపడరు. కానీ ఇక్కడ ఫిర్యాదు చేసిన 18 నెలల తర్వాత కూడా మహిళా జడ్జికి న్యాయం దక్కలేదు. మహిళా న్యాయాధికారికి న్యాయం జరగాలని డిమాండ్ చేద్దాం. ఆమె అన్ని రకాలైన వేధింపులు లేని సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లి తమ సేవలను సమాజానికి ఉపయోగించాలని, అటువంటి సమాజం రావాలని కోరుకుందాం.

వికలాంగుడు(క్రాంతి) జీవితంలో వెలుగు నింపిన వైయస్‌రెడ్డి ట్రస్ట్

- కాలు పోయి జీవనోపాధి ఇబ్బంది పడుతున్న క్రాంతి కుమార్‌కు చెరుకు మిషన్ అందజేత
- ఏ సమస్య అయినా మీ కుటుంబానికి అండగా ఉంటాం
- ఇద్దరు ఆడపిల్లల చదువుకు భరోసా
- వైయస్సార్, డాక్టర్ కాళీ ప్రసాద్ రావుతో కలిసి చెరుకు మిషన్ ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :

కాలు కోల్పోయి కుటుంబాన్ని పోషించలేక, జీవనోపాధికి ఇబ్బంది పడుతున్నారని, సహాయం కొరకు అడగగానే వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకు మిషను అందజేశామని, వారి కుటుంబానికి ఇతర ఏ సమస్యలు ఏర్పడిన తన దృష్టికి తీసుకురావాలని, ఇద్దరు ఆడపిల్లల చదువుకు రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంటెస్ట్ బిజెపి అభ్యర్థి, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి భరోసా కల్పించారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘట్కేసర్ పట్టణానికి చెందిన క్రాంతి (వికలాంగుడు) సహాయం కొరకు రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ని అడగగానే శుక్రవారం వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకు మిషను అందజేశారు. బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తో కలిసి చెరుకు మిషను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలు కోల్పోయి కుటుంబాన్ని పోషించలేక, జీవనోపాధికి ఇబ్బంది పడుతున్నారని, సహాయం కొరకు అడగగానే వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరుకు మిషను అందజేశామని, వారి కుటుంబానికి ఇతర ఏ సమస్యలు ఏర్పడిన తన దృష్టికి తీసుకురావాలని, ఇద్దరు ఆడపిల్లల చదువుకో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మారావు, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్, మాజీ వార్డు సభ్యులు మల్లేష్, రామ చందర్, నాయకులు సదానంద రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివ నాయక్, విక్రాంత్ రెడ్డి, సామూహిక కార్యకర్త జీవన్ రెడ్డి, వైయస్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు కాసుల వెంకటేష్ గౌడ్, చిలకమర్రి రాము, వీరారెడ్డి, బాబు కుమార్, అనిల్ గౌడ్,గుమ్మడి ప్రవీణ్ చీమల భాను యాదవ్, అశోక్ గౌడ్, శివగల భాను, క్రాంతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ వడ్డీ వ్యాపారాలపై పోలీసుల కొరడా

- రూ. 3,71,240 లు, డాక్యుమెంట్లు స్వాధీనం
- 12 మంది వ్యాపారులపై కేసులు నమోదు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):

ఎలాంటి అనుమతి లేకుండా వడ్డీ వ్యాపారాలు, ఫైనాన్స్ లు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు బుధవారం కొరడా ఝుళిపించారు.

అక్రమ వ్యాపారుల వద్ద తనిఖీలు నిర్వహించి రూ. 3,71,240 లు, వారి వద్ద గల డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 12 మందిపై కేసులు కూడా నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు అధిక వడ్డీ వసూలు చేస్తూ, సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని అందిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఇచ్చిన ఆదేశాలతో బుధవారం రాత్రి జిల్లాలోని భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్ లో ఏకకాలంలో పలు అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారుల ఇల్లు, కార్యాలయాలపై భూపాలపల్లి, కాటారం డిఎస్పీల ఆధ్వర్యంలో 12 బృందాలతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 193 ప్రామిసరీ నోట్లు, 93 ఏటీఎం కార్డులు, 61 ఖాళీ చెక్కులు, 28 బ్యాంకు పాసు బుక్కులు, 109 బ్యాంకు చెక్కులు, 13 బాండ్ పేపర్లు, 11 పట్టా పాస్ బుక్కులు, రూ.3,71 240 స్వాధీనం చేసుకొని, 12 మందిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పేద ప్రజల నుండి అధిక వడ్డీ వసూలు చేసే అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదుతో పాటు తగిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

అక్రమ వడ్డీ ఫైనాన్స్ వ్యాపారులు చేస్తున్న ఆర్థిక మోసాలను తట్టుకోలేక కొందరు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అక్రమ మార్గాల ద్వారా, అధిక వడ్డీ ద్వారా, అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఇంకా బాధితులు ఎవరైనా ఉంటే వడ్డీ వ్యాపారుల వివరాలు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామన్నారు. ప్రజలు అనుమతులు లేని వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులను నమ్మవద్దని కోరారు. ఈ దాడుల్లో భూపాలపల్లి డిఎస్పీ ఏ. సంపత్ రావు, కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవపూర్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, నాగార్జునరావు, రాజేశ్వర్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవీందర్, భూపాలపల్లి కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యుత్‌ఘాతానికి గురైన విద్యార్థి మృతి

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 11(జనంసాక్షి) :

అడవి జంతువుల కోసం ఏర్పాటుచేసిన. విద్యుత్ తీగల వల్ల విద్యుత్ గాతనికి గురైన అభినయ్ అనే విద్యార్థి మృతి చెందిన ఘటన బుదవారం సాయంత్రం చోటుచేసుకుంది, దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన అభినయ్ (18) మార్చి 27న రాత్రి ఇసుక పనికి ఏటూరునాగారం వెళ్ళాడు ఈ క్రమంలో అక్కడ మొక్కజొన్న చేనుకు అడవి జంతుల కోసం అని ఏర్పాటుచేసిన విద్యుత్ వైర్లు అభినయకి తగిలాయి దీంతో విద్యుత్ ఘాతానికి గురైన అభినయ్ తీరం గాయపడ్డాడు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హనుమకొండ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఇంట్లో బుధవారం తీవ్ర అస్వస్థతకు గురై సాయంత్రం మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. అడవిలో, పొలాల మధ్యలో విద్యుత్ వైర్లు, ఉచ్చులతో మూగజీవాలు హతమారుస్తూ ఇటు అమాయక ప్రజలను మృతి కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని అభినయ్ కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు పోలీసు వారిని కోరుతున్నారు.

బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వద యాత్ర

మొయినాబాద్, ఏప్రిల్ 11,(జనం సాక్షి):

గురువారం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజా ఆశీర్వదా యాత్ర గత పదమూడు రోజులుగా సాగుతూ నేడు మన మొయినాబాద్ మండలానికి చేరుకుంది దీనిలో బాగంగా నక్కలపల్లి,కేతిరెడ్డి పల్లి, వెంకటా పూర్ గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాశన సభ్యులు కే స్ రత్నం గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి,జంగారెడ్డి, మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నర్సింహ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజమల్లేష్,రాజు గౌడ్, సుధాకర్ రెడ్డి, యాదయ్య గౌడ్, లక్ష్మన్, శేఖర్ రెడ్డి,చేవాళ్ళ అధ్యక్షుడు పాండురంగారెడ్డి అత్తిలి అనంతరెడ్డి జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి మండల రాష్ట్ర జిల్లా నాయకులు ఉన్నారు

గుప్త నిధుల తవ్వకాలపై దర్యాప్తు

చిట్యాల ఏప్రిల్ 11 (జనంసాక్షి) :

ఇటీవల మండలంలోని వర్కోల్పల్లి నందుల బోడు అటవీ ప్రాంతంలో గుప్త నిధుల తవ్వకాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీ సర్వ విష్ణువర్ధన్ వార్తాపత్రికల ద్వారా వరికోన్పల్లి గ్రామ శివారులో గల నందుల బోడు అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని, అక్కడికి వెళ్లి చూడగా గుప్త నిధుల కోసం పూజలు చేసి తవ్వకాలు జరిపి విలువైన వస్తువులు దొరికితే తీసుకెళ్లినట్లు అనుమానం ఉన్నదని ఫిర్యాదు చేయగా ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రంజాన్ విందులో పాల్గొన్న సునీతా మహేందర్ రెడ్డి

శామీర్ పేట ఏప్రిల్ 11 (జనంసాక్షి) :

మండల కేంద్రం శామీర్ పేటలో నిర్వ హించిన రంజాన్ విందులో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ పార్లమెంట్ ఇంచార్జి మైనంపల్లి హన్మంత్ రావులు పాల్గొన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర హజ్ యాత్ర కమిటీ సభ్యుడు ముజీబుద్దిన్, జిల్లా కాంగ్రెస్ సేవాదళం అధ్యక్షుడు షఫీ ఉద్దీన్ ల ఆహ్వానం మేరకు సునీతా మహేందర్ రెడ్డి విచ్చేశారు. ఇరువూరు సోదరులు ఏర్పాటు చేసిన రంజాన్ విందులో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రాష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, కార్పోరేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ గౌడ్, నర్సింలు యాదవ్, జైపాల్ రెడ్డి, మూడు చింతల పల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కిషోర్ యాదవ్, అశోక్, మొగుళ్ళ శ్రీనివాసరెడ్డి, మహిపాల్ రెడ్డి, రామచంద్ర యాదవ్, తుంకి బిక్షపతి, బాలరాజ్ గౌడ్, నాగేష్ గౌడ్ లతో పాటు వివిధ మండలాల, మున్సిపాలిటీల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

జావీద్ కు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

రఘునాథ పాలెం, ఏప్రిల్11(జనం సాక్షి)
పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా ఖమ్మం నగర అధ్యక్షులు జావిద్ నివాసానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలందించారు. మంత్రి తుమ్మల వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సాధు రమేష్ రెడ్డి , సైదులు ముస్లిం సోదరులు తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

రఘునాథ పాలెం ఏప్రిల్ 11(జనం సాక్షి)
ఖమ్మం పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లింగాల మరియు గుంతేటి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే కుల వ్యవస్థకు సాంఘిక అసమానతలకు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ నాడు పేద బడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఎంతో కృషి చేశారని తన సతీమణి సావిత్రిబాయి పూలే తో కలిసి అనాథ బాల బాలికలను అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పించి విద్యను అందించే వారిని మహిళలకు కూడా విద్యను అందిస్తూ సమాజ చైతన్యానికి కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి సి రాష్ట్ర నాయకులు పేరుగు.వెంకటరమణ .మాల మహానాడు నాయకులు తెలంగాణ శ్రీనివాస్ .యర్ర బాలగంగాధర్ . తదితరులు పాల్గొన్నారు

ఈనెల 24న రఘువీర్ రెడ్డి నామినేషన్

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండటౌన్, ఏప్రిల్ 11 (జనంసాక్షి): నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఈనెల 24న నామినేషన్ వేస్తారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గురువారం నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ సెంటర్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి మంత్రి మాట్లాడుతూ నామినేషన్ రోజున ఉదయం 9 గంటలకు నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 12 గంటలకు నామినేషన్ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కూడా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ముఖ్య నాయకులంతా తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ఈనెల 20 నుంచి పార్టీ శ్రేణులంతా ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లు గెలిపించుకోవాలని తెలిపారు.కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, పేదలందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. ఉపాధి హామీ లాంటి పథకం పెట్టి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు. రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని కోరారు. నామినేషన్ కార్యక్రమానికి పార్లమెంటు కో-ఆర్డినేటర్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, పద్మావతి, లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డిలు, ముఖ్య నాయకులంతా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ జడ్పిటిసి జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి పది ఏళ్ళు సీఎంగా ఉంటారు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండటౌన్, ఏప్రిల్ 11(జనంసాక్షి): రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ బిజెపి కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ధిపొందాలని చూస్తుంది.దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలు నిదర్శనం.రేవంత్ రెడ్డి 10 ఏళ్ళు సీఎం గా ఉంటారు,కాంగ్రెస్ 10 ఏళ్ళు అధికారంలో ఉంటుంది,కాంగ్రెస్ లో ఏకనాథ్ షిండేలు లేరు కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవు అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నాం. ఏకనాథ్ షిండే ను సృష్టించిందే బీజేపీ,హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుంది,బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే నేను దేనికైనా సిద్ధం మా పార్టీ అంతర్గత విషయాలు మహేశ్వర్ రెడ్డి మాట్లాడొద్దు బండి సంజయ్ ను ఎందుకు మార్చారో మహేశ్వర్ రెడ్డి కి తెలుసా అని అన్నారు. ఈ కార్యక్రమం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 11(జనం సాక్షి) కల్లూరు మండలం లోని ముస్లిం మైనార్టీ ప్రజలు రంజాన్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ ప్రార్థనలతో గురువారం ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకొని కల్లూరు పట్టణంలోని పుల్లయ్య బంజారా రహ దారి సమీపానగల ఈద్గా వద్ద ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్,,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ.. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.. ఈ పవిత్రమైన పర్వదినాన ఆ 'అల్లా' దేవుని దీవెనలు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ శాంతి సమాధానాలతో, సుఖ-సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పలువురు ముస్లిం సోదరులను హృదయానికి హద్దుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం కల్లూరు పట్టణంలో పలువురు ముస్లిం సోదరుల నివాస గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం కుటుంబ సభ్యులతో ఆత్మీయ అనురాగాలతో సంతోషంగా గడిపి ప్రేమతో అందించిన సేమియా ఆతిథ్యమును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మండల కమిటీ సదర్ సయ్యద్ అలీ, మజీద్ కమిటీ సదర్ ఎండి హనీఫ్ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ బాజీ, సయ్యద్ నబీ, ఎస్ కే జానీ, షేక్ జాన్ పాషా, షేక్ ఉస్మాన్ , షేక్ తురబ్ అలి,ఎండి హరీఫ్, అబ్దుల్ హాబీబ్, షేక్ యాకూబ్ అలీ, ఎస్కే రహమత్, ఎస్.కె ఈ సూ బ్ , తదితరులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి

కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం బ్యూరో ,ఏప్రిల్ 11 (జనంసాక్షి): మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఘనంగా నివాళులర్పించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జ్యోతిబాపులే చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే అందించిన సేవలను, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి కోసం అనితరసాధ్యమైన రీతిలో కొనసాగించిన కృషిని గుర్తు చేసుకున్నారు. పూలే జయంతి కార్యక్రమంలో ఖమ్మం ఆర్డిఓ జి. గణేష్, దుర్గాప్రసాద్, క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఈదుల్ ఫిత్ర్ వేడుకలు..

ప్రేమ, స్నేహం, సామరస్యానికి ప్రతీక రమజాన్.. ప్రేమను పంచండి..స్వార్థాన్ని వీడండి.. ఈదుల్ ఫిత్ర్ వేడుకల్లో ఉస్మాన్ ఖాన్

ఖమ్మం బ్యూరో,ఏప్రిల్ 11 (జనంసాక్షి): ప్రేమ, స్నేహం, సామరస్యం, సోదర భావాలకు ప్రతీక రమజాన్ పర్వదినమని ప్రముఖ పాత్రికేయులు యండి. ఉస్మాన్ ఖాన్ అన్నారు. గురువారం జగన్నాధపురంలో జరిగిన 'ఈద్ ' వేడుకల్లో ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ. సమాజంలో మానవుల మధ్య ప్రేమ, సమానత్వం, సోదరభావం, ఐక్యత, సామరస్యం, పరస్పర అవగాహన పెంపొందాలన్నారు. మానవులు పరస్పరం ఒకరినొకరు ప్రేమించుకోవాలని, ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, మనసులోని కల్మషాన్ని కడిగేసి, గుండెలనిండా ప్రేమను నింపుకోవాలని సూచించారు. ఎవరికి కష్టమొచ్చినా స్పందించాలనీ, సంతోషంలో అందరినీ భాగస్వాములు చేయాలన్నారు. రమజాన్ మాసంలో అలవరచుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం లాంటి సుగుణాలను మిగతా పదకొండు నెలల్లో కూడా ఆచరించాలన్నారు. దేవుడు మానవాళిపై కురిపించిన అనుగ్రహాలన్నిటిలో పవిత్రఖురాన్ అవతరణ గొప్ప అనుగ్రహమన్నారు. మానవుడి భౌతిక అవసరాలకోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసినదైవం, వారి పారలౌకిక సాఫల్యానికి ఖురాన్ ద్వారా మార్గదర్శనం చేశాడని, రమజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో కూడిన శిక్షణ ఇచ్చాడని చెప్పారు. రమజాన్ లో అలవరచుకున్న క్రమశిక్షణను మిగతా జీవితంలో ఆచరించాలని తన సందేశంలో సూచించారు. ఉపవాసాలవల్ల పేదవారి ఆకలిబాధలు తెలుస్తాయన్నారు. సమాజంలోని పేదసాదల పట్ల బాధ్యతతో మసలుకోవాలన్నారు. పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకొని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు, దుర్మార్గాలు గణనీయంగా తగ్గిపోతాయన్నారు. ప్రేమ, పరోపకారం, సామరస్యానికి ప్రతీక అయిన రమజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సమాజంలోని దుర్మార్గాలు, ఉన్మాదాలకు వ్యతిరేకంగా గళం విప్పాలన్నారు. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులపట్ల అవగాహన పెంచుకోవాలని, మతోన్మాద, ఫాసిస్టు శక్తుల దూకుడుకు అడ్డుకట్ట వేయాలన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సెక్యులరిజాన్ని, మానవతా విలువల్ని గౌరవించే వ్యక్తులు, సంస్థలు, పార్టీలను బలోపేతం చేయాలని, కులాల మధ్య మతాలమధ్య చిచ్చుపెట్టి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకునే మతోన్మాద భావజాలం కలిగిన వ్యక్తులను, సంస్థలను, పార్టీలను నిలువరించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల కోఆప్షన్ మెంబర్ జబ్బార్ , జాఫర్, తాహెర్ బాబా, సుభానీ, బషీర్, రహీం, అబ్దుల్లా, అజీజ్ , హసన్, జాని, యాఖూబ్, వాజిద్, జునైద్, జానీ, జమాల్, షబ్బీర్ , బాజీబాబా, సమీవుల్లా, ఉబైద్ ,తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట (జనంసాక్షి):
కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.గురువారం వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలపై జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, డిఆర్డిఏ పిడి, డిఎస్ఓ, డిఎం అగ్రికల్చరల్, పౌరసరఫరాలు, డిస్ట్రిక్ కోపరేటివ్ ఆఫీస్ ,పిడి మెప్మా ,ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా టార్పాలిన్, మార్చరైజింగ్ మీటర్, కాంటాలు ఉండాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి లోటు పాట్లు ఉండకూడదన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు.అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. మిల్లులకు కేటాయించిన ధాన్యం కంటే అధికంగా పంపినచో సెంట్రల్ ఇన్వార్జి పై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.అధికారులు రైస్ మిల్లులను తనిఖీలు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నాణ్యతను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డిఏ పిడి మధుసూదన్ రాజు, జడ్పి సిఈఓ వివి.అప్పారావు, పౌర సరఫరాల అధికారి మేహన్ బాబు, డియస్ఓ పద్మ, ఏపీఎంలు ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అంతటా 24 గంటల పోలీస్ నిఘా

- ఆకస్మిక రైడ్స్ నిర్వహిస్తున్నాం
- మొత్తం రూ 4.55 కోట్ల విలువ గల నగదు ఇతర వస్తువులు సీజ్
- అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తనిఖీలు
- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అంతర్ రాష్ట్ర సరిహద్దు వెంట నిఘా ఉంచామని, సరిహద్దు వెంట, రామాపురం క్రాస్ రోడ్, మట్టపల్లి బ్రిజ్జి, దొండపాడు, పులిచింతల ప్రాజెక్ట్ , చింత్రియాల, బగ్గమాదారం వద్ద అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నట్లు తెలిపారు.ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తున్నామని అన్నారు. అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు ఎన్ హెచ్ 65పై టేకుమట్ల వద్ద, భీమారం, తిరుమలగిరి, వెలిశాల, మామిళ్ళగూడెం,శాంతి నగర్, చిల్లేపల్లి, కుంటపల్లి వద్ద ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి గురువారం వరకు జిల్లా వ్యాప్తంగా 1 కోటి 71 లక్షల రూపాయల నగదు, 7 లక్షల 75 వేల రూపాయల విలువ గల మద్యం, రూ.20 వేల విలువ గల గంజాయి, 1 కోటి 14 లక్షల రూపాయల విలువ గల ఆభరణాలు, 86 లక్షల విలువ గల ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర వస్తువులను సీజ్ చేశామని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధ్వర్యం లో రూ.75 లక్షల విలువ గల మద్యం సీజ్ చేశారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 4 కోట్ల 55 లక్షల రూపాయల విలువ గల వాటిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

పూలే స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి

రైతు సంఘం రాష్ట్ర నేతలు పోతినేని, నున్నా లు పిలుపు : ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

ఖమ్మంటౌన్, ఏప్రిల్ 11 (జనంసాక్షి): సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని రైతు సంఘం రాష్ట్ర నేతలు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని ప్రజా సంఘాల జిల్లా కార్యాలయం నందు కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావు పూలే వెనుకబడిన వర్గాల కోసం అట్టడుగు ప్రజల అభ్యున్నతి కొరకు తన యావత్ జీవితాన్ని అంకితం చేశాడని, ముఖ్యంగా మురికివాడల్లోని పిల్లలకు చదువు నేర్పించడం దేశ జనాభాలో సగమైన మహిళలకు చదువు అవసరం అని, చదువు లేకపోతే దేశం అభివృద్ధి చెందదనే సత్సంకల్పంతో ఎంతో దూర దృష్టితో ఆడపిల్లలకు చదువు నేర్పించేందుకు ముందుకు వచ్చిన సందర్భంలో ఆనాటి చాందసవాదులు ఆయనను ఆయన కుటుంబాన్ని అనేక అవమానాలకు గురిచేసి, ఇబ్బందులు పెట్టినప్పటికీ అనుకున్న లక్ష్యం కొరకు అవిశ్రాంత ప్రయాణం చేసిన ధన్యజీవి. జ్యోతిరావు పూలే అని వారు అన్నారు.జ్యోతిరావు పూలే ఏ అట్టడుగు వర్గాల వారి కోసం ఐతే పోరాడాడో ఆ వర్గ ప్రజలు ఐక్యం కావాలని కోరారు. నేడు దేశంలో పాలిస్తున్న బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని తొలగించి మధ్య యుగాల కాలం నాటి మనువాద సిద్ధాంతాన్ని బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తున్నదని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 11న పూలే జయంతి నుండి ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వరకు జరిగే పూలే అంబేద్కర్ జన జాతరలు, ప్రచార యాత్రలను, ఖమ్మంలోని జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏప్రిల్ 14న జరిగే యాత్రల ముగింపు సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్, జిల్లా ప్రజా సంఘాల నాయకులు భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసరావు, తుడుం ప్రవీణ్, ఆర్. ప్రకాష్, మెరుగు రమణ, బి. సుదర్శన్, రాజు, కిరణ్, గుమ్మడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

విపణిలోకి సరికొత్త

ఎంజీ హెక్టార్ బ్లాక్‌స్టార్మ్

ధర రూ.21.24 లక్షల నుంచి

హైదరాబాద్: ఎంజీ (మోరిస్ గ్యారేజెస్) మోటార్ సంస్థ, తమ హెక్టార్ మోడల్‌లో సరికొత్త బ్లాక్‌స్టార్మ్ ఎడిషన్‌ను తీసుకొచ్చింది. దేశంలో తొలి ఇంటర్నెట్ ఎస్‌యూవీ (స్పోర్ట్స్ వినియోగ వాహనం) ఇదని సంస్థ పేర్కొంది. నలుపు ఎక్స్‌టీరియర్స్, ఇంటీరియర్స్‌తో ఆకట్టుకునేలా తీసుకొచ్చిన ఈ వాహనం 5, 6, 7 సీట్ల సామర్థ్యంతో అందుబాటులో ఉంటుంది. ఈ ఎస్‌యూవీ రూ.21.24- 22.75 లక్షల (ఎక్స్-షోరూం) శ్రేణిలో లభిస్తుంది. ఎంజీ హెక్టార్ అమ్మకాలు మరింత పెరిగేందుకు బ్లాక్‌స్టార్మ్ దోహద పడుతుందని ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ బాజ్వా తెలిపారు. శక్తిమంతమైన విలాసవంత - అధునాతన కార్లను అందించేందుకు తాము ముందుంటామని పేర్కొన్నారు. ఐ-స్మార్ట్ సాంకేతికతతో 75కి పైగా కనెక్టెడ్ ఫీచర్లు, 100 వాయిస్ కమాండ్లను వినియోగించే వీలు ఈ కారులో వీలుందన్నారు. తొలిసారిగా డిజిటల్ బ్లూటూత్ కీని అందిస్తున్నట్లు తెలిపారు.

లోపాలు సరిదిద్దుకుంటాం

ఇది మాకో గుణపాఠం.. విమానాల రద్దుపై విస్తారా సీఈఓ

దిల్లీ(జనంసాక్షి): విస్తారాలో ఇటీవల చోటుచేసుకున్న సర్వీసుల రద్దు, ఆలస్యంపై ఆ సంస్థ సీఈఓ వినోద్ కన్నన్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గడ్డు పరిస్థితులు తొలగిపోయి, కార్యకలాపాలు గాడినపడ్డాయని సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో గురువారం వెల్లడించారు. పైలట్ల మూకుమ్మడి సెలవులతో గత వారం విస్తారా విమానాలు పెద్దఎత్తున నిలిచిపోయిన విషయం తెలిసిందే. ప్రణాళికలను మరింత పటిష్ఠంగా రూపొందించి ఉండాల్సిందని.. ఈ అనుభవం తమకు ఒక గొప్ప గుణపాఠమని కన్నన్ అన్నారు. ఆర్థిక సంవత్సరం ఆరంభం చాలా సవాళ్లతో ప్రారంభమైందని తెలిపారు. మొత్తానికి తమ కస్టమర్ల ఇబ్బందులను సామరస్యపూర్వకంగా పరిష్కరించగలిగామని చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9 నాటికి విస్తారా ఆన్‌టైమ్ పెర్ఫార్మెన్స్ 89 శాతానికి చేరిందని.. ఇది పరిశ్రమలో రెండో అత్యుత్తమమని చెప్పారు. ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చిన కొత్త కాంట్రాక్టుపై విస్తారా పైలట్లు అసంతృప్తితో ఉన్నట్లు గతవారం వార్తలు వచ్చాయి. దీనివల్ల వారి వేతనం తగ్గుతుందనే ఆందోళనలో ఉన్నట్లు తెలిసింది. ఈనేపథ్యంలో అనారోగ్యం సాకుతో వారంతా మూకుమ్మడిగా సెలవుపెట్టినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఫలితంగా మార్చి 31 నుంచి ఏప్రిల్ 2 మధ్య రోజుకు సగానికి పైగా సర్వీసులు రద్దయ్యాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన యాజమాన్యం పైలట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వటంతో వివాదం సద్దు మణిగినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే, సర్వీసుల అంతరాయానికి ఏటీసీ నుంచి అనుమతుల ఆలస్యం, మరమ్మతులు వంటి చాలా కారణాలున్నాయని కన్నన్ తాజాగా చెప్పడం గమనార్హం. విమానాల రద్దు, ఆలస్యం వల్ల ప్రభావితమైన కస్టమర్లకు తగిన పరిహారం చెల్లించామని కన్నన్ వెల్లడించారు. కొందరికి అదనపు సర్వీస్ రికవరీ వోచర్లు కూడా ఇచ్చినట్లు చెప్పారు.

లక్షద్వీప్‌లో తొలి ప్రైవేటు బ్యాంక్

హెచ్‌డీఎఫ్‌సీ

కవరత్తీ: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లక్షద్వీప్‌లోని కవరత్తీ ద్వీపంలో తొలి శాఖను ప్రారంభించింది. ఈ కేంద్రపాలిత ప్రాంతంలో బ్రాంచిని ఏర్పాటు చేసిన తొలి ప్రైవేటు బ్యాంకుగా నిలిచింది. మాల్దీవులతో వివాదం నేపథ్యంలో లక్షద్వీప్ పర్యటక స్థలంగా ప్రాముఖ్యతను సంతరించుకుంటున్న విషయం తెలిసిందే. ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు అక్కడ పర్యటకాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవల టూరిస్ట్‌ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ తరుణంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ శాఖను ప్రారంభించడంగమనార్హం. పర్సనల్, డిజిటల్ బ్యాకింగ్ సహా కస్టమర్లకు వివిధ రకాల సేవలను అందిస్తూ సేవలను మెరుగుపరుస్తామని హెచ్‌డీ ఎ ఫ్‌సీ తెలిపింది. రిటైలర్లకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత లావాదేవీ లను సైతం అందిస్తామని వెల్లడించింది. ప్రముఖ పర్యటక ప్రదేశాలన్నింటిలో శాఖలున్నాయి.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.75	₹ 3.77

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

₹66,200 (22 క్యారెట్లు)	₹72,220 (24 క్యారెట్లు)

చెన్నై

₹67,250 (22 క్యారెట్లు)	₹73,360 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹88,500

హేళన చేసి.. ఆపై క్షమాపణలు చెప్పి..

భారతీయుడి పేరుపై కెనడా కంపెనీ వివాదాస్పద వ్యాఖ్యలు

అనంతరం సారీ చెప్పి రూ. 10,000 డాలర్లు చెల్లించిన సంస్థ

జనంసాక్షి: ఓ భారతీయుడి పేరుపై వెటకారంగా వ్యాఖ్యలు చేసి తీవ్ర విమర్శపాలైంది కెనడాకు చెందిన ఓ కంపెనీ. సోషల్ మీడియాలో నెటిజన్లు దుమ్మెత్తిపోయటంతో దిగొచ్చి క్షమాపణలు చెప్పింది. కొంత సొమ్ము చెల్లించి బుజ్జగించే ప్రయత్నం చేసింది. అయితే, ఇలా కస్టమర్లపై జోకులు వేయడం మాత్రం ఆపబోమని చెప్పడం గమనార్హం. ఇటీవల భువన్ చిత్రాంశ్ అనే వ్యక్తి డీబ్రాండ్ అనే ఎలక్ట్రానిక్స్ యాక్సెసరీస్ కంపెనీ నుంచి మ్యాక్‌బుక్ 'స్కిన్'ను కొనుగోలు చేశారు. రెండు నెలలు తిరగకముందే అది రంగు వెలిసిపోవడం ప్రారంభించింది. ఇదే విషయాన్ని 'ఎక్స్' వేదికగా ఫిర్యాదు చేస్తూ కంపెనీ అధికారిక ఖాతాకు ట్యాగ్ చేశారు. దీనిపై స్పందించిన ఆ సంస్థ అతడి పేరులోని కొన్ని అక్షరాలను మార్చి విపరీతార్థం వచ్చేలా రాసింది. దీనిపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక విదేశీయుడి పేరుపై వెటకారపు వ్యాఖ్యలు చేయడం తగదంటూ బుద్ధి చెప్పారు. హద్దులు

మీరుతున్నారని గుర్తు చేశారు. భారత్ వంటి అతిపెద్ద మార్కెట్ ఇకపై మీ వస్తువులను కొనుగోలు చేయకపోవచ్చునని హెచ్చరించారు. మీ ప్రతిష్ఠను దిగజార్చుకుంటారా? అని నిలదీశారు. దీంతో డీబ్రాండ్ స్పందించింది. కస్టమర్ పేరును ఎగతాళి చేశామని అంగీకరించింది. దీన్ని అతిపెద్ద తడబాటుగా చెబుతూ క్షమాపణలు కోరింది. గుడ్‌విల్ కింద 10,000 డాలర్లు ఆఫర్ చేసింది. అయితే, ఇలా కస్టమర్లతో దాదాపు దశాబ్దకాలంగా చేస్తున్నామని దీన్ని ఆపబోమని చెప్పడం గమనార్హం. పైగా తర్వాత 10,000 డాలర్లను అందుకోబోయేది మీరే కావొచ్చంటూ మళ్లీ తన బుద్ధిని బయటపెట్టుకుంది.

ఆధార్ ఏటీఎం.. వినియోగం ఎలా?

జనంసాక్షి: డిజిటల్ లావాదేవీలు ఊపందుకున్నా.. ఇప్పటికీ నగదు లేనిదే కొన్ని పనులు జరగవు. అందుకే ఎప్పుడూ ఇంట్లో కొంత మొత్తం ఉండాల్సిందే. అయితే బ్యాంకు, ఏటీఎంకు వెళ్లలేని వారికి నగదు అవసరం పడితే పరిస్థితి ఏంటి? అలాంటి వారికోసమే ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఇంటి వద్దకే వచ్చి నగదు అందిస్తోంది. ఆధార్ ఆధారిత పేమెంట్ సేవల్ని అందిస్తోంది. ఇంతకీ ఈ సేవలు ఎలా పొందాలి? అనేది ఆధార్ ఆధారిత బ్యాంకు ఖాతాను యాక్సెస్ చేసే ఓ పేమెంట్ సర్వీస్. బ్యాలెన్స్ వివరాలు, నగదు ఉపసంహరణ, రెమిటెన్స్ లావాదేవీలు జరిపేందుకు ఈ సర్వీస్ అనుమతిస్తుంది. దీని సాయంతో బ్యాంక్‌కు వెళ్లే అవసరం లేకుండా చిన్న మొత్తాలను ఇంటి నుంచే విత్‌డ్రా చేసుకోవచ్చు. క్లిష్టమైన పరిస్థితుల్లో మీ సమయాన్ని ఆదా చేసేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయి. కేవలం బయోమెట్రిక్ సాయంతో డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఆధారిత బ్యాంకింగ్ సేవలు పొందాలంటే బ్యాంక్ ఖాతా తప్పనిసరి. ఆ బ్యాంక్ ఏఈపీఎస్ సేవలందించే జాబితాలో ఉండాలి. దేశంలోని ప్రధాన బ్యాంకులన్నీ దాదాపు ఈ సేవలందిస్తున్నాయి. అలాగే వ్యక్తుల ఆధార్ బ్యాంక్ ఖాతాతో లింకై ఉండాలి. ఆపై బయోమెట్రిక్ వివరాల ద్వారా లావాదేవీలు పూర్తవుతాయి. ంఇఖూ సాయంతో క్యాష్ విత్‌డ్రాతో పాటు, బ్యాలెన్స్ వివరాలు, మినీ స్టేట్‌మెంట్, ఆధార్ టు ఆధార్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ వంటి సేవలు పొందొచ్చు. ఈ సేవల్ని పొందేందుకు ఆధార్‌కార్డ్ తప్పనిసరిగా ఉండాలనే నియమం లేదు. బయోమెట్రిక్ చాలు. ఈ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలూ ఉండవు. డోర్‌స్టెప్ సేవల్ని వినియోగించుకున్నందుకు మాత్రం కొంత రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఒకసారి గరిష్ఠంగా రూ.10 వేలు విత్‌డ్రా చేసుకోవచ్చు. డోర్‌స్టెప్ బ్యాంకింగ్ పొందేందుకు సర్వీస్ రిక్వెస్ట్ ఫారమ్‌లో వివరాలు పొందుపరచాల్సి ఉంటుంది. ఇందులో మీరు పేరు, చిరునామా, మీకు దగ్గర్లో ఉండే పోస్టాఫీస్‌ను ఎంచుకోవాలి. మరిన్ని వివరాల కోసం పోస్టల్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించండి.

కాలుష్య నిర్వహణపై ఖాళీల భారం

దిల్లీ(జనంసాక్షి): దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ బోర్డులు (పీసీబీ), కమిటీల్లో 50శాతానికి పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌కు సమర్పించిన ఓ నివేదికలో ఈ డేటాను వెల్లడించిం ది. దీని ప్రకారం.. 28 రాష్ట్రాల కాలుష్య మండలి నియంత్రణ బోర్డులు, ఎనిమిది కాలుష్య నియంత్రణ కమిటీల్లో మొత్తంగా 12,016 పోస్టులు మంజూరుకాగా.. వాటిలో 6,075 (50.56 శాతం) ఖాళీగా ఉన్నట్లు నివేదిక పేర్కొంది. బిహార్‌లో అత్యధికంగా 249 పోస్టులకు గాను 209 (84శాతం) ఖాళీలు ఉండగా.. ఝార్ఖండ్‌లో 271 పోస్టులకు గాను 198 (73శాతం) ఖాళీగా ఉన్నాయి. మరోవైపు, ఏటా శీతాకాలంలో వాయు కాలుష్య స్థాయిలు పెరిగి డేంజర్ బెల్స్ మోగించే దిల్లీలో 344 పోస్టులకు గాను 153 (44శాతం) ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అయితే, అక్కడ 111 మంది ఒప్పంద

పీసీబీల్లో 50శాతానికి పైగా ఉద్యోగ ఖాళీలు..

ఉద్యోగులను నియమించుకున్నారు. ఇకపోతే, 13 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 58 నుంచి 84 శాతం మేర ఖాళీలు ఉన్నట్లు నివేదిక వివరించింది. ఇందులో ఏపీలో 69శాతం ఖాళీలు ఉండగా.. బిహార్‌లో 84శాతం, గుజరాత్‌లో 62శాతం, హరియాణాలో 63శాతం, ఝార్ఖండ్ 73శాతం, కర్ణాటక 60శాతం, మధ్యప్రదేశ్ 63శాతం, మణిపుర్ 62శాతం, ఒడిశా 58శాతం, రాజస్థాన్ 59శాతం, ఉత్తరాఖండ్ 61శాతం, దాద్రా నగర్ హవేలీ, దమన్‌దీవ్ 83శాతం, లద్దాఖ్ 69శాతం చొప్పున ఖాళీలు ఉండటం గమనార్హం. హరియాణా, ఝార్ఖండ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో పాటు 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 1,091 మంది సిబ్బందిని ఒప్పంద ప్రాతిపదికన నియమించుకున్నారని సీపీసీబీ నివేదిక

వెల్లడించింది. దేశవ్యాప్తంగా 190 పర్యావరణ ప్రయోగశాలలు ఉండగా.. వీటిలో 31 కేంద్రస్థాయిలో, 159 జోనల్/రీజనల్/జిల్లా స్థాయిల్లో ఉన్నాయి. ఈ లేబొరేటరీల్లో మొత్తంగా 2,965 పోస్టులకు గాను 54శాతం ఖాళీగా ఉన్నాయి. అయితే, 16 రాష్ట్రాల కాలుష్య నియంత్రణ బోర్డులు, కమిటీలు 449 మంది సైంటిఫిక్ సిబ్బందిని ఒప్పంద ప్రాతిపదికన నియమించుకొని పని నడిపిస్తున్నాయి.

యూసీసీ, సీఏఏ, ఎన్ఆర్‌సీలను అనుమతించం:మమత

ఆమోదయోగ్యం కాదని, నేను అన్ని మతాల సామరస్యాన్ని కోరుకుంటున్నానని, మీ భద్రత, మీ జీవితం కోసం మేము సీఏఏ, ఎన్ఆర్సీ, యూసీసీలను అంగీకరించమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ముస్లిం నేతలకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి మద్దతు కోరుతుందని మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సమయంలో మీరు ముస్లిం నేతల్ని పిలిచి మీకేం కావాలో చెప్పండి అని అడుగుతున్నారని, వారికి ఏం వద్దని, ప్రేమ కావాలని నేను అంటున్నానని ఆమె సభలో అన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది అల్లర్లను ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని, వారికి ప్రణాళికలకు బలి కావొద్దని ఆమె సూచించారు. తాము ఇండియా కూటమికి మద్దతు ఇస్తుమని, ఢిల్లీలో ఇండియా కూటమి ఉండేలా చూస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా కేంద్రం దర్యాప్తు సంస్థల్ని ఉపయోగించుకుంటోందని ఆమె బీజేపీపై విరుచుకుపడ్డారు. మరోవైపు మమతా మేనల్లుడు అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ.. బీజేపీ మతతత్వానికి పాల్పడుతోందని ఆరోపించారు. హిందూస్తాన్ హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లకు చెందినదని అన్నారు, దీనిని ఎవరూ సొంతం చేసుకోలేరని వ్యాఖ్యానించారు.

ఫిష్ కామెంట్లకు ఆరెంజ్‌తో చెక్

విమర్శలకు తేజస్వీయాదవ్ కౌంటర్

పట్నా: ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ ప్రయాణిస్తున్న సమయంలో భోజనంగా చేపను తింటున్నప్పుడు చిత్రీకరించిన వీడియోపై విమర్శలు వ్యక్తమ య్యాయి. వాటికి కౌంటర్ తాజాగా ఆయన షేర్ చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. "మేము హెలికాప్టర్‌లో ఆరెంజ్ పార్టీ చేసుకున్నాం. నారింజ రంగుతో వారికి చిరాకు రాదులే. అంతేకదా..?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మరో నేత ముకేశ్ సాహ్నీతో కలిసి ఆరెంజ్‌ను ఆస్వాదిస్తూ కనిపించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారు తమపై విమర్శకులకు ఈ విధంగా బదులిచ్చారు. చేప తింటూ తీసుకున్న వీడియోపై పలువురు భాజపా నాయకులు, నెటిజన్లు కామెంట్లు పెట్టారు. తేజస్వీ యాదవ్ 'సీజనల్ సనాతనవాది', ఆయన బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యలు చేశారు. వీటిపై తేజస్వి స్పందిస్తూ.. అది పాత వీడియో అని తెలిపారు. తన పేరు చెడగొట్టేందుకు ప్రయత్నించేవారి తెలివితక్కువతనాన్ని బహిర్గతం చేయడంలో విజయం సాధించానని పేర్కొన్నారు.

జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

మద్దతు ధరలు.. ఉద్యోగాల కల్పన ఏమయ్యింది?

వంటి సమస్యలను మీడియా చూపించదు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజాసంక్షేమాన్ని మరిచిని బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి. ఇది వెనుకబడిన, దళితులు, గిరిజనులు, సాధారణ వర్గాల ప్రజల ఎన్నిక. దేశంలోని అతిపెద్ద మీడియా సంస్థల యజమానుల జాబితాలో వెనుకబడిన, గిరిజన, దళిత, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు కనిపించరు. మీడియాను కేవలం 15-20 మంది మాత్రమే నియంత్రిస్తున్నారు. వారు ప్రధాని మోదీనే పగలు, రాత్రి చూపిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు. అందుకే సమస్యలను చూపించరు' అని రాహుల్ విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బడా పారిశ్రామికవేత్తల నుంచి బీజేపీ డబ్బులు తీసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని అన్నారు. రానున్న ఎన్నికలు దేశంలోని పేద ప్రజలకు, 22-25 మంది బిలియనీర్లకు మధ్య జరిగే పోరు అని ఆయన అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీని 15-20 మంది పారిశ్రామికవేత్తల లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మాఫీ చేసిన సొమ్ముతో 24 సంవత్సరాల పాటు దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించవచ్చని అన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా రైతులు పన్నులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోని గుర్తుచేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు.

రియల్ ఎస్టేట్ క్వీన్‌కు మరణశిక్ష

జనంసాక్షి: వియత్నాం రియల్ ఎస్టేట్ క్వీన్‌కు ఆ దేశ న్యాయస్థానం మరణశిక్ష విధించింది. దేశంలోనే అతిపెద్ద ఆర్థిక మోసం కేసులో రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త ట్రూంగ్ మై లాన్‌కు దక్షిణ వియత్నాంలోని హో చి మిన్ న్యాయస్థానం గురువారం మరణశిక్ష విధించిందని ఆ దేశ అధికార మీడియా థాన్ నీన్ తెలిపింది. వాన్ థిన్ ఫాట్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ అధినేత్రి అయిన 67 ఏళ్ల ట్రూంగ్ మై లాన్ 12.5 బిలియన్ డాలర్ల మోసానికి పాల్పడ్డారని ఆమెపై అభియోగాలు నమోదయ్యాయి. ఇది ఆ దేశ 2022 జీడీపీలో దాదాపు 3 శాతం. 2012 నుండి 2022 మధ్యకాలంలో ఆమె సైగాన్ జాయింట్ స్టాక్ కమర్షియల్ బ్యాంక్‌ను అక్రమంగా నియంత్రించి డొల్ల కంపెనీలు, ప్రభుత్వ అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా ఈ నిధులను కొల్లగొట్టినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. వియత్నాంలో అవినీతి నిరోధక డ్రైవ్‌లో భాగంగా 2022 అక్టోబరులో లాన్‌ను అరెస్టు చేశారు. ఇది ఆ దేశంలో అత్యంత హై ప్రొఫైల్ అరెస్ట్‌లలో ఒకటిగా నిలిచింది. బ్లేజింగ్ ఫర్నేస్ పేరుతో ఎగిసిన ఈ అవినీతి వ్యతిరేక ప్రచార ఉద్యమం వియత్నాం రాజకీయాలలో సంచలనం సృష్టించింది. దీంతో అప్పటి వియత్నాం ప్రెసిడెంట్ వో వాన్ థుంగ్ రాజీనామా చేశారు. లాన్ అరెస్ట్

దేశాన్నిగ్రాంతికి గురి చేసింది. విలాసవంతమైన నివాస భవనాలు, కార్యాలయాలు, హోటళ్లు, షాపింగ్ సెంటర్లు వంటి ప్రాజెక్ట్‌లతో వీటీపీ కంపెనీ వియత్నాంలోని అత్యంత ధనిక రియల్ ఎస్టేట్ సంస్థలలో ఒకటి. వియత్నాంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతింది. 2023లో 1,300 ప్రాపర్టీ సంస్థలు మార్కెట్ నుండి ఉపసంహరించుకున్నాయని అంచనా. డెవలపర్లు కొనుగోలుదారులను ఆకర్షించడానికి డిస్కౌంట్లు, బంగారాన్ని బహుమతులుగా అందిస్తున్నారు. స్థానిక మీడియా ప్రకారం.. హో చి మిన్ నగరంలో షాప్‌హౌస్‌ల అద్దె మూడవ వంతు తగ్గినప్పటికీ, సిటీ సెంటర్‌లో చాలా వరకూ ఖాళీగానే ఉన్నాయి.

సంస్కారానికి, సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం మంత్రి శ్రీధర్ బాబు..!

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు

మంథని, (జనంసాక్షి) :
సంస్కారానికి, సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం మంత్రి శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అహంకారంతో, అధికార బలంతో విర్రవీగిన పుట్ట మధుకు అభద్రతా భావం ఏర్పడిందని, తనపై హత్య యత్నం చేస్తారంటూ కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. పేదింటి బీసీ బిడ్డను అంటావు కదా.. ఇంత విలాసవంతమైన జీవితానికి డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయో తెలుపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి చిన్న విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు కి అంటగట్టే విధానాన్ని బందు చేసుకోవాలని హితవు పలికారు. ప్రశాంతమైన మంథని వాతావరణం లో హత్యయత్నం అంటూ మరోసారి విద్వేషాలు రెచ్చగొట్టొద్దు అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్ జిల్లా కార్యదర్శి బొంపల్లి రాజయ్య జూలపల్లి ఎంపీటీసీ శవ శంకర్ ప్రధాన కార్యదర్శి భాద్రపు శంకర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్క రవి అదేవిధంగా గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం శ్రీనివాస్ భూసా తిరుపతి ఇరుగురాల శేఖర్ గడ్డం శీను పిడుగు శంకర్ యాదగిరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రామగుండం నగర పాలక సంస్థ శ్రీకారం చుట్టింది..

గోదావరిఖని, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :
రానున్న వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోకుండా సాఫీగా ప్రవహించ డానికి వీలుగా పెద్ద కాలువల్లో పూడిక తీత కార్యక్రమానికి రామగుండం నగర పాలక సంస్థ శ్రీకారం చుట్టింది.కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం మల్లికార్జున్‌నగర్‌లో పెద్ద మురుగు నీటి కాలువలో నగర పాలక సంస్థ మినీ బ్యాక్ హెూ లోడర్ యంత్రంతో పూడిక తొలగింపు పనులు చేపట్టారు.తొలగించిన పూడికను ట్రాక్టర్‌లతో తరలిస్తున్నారు.వర్షాలు ప్రారంభమయ్యే లోపు నగరంలోని పెద్ద కాలువన్నిటిలో పూడిక తొలగింపు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు కమీషనర్ తెలిపారు.కాలువల్లో చెత్త వేయడం వలన నీరు నిలిచి వర్షా కాలంలో పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంటుందని అన్నారు.కాలువలో చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

ఆర్‌జీ-1 ఏరియాలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు..

- ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్..

గోదావరిఖని, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :
భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 133వ జన్మదినం పురస్కరించుకొని ఆర్.జి. 1 ఏరియా జీఎం ఆఫీస్, గోదావరిఖని కూరగాయల మార్కెట్ దగ్గర నిర్వహించు జయంతి వేడుకల ఏర్పాట్లకు సంబంధించి ఆర్‌జి-1 ఏరియా జియం చింతల శ్రీనివాస్, అధికారులు, ఎస్.సి., ఎస్.టి. వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గారి జన్మదినం పురస్కరించు ఆర్‌జీ-1 ఎస్.సి, ఎస్.టి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో నిర్వహించు అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు.కూరగాయల మార్కెట్ దగ్గర అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని జీఎం తెలిపారు. ఇందుకు సంబందించి అంబేడ్కర్ విగ్రహానికి కలర్స్, షామియానాలు, త్రాగునీరు, మైక్‌సెట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని జీఎం తెలిపారు.అంబేడ్కర్ జయంతి వేడుకలను అభ్యుదయ కళా సంఘాలు, స్థానిక ప్రజలు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని విజయవతం చేయగలరని జీఎం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, డిజీఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్‌సింగ్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఎస్.ఈ సివిల్ ప్రసాద్, ఎన్విరాన్ మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి,ఎస్.సి లైజన్ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, ఎస్.టి లైజన్ ఆఫీసర్ కారం పద్మ, ఎస్.సి. ఎస్.టి.అసోసియేషన్ నాయకులు యాట ఓదెలు, ఈర్ల రాజేష్, జనగామ నర్సయ్య, బి. శ్రీనివాస్ నాయక్, బి.చందునాయక్, గడ్డం శంఖర్, శ్రీనివాస్, రంగస్వామి, రాయలింగు, దుర్గం శంఖర్, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణములో ఘనంగా రంజాన్ వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి) : పట్టణములో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ముస్లీం అందరు కలిసి ఈద్గా వద్దకు చేరుకుని పలు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదు ఇమామ్ మాట్లాడుతూ ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షింగా వుండాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అలాగే ముస్లీం పెద్దలందరు, చిన్నారులతోపాటు అలాయ్ బాలయ్ తీసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టౌన్ సీఐ ముస్లీంలకు రంజాన్ శుభాక్షాంక్షలు తెలిపారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా గోదావరిఖని టూటౌన్ సీఐ బీ. రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజీద్ అధ్యక్షుడు అయాజోద్దీన్, ముస్లీం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు సాధించిన ఘనత కేసిఆర్‌దే..

- కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- ఎంపీగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసిచూపిస్తా..

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :
సింగరేణిలో కార్మికులకు సంబంధించి అనేకమైన సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.సింగరేణిలో పోయిన డిపెండెంట్ ఉద్యోగాలను మళ్లీ పునరుద్ధరించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం రీజియన్‌లోని జీడీకే.1వ గని లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు.సింగరేణిలో కార్మికులకు సంబంధించి కొన్ని జటిలమైన సమస్యలు ఉన్నాయని నన్ను ఎంపీగా గెలిపిస్తే కార్మికులకు సంబంధించి ఇన్కమ్ టాక్స్ మినహాయింపు తో పాటు సొంతింటి కల, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కృషి చేస్తానని పేర్కొన్నారు.అలాగే నిరుపయోగంగా ఉన్న సింగరేణి క్వార్టర్స్‌ను కార్మికులకు కేటాయించాలన్నారు. ఇప్పటివరకు సింగరేణిలో 15వేల ఉద్యోగ అవకాశాలను కల్పించి ఎంతో మంది కుటుంబాల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో మంది యువతకు సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పొల్యూషన్‌తో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి కుటుంబ నేపథ్యం కలిగిన తనను ఒక కార్మికుడి బిడ్డగా ఆదరించి అవకాశం ఇవ్వాలని కార్మికులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మిరియాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను కొనసాగిస్తాం..

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..

- మహాత్మ జ్యోతిరావు 197వ పూలే జయంతోత్సవాలలో

- ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే..

- దళిత బలహీనవర్గాలకు మార్గదర్శి పూలే..

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్..

గోదావరిఖని, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :
దళిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతోత్సవాల సందర్భంగా రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని రాజేష్ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రిబాయి పూలే నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించారని వారి త్యాగం మహెూన్నతమైనదన్నారు. అనేక అవమానాలకు ఓర్చి దళిత బడుగు బలహీన వర్గాల ఉద్ధరణనే తమ ఆశయంగా కొనసాగాలని అన్నారు, త్యాగపూరితమైన వారి జీవితాలు ప్రజలకు ఆదర్శం అన్నారు, పూలే,ఆశయ సాధనకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలువ లింగస్వామి, పాతిపల్లి ఎల్లయ్య,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య,, కార్పొరేటర్లు, మహంకాళి స్వామి బొంతల రాజేష్, ముస్తఫా, కొలిపాక సుజాత, కల్వల శిరీష సంజీవ్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,మాలెం మధు, కళ్యాణి సింహాచలం,పెద్ద పల్లి పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి మేకల తిరుమల నీరటి శంకర్,, తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు కంది చంద్రయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, ఇరుగురాల కిష్టయ్య, గద్దల శశిభూషణ్, దుబాసి బొందయ్య పెగడపల్లి నారాయణ,, ఇండిబిల్లి రవీందర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,కో కన్వీనర్లు, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య సింగరేణి ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్ నాయక్,, రామగుండం,రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి సదయ్య, ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బుష్పాక సంతోష్, వడ్డేపల్లి, క్రాంతి కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, శనిగారపు హరీష్, పుల్లూరి మహేందర్ కొంకటి సిద్ధార్థ,, దొమ్మటి శేఖర్, మిడిదొడ్డి దేవి ప్రసాద్, పెద్దల్లి రామస్వామి, ఉప్పులేటి పవన్‌కుమార్, లింగస్వామి, నరసయ్య,, తదితరులు పాల్గొన్నారు.

దళిత బలహీన వర్గాలకు మార్గదర్శి పూలే
నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు, వడ్డేపల్లి రామచందర్

దళిత బలహీన వర్గాల హక్కుల సాధనలో అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలేను ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర అన్నారు, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని రాజేష్ థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు, అట్టడుగు అణగారిన వర్గాల సమాజాన్ని మహాత్మ జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రివైపులే చైతన్యవంతులు చేశారని అన్నారు, కుల వివక్ష అట్టడుగుతున్న సమాజంలో దేనికి వెనుకంజ వేయకుండా ఈ సమాజ మార్పులో తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి తన, పాఠశాలలు నెలకొల్పి అనేగారిన వర్గాలకు చదువు నేర్పించిన త్యాగధనుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు.క్రమశిక్షణతో జాతి ఉద్ధరణకు కృషి చేసిన వారి సేవలు చిరాస్మరణీయమన్నారు.వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటాల ఫలితంగానే ఈరోజు భారతదేశంలో దళిత బహుజనులలో చైతన్యం కలిగిందన్నారు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అన్ని వర్గాల ప్రజలు పూలే ఆశలను భూ కొనసాగించాలని పిలుపునిచ్చారు నేషనల్, ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే..

గోదావరిఖని, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :
జీడీకే ఓసీ-5వ గని ఆవరణలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి స్వీట్లు పంపిణీ చేశారు.వక్తలు మాట్లాడుతూ పూలే జన్మించే నాటికి భారతదేశంలో అస్పృశ్యత అంటరానితనం తాండవిస్తున్న సందర్భంలో బ్రాహ్మణవాదం, మనువాదం పెత్తనం చేస్తు బిసి, ఎస్సీ, ఎస్టి, బడుగు, బలహీన ప్రజలను హీనంగా, అంటరాని వారిగా చూసే మనువాదానికి, బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పోరాడి సమాజంలో అస్పృశ్యత అంటరానితనం పోవాలంటే సమానత్వం రావాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు.ఎన్నో అవమానాలు భరించి, మరెన్నో కష్టనష్టాలను ఓర్చుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు విద్య అందించాలనే గొప్ప ఉద్దేశంతో మొదటగా వయోజన విద్య కేంద్రాలు ఏర్పాటు చేసి తర్వాత పాఠశాలలను ఏర్పాటు చేసి పేదలకు చదువు అందించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్ముడు జ్యోతి రావు పూలే అన్నారు.అదే విధంగా స్త్రీలకు కూడా విద్యను నేర్పించాలనె ఉద్దేశంతో తన భార్య సావిత్రిబా పూలేకు మొదటగా విద్య నేర్పించి ఆమె ద్వారా భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా బాలికల పాఠశాలను స్థాపించి మరి ఆనాటి మనువాదానికి, బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా స్త్రీ విద్యను ప్రవేశపెట్టినటువంటి గొప్ప మహాత్ముడు జ్యోతిరావు పూలే సందర్భంగా స్మరించుకుంటూ వారి ఆనాటి ఆలోచన విధానంతోనే నేడు ఎస్సీ ఎస్టీ బీసీలకు ముఖ్యంగా స్త్రీలకు విద్య నేర్చుకునే అవకాశం దక్కిందన్నారు.మన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనల్లో కూడా పేర్కొనడం జరిగిందని,వారి త్యాగం మరువలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు చిందం శ్రీనివాస్, పెరుమాళ్ళ శ్రీనివాస్, మండ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథులుగా పిఓ చంద్రశేఖర్, డాక్టర్ మధుకుమార్,గని మేనేజర్ అనిల్ గాబాలె, సారంగపాణి, కే సదానందం, ప్రభుదాస్, జే.శ్రీనివాస్, కే.సమ్మయ్య, కృష్ణ, మేడ రామ్మూర్తి, బీసీ ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకులు, గని ఉద్యోగులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాజ్‌ఠాగూర్..

చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని అందించిన మీకు..

జీవితంలో గుర్తుండి పోయే పనులు చేస్తా: ఎమ్మెల్యే మక్కాన్సింగ్

గోదావరిఖని, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :
రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించు కొని మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాకూర్ ఫైక్ ఇంక్‌లైన్ లైన్‌లోని ఈద్‌గా వద్దకు వెళ్లి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో ఉన్న మైనార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.అలాగే నాకు ఎమ్మెల్యే ఎన్నికలలో చరిత్రలో లిఖించి పోయే విధంగా భారీ విజయాన్ని అందించిన మీకు నా జీవితంలో గుర్తుండిపోయే విధంగా అందరికీ ఉపయోగపడే విధంగా పనులు చేపించే బాధ్యత నా మీద ఉన్నదని, తప్పకుండా మైనారిటీ సోదరుల ఉపయోగార్థం ఈద్గా చుట్టుపక్కల గోడ నిర్మాణం చేపిస్తానని, అదేవిధంగా మైనార్టీ సోదరులకు శుభకార్యాలు జరిపించు కునేందుకు వీలుగా షాదిఖానా నిర్మాణం చేపిస్తానని అదేవిధంగా గుసుల్ ఖానా కూడా నిర్మాణం చేపించి ముస్లిం సోదరులకు మరిన్ని ఉపయోగపడే విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు శాయశక్తుల నిరంతరం కృషి చేస్తానని నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా పవిత్ర దీక్షతో ఉపవాసం చేపట్టి నేడు పండగ నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులందరికీ ఆ అల్లా కృప దువా ఎల్లవేళలా మీ కుటుంబ సభ్యులపై మీపై ఉండాలని నిండు నూరేళ్లు ఎలాంటి కష్టనష్టాలు లేకుండా సుఖవంతమైన జీవనం పొందాలని మీతో పాటు నేను కూడా ఆ అల్లాను ప్రార్థిస్తున్నానని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది.ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్‌ఠాగూర్ వెంట మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రమశిక్షణతో జరుపుకునే పండుగ రంజాన్..

కఠిన ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులతోనే సాధ్యం..

కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్..

జమ్మికుంట, ఏప్రిల్ 11 (జనంసాక్షి):
ప్రపంచ దేశాలలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో క్రమశిక్షణతో నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్థనలు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు వోడితల ప్రణవ్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆప్యాయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నా చిన్నతనం నుండి ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆనవాయితీ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

పుట్ట మధు మాటలు అర్ధరహితం..!

అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది అన్న మాట అవాస్తవం

మంథని, (జనంసాక్షి) :
మంథని నియోజకవర్గంలో మీ అన్యాయాలు, అరాచకాలు చూసి నిన్ను ఇక్కడ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఒడగొట్టడం టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశి భూషణ్ కాచే, మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ఎంపీపీ కొండ శంకర్ లు అన్నారు. పుట్ట మధు మాట్లాడిన మాటలను వారు ఖండించారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పుట్ట మధు వ్యాఖ్యలు అర్థరహితమని, మంథని నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అన్నమాట అవాస్తవమని వారు అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పటి నుండి సిరిపురం బ్యారేజ్ వరకు ఒక్క రైతు కన్నా నీరు అందించినవా..? అని వారు ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో ఇక్కడున్న రైతులకి మేలు జరుగలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి) : సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం 140/2018 ఆర్జీ-2 కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ-2 ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, చావన్ కుమార్, పెండ్యాల నాగరాజు, ప్రణయ్ కుమార్ జయంతి కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సంవత్సరం వయస్సులోపే తల్లిని కోల్పోయారని,. అనేక ఇబ్బందులతో విద్యాభ్యాసం పూర్తి చేశారని తెలిపారు. థామస్ పైన్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం ఆయన ఆలోచనలను ప్రభావితం చేసిందన్నారు. సమాజంలో సగభాగమైన స్త్రీలు నిరక్షరాస్యులు అయితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించి ముందు తన భార్య సావిత్రీ బాయిని పాఠశాలకు పంపి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అంతేగాక అన్ని కులాల వారు చదువుకునేలా పాఠశాలలను స్థాపించి, విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు.

డా.బి.ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి) :
బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ సూచించారు. ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో ఈ నెల 14న తేదీన నిర్వహించనున్న బారత రత్న బాబా సాహెబ్ డా.. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల నిర్వహణ పైన ఏరియా అధికారులతో సమావేశము నిర్వహించారు. డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు కావలసిన ఏర్పాట్లపైన అధికారులతో చర్చించి వేడుకలకు వచ్చే వారికీ ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలనీ, మన ఏరియా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశములో ఎస్ఓటు జీఎం ఎన్.వేంకటేశ్వర రావు, ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్, డిజిఎం (పర్సనెల్) జి.రాజేంద్రప్రసాద్, డిజిఎం (వర్క్‌షాప్) ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

చిన్నప్పుడే నాన్న ప్రేమకు
దూరమయ్యా..

భారత జట్టు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా యార్కర్లకు పెట్టింది పేరు. నిరుడు గాయం నుంచి కోలుకున్న బుమ్రా.. టీమిండియా విజయాల్లో కీలకంగా మారాడు. వన్డే వరల్డ్ కప్‌లో ఆ తర్వాత ఇంగ్లండ్ సిరీస్‌లో తన పేస్ పవర్ చూపించాడు. బుల్లెట్లను తలపించే అతడి బౌలింగ్‌లో వికెట్ కాపాడుకోవడం ఎంతటి బ్యాటర్‌కైనా శక్తికిమించిన పనే. ప్రపంచంలోనే మేటి బౌలర్‌గా కితాబులందుకున్న బుమ్రా ఒకానొకదశ లో దేశం విడిచి వెళ్లాలనుకున్నాడట. ఈ విషయాన్ని అతడు తన భార్య సంజనా గణేశన్‌తో ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. 'కొన్నేండ్ల క్రితం నేను, అమ్మతో కలిసి కెనడా వెళ్లాలనుకున్నా. ఎందుకంటే.. అక్కడ మాకు బంధువులు ఉన్నారు. దాంతో, నా చదువు పూర్తి కాగానే అక్కడికే వెళ్లి సెటిల్ అయి కొత్త జీవితం గడపాలని ప్లాన్ చేసుకున్నా. ఒకవేళ అన్నీ కుదిరి ఆ దేశంలో క్రికెటర్‌గా అవకాశం వస్తే.. కెనడా జట్టుకు ఆడాలని కలలుకన్నాను. కానీ, మా అమ్మ ఇక్కడ ఒక స్కూల్ ప్రిన్సిపాల్. తన వృత్తిని, దేశాన్ని వదిలివెళ్లడం ఆమెకు ఇసుమంత కూడా ఇష్టం లేదు. పైగా కెనడా సంస్కృతి, సాంప్రదాయాలు వేరు. దాంతో, అమ్మకు ఇక్కడే ఉండాలని ఉండేది. కొన్నాళ్లకు ఫాస్ట్ బౌలర్‌గా నాకు చాన్స్ వచ్చింది. అక్కడితో నా రాతే మారిపోయింది' అని బుమ్రా తెలిపాడు.

బుమ్రా, సంజనా

క్రికెట్ కెరీర్ గొప్పగా సాగుతున్న సమయంలోనే ఈ పేస్ గన్ సంజనాను ప్రేమ వివాహం చేసుకున్నాడు. స్పోర్ట్స్ టీవీ ప్రజెంటర్ అయిన సంజన, బుమ్రాలకు ఈమధ్యే కొడుకు కూడా పుట్టాడు. ప్రస్తుతం ఐపీఎల్ 17వ సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఏస్ బౌలర్‌గా బుమ్రా తన సేవలందిస్తున్నాడు. ఈ ఎడిషన్‌లో అతడు ఇప్పటివరకూ 5 వికెట్లు పడగొట్టాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయంతో బోణీ కొట్టిన ముంబై.. గురువారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది.

తండ్రి జస్టీర్‌తో చిన్నారి బుమ్రా

గుజరాత్‌కు చెందిన జస్టీర్ సింగ్, దల్జీత్ బుమ్రా దంపతులకు బుమ్రా పుట్టాడు. జస్టీర్‌కు రసాయనాలకు సంబంధించిన వ్యాపారం ఉంది. అంతా సవ్యంగా సాగుతున్న సమయంలోనే విధి వాళ్ల కుటుంబంపై పగబట్టింది. హెపటైటిస్ బి అనే జబ్బు కారణంగా జస్టీర్ మరణించాడు. అప్పటికీ బుమ్రా ఐదు ఏండ్ల పిల్లాడు. అక్కడి నుంచి అమ్మనే బుమ్రాకు అన్నీ అయింది. అమ్మ సంపాదనతోనే పెరిగిన అతడు బాల్యంలో ఎన్నో కష్టాలు పడ్డాడు. క్రికెటర్ అవ్వాలనే తన కలను నిజం చేసుకునేందుకు ఎంతో శ్రమించాడు. అయితే.. అదంతా గతం. ఇప్పుడు బుమ్రా జీవితం, అతడు అనుభవిస్తున్న సౌఖ్యాలు వేరు.

అవును.. ఒకప్పుడు మంచి షూ కొనుక్కోవడానికి సైతం డబ్బులు లేని బుమ్రా.. ఇప్పుడు కోట్లు సంపాదించాడు. తన విభిన్నమైన బౌలింగ్ శైలితో ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించే ఈ స్పీడ్‌స్టర్ కెరీర్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించాడు. యార్కర్ కింగ్‌గా పేరొందిన బుమ్రా కొన్నాళ్లుగా టీమిండియా ప్రధాన పేసర్‌గా, ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరుపుముక్కగా రాణిస్తున్నాడు.

దేశవాళీలో హిట్.. ఐపీఎల్‌లో జాక్‌పాట్..
ఎవరీ హర్విక్..?

ఐపీఎల్ 17వ సీజన్‌లో బోణీ కొట్టిన ముంబై ఇండియన్స్ రెండో విజయంపై కన్నేసింది. సొంత మైదానంలో గురువారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో పాండ్యా సేన తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు ముంబై ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. గాయపడిన వికెట్ కీపర్, బ్యాటర్ విష్ణు వినోద్ స్థానంలో కొత్త కుర్రాడిని తీసుకుంది. సౌరాష్ట్రకు చెందిన ఈ 24 ఏండ్ల హర్విక్ దేశాయ్‌తో ఒప్పందం చేసుకుంది. గురువారం హర్విక్‌ను టీమ్‌లోకి ఆహ్వానిస్తూ ముంబై ఫ్రాంచైజీ ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. ఎడమ చేయి ముంజేతికి గాయం కావడంతో టోర్నీకి దూరమైన వినోద్ త్వరగా కోలుకోవాలని మరో పోస్ట్‌లో రాసుకొచ్చింది. వికెట్ కీపర్, బ్యాటర్ అయిన హర్విక్ గత కొంత కాలంగా దేశవాళీలో నిలకడగా రాణిస్తున్నాడు.

నిరుడు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సౌరాష్ట్ర తరఫున ఈ చిచ్చరపిడుగు ఓ రేంజ్‌లో ఆడాడు. 175 స్ట్రయిక్ రేటుతో ఏకంగా 336 రన్స్ సాధించాడు. అంతేకాదు 2018లో అండర్ -19 వరల్డ్ కప్ గెలిచిన జట్టులో హర్విక్ సభ్యుడు కూడా.

కెప్టెన్ సంజు శాంసన్‌కు షాక్

వరుస విజయాలతో జోరుమీదున్న రాజస్థాన్ రాయల్స్‌కు గుజరాత్ టైటాన్స్ బ్రేకులు వేసింది. ఈ సీజన్‌లో సంజు శాంసన్ నేతృత్వంలోని జట్టుకు తొలి ఓటమి ఎదురైంది. అదే సమయంలో కెప్టెన్ శాంసన్ ఐపీఎల్ మేనేజ్‌మెంట్ షాక్ ఇస్తూ భారీగా జరిమానా విధించింది. స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. రూ.12లక్షల జరిమానా విధించారు. బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌ను గుజరాత్ టైటాన్స్ మూడు వికెట్ల తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో రాజస్థాన్‌కు ఇదే తొలి ఓటమి. ఇంతకు ముందు వరుసగా నాలుగు మ్యాచుల్లో విజయం సాధించిన రాజస్థాన్ జట్టును శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ జట్టు కట్టడి చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. దీంతో గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది. చివరి రెండు ఓవర్లలో రషీద్ ఖాన్ మ్యాచ్ ఫలితాన్నే మార్చివేశాడు. ఈ విజయంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి చేరుకున్నది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో ఆరు పాయింట్లున్నాయి. ఇప్పటి వరకు ఆరో స్థానంలో ఉన్న పంజాబ్ ఏడో స్థానంలోకి చేరింది.

పతక ఆశలు ఆవిరి.. సింధు, ప్రణయ్ ఇంటికి

భారత స్టార్ షట్లర్లకు మరో షాక్ తగిలింది. ప్రతిష్ఠాత్మక బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్ లో పతకంపై ఆశలు రేపిన పీవీ సింధు, హెచ్‌హెస్ ప్రణయ్‌ల పోరాటం ముగిసింది. ప్రీ క్వార్టర్స్‌లోనే ఇద్దరూ వెనుదిరిగారు. దాంతో, టైటిల్‌పై ఉన్న కాస్త ఆశలు ఆవిరయ్యాయి. గురువారం ఆరోసీడ్ హన్ యూ చేతిలో సింధు కంగుతినగా.. లీ చున్ యీ ధాటికి ప్రణయ్ నిలబడలేకపోయాడు. తొలి రౌండ్‌లో అద్భుత పోరాటపటిమతో గెలుపొందిన సింధు.. రెండో రౌండ్‌లో తేలిపోయింది. చైనాకు చెందిన హన్ లీ విజృంభించగా 18-21, 21-13, 17-21తో సింధు ఓటమి పాలైంది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ కీలక పోరులో తడబడ్డాడు. లిన్ చున్ రాకెట్ వేగానికి బదులివ్వలేక 18-21, 11-21తో మ్యాచ్ చేజార్చుకున్నాడు. ఇక డబుల్స్‌లోనూ అశ్విని పొన్నప్ప, తనీశ క్రాస్టో జోడీ రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. మూడో సీడ్ నమీ మస్త్యుమ్య, చిహరు షిదా జంట చెలరేగడంతో అశ్విని, తనీశ చేతులెత్తేశారు. రెండు సెట్లలో కనీస పోటీ ఇవ్వని భారత జోడీ 21-17, 21-12తో చిత్తుగా ఓడిపోయింది.

సోదరుడి చేతిలో రూ.4.3 కోట్ల మేర
మోసపోయిన పాండ్యా బ్రదర్స్

టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా సోదరుడు వైభవ్ పాండ్యా అరెస్ట్ అయ్యాడు. పాండ్యా సోదరులు కృనాల్, హార్దిక్ పాండ్యాలను మోసం చేసిన కారణంగా ముంబై పోలీసులు వైభవ్‌ను అరెస్ట్ చేశారు. ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాండ్యా సోదరులు 2021లో పాలిమర్ బిజినెస్ పెట్టారు. ఈ వ్యాపారంలో హార్దిక్, కృనాల్ ఒక్కొక్కరికి 40 శాతం వాటా ఉంది. ఇక వైభవ్ వాటా 20 శాతం. ఈ బిజినెస్ రోజూవారీ కార్యకలాపాలను వైభవే చూసుకునేవాడు. అయితే వైభవ్ పాండ్యా తన సోదరులకు తెలియకుండా సొంతంగా ఇదే తరహా బిజినెస్ మరొకటి మొదలుపెట్టాడు. దీంతో పాత బిజినెస్‌కు లాభాలు తగ్గి ఏకంగా రూ.3 కోట్ల మేర నష్టం వాటిల్లింది. అంతేకాదు ఎవరికీ తెలీకుండా తన లాభాల వాటాను 20 నుంచి 33 శాతానికి పెంచుకున్నాడు. కొత్త బిజినెస్ కోసం పాత బిజినెస్ నుంచి కోట్ల రూపాయల నిధులు తన ఖాతాలోకి మళ్లించాడు. హార్దిక్, కృనాల్ సంతకాలను ఫోర్జరీ చేసి రూ.4.3 కోట్ల మేర మోసం చేశాడు. ఇది గమనించిన పాండ్యా సోదరులు పోలీసులను ఆశ్రయించారు.

వారి ఫిర్యాదు మేరకు వైభవ్‌పై చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు వెల్లడించారు. ఇక పాండ్యా సోదరులు ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే.

కోల్ బెల్ట్‌లో ఘనంగా ఈద్!

కోల్ బెల్ట్ ప్రాంతంలోని మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణా పూర్, శ్రీరాంపూర్, గోదావరిఖని, మంచిర్యాల పట్టణాల్లో ని ఈద్గాల లో అత్యంత ఘనంగా ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, తదితరులు నమాజ్ లో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ ఎండి. మునీర్,సీనియర్ క్వాజి లతీఫ్ భాయ్, మాజీ ఉప ఎంపీపీ వజీర్ సుల్తాన్,విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ కాంగ్రెస్ నేతలు,సొతుకు సుదర్శన్, రఘునాథ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. సంతోష కరమైన రంజాన్ పండుగను, షీర్ కుర్మా, బిర్యానీ లతో హిందూ, ముస్లిం, సిక్, ఈసాయిలు అనే తేడా లేకుండా జరుపుకున్నారు. ఎమ్మెల్యే లు అందరిని కలిసి ఆలింగనం చేసుకుంటూ అభినందించారు.

- ప్రత్యేక ప్రతినిధి (జనం సాక్షి)

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :

వాసవి శ్రీ నిలయంలో జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సంజీవరావు శంకర్, రఘునందన్, ఎల్లయ్య, శ్యామ్, వెంకటేష్, రవిశంకర్, శరణ్య మొదలైన వాసవి నివాసం చాలామంది పాల్గొని, సంఘసంస్కర్త ఆయన చేసిన పనులు స్థాపించిన విద్యాలయాలు, ఆయన రచనలు గులాం గురించి మాట్లాడారు, అలివేలు మంగ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేను ప్రోత్సహించి విద్యాలయాలు స్థాపించకుంటే, రైతుల పిల్లలు సామాన్య ప్రజలు విద్యకు దూరమయ్యే వాళ్ళు, అని నేటికి సమాన విద్య సమానంగా దూసుకుపోతున్నారు మగవాళ్ళతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు అంటే వారి యొక్క త్యాగమే అని, విద్య అన్ని రకాల అభివృద్ధికి తోడ్పడుతుందని, సందేశమిచ్చరు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ నుండి, టెక్నీషియన్స్ అండ్ స్టాపు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

సమసమాజ నిర్మాణ స్వప్నికుడు
మహాత్మ జ్యోతిరావు పూలే

మేడిపల్లి, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : సమసమాజ నిర్మాత స్వాప్ని కుడు మహాత్మా జ్యోతిరావుపూలె అని బీసి సంఘ నాయకులు పాశం రాజు యాదవ్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ సంఘం నాయకులు పాశం రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ నేటి యువతరం మహనీయుల అడుగుజాడల్లో నడవడంతో పాటు విద్యను అభ్యసిస్తూనే సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రజలలో ఉన్నా సాంఘిక దురాచారాలను అంతమొస్తుంది బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాధికారం వైపు మళ్లిస్తూ అంబేద్కర్ పూలే ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. దళితులు, అణగారిన వర్గాల ప్రజలు సంఘటితమై తమ హక్కుల సాధనకు బలమైన ప్రజా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరముందన్నారు.దళితులు అక్షరాస్యులైతేనే తమ హక్కులు సాధించుకోగలుగుతారని, ఏజాతి అభివృద్ధి కైనా విద్య ముఖ్యమని అన్నారు. అణగారిన వర్గాలకు అక్షరజ్ఞానం నేర్పిన మహోన్నత వ్యక్తి మహాత్మ పూలె అని అన్నారు. భారతదేశానికి సరికొత్త సామాజిక విప వాన్ని అందించిన మాహానుబావుడని, అంబేద్కర్ స్వయంగా పూలెను ఆదర్శ వంతుడని ప్రకటించాడని చెప్పారు.ఆనాటి సమాజంలో పెచ్చరిల్లుతున్న అరాచకాలను స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొని స్వయంగా తన భార్య సావిత్రిబాయిని చదివించి భారతదేశానికి ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిని చేశాడని పేర్కొ న్నారు. అటువంటి మహనీయుని మార్గంలో అందరు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పి జిల్లా నాయకులు సుక్క దయానంద్, మండల అధ్యక్షులు బండారు సాయిం,పాశం సత్యం యాదవ్,తవిట ప్రశాంత్ ముదిరాజ్,చిందం రామస్వామి,సంపత్, కూతాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న "పట్నం"

మేడిపల్లి (జనంసాక్షి) :

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రోడ్డులో గల శాంతి వనం పార్కు వద్ద మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, టీపిసిసి ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.. ఈ సందర్భంగా కలిసి వాకర్స్ ను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. చింతల నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వరి పంట ఎండిన రైతులను ఆదుకోవాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

బచ్చన్నపేట ఏప్రిల్ 11(జనం సాక్షి) :

జిల్లాలో ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం అందించాలని సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రోజున బచ్చన్నపేట సిపిఎం కార్యాలయం లో శాఖా కార్యదర్శులు మండల కమిటీ సభ్యుల సమావేశం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లాలో యాసంగి పంటలు ఇప్పటికే 40% నిరంతక భూగర్భ జలాలు అడుగంటి పోయి పంటపొలాలు ఎండిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి 25 వెయ్యిలనుండి 30 వెయ్యిల వరకు పెట్టుబడి పెట్టి పెట్టిన పెట్టుబడిరాక రైతులు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారని ఎండిన పంటలకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం 500 రూపాయల బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బచ్చన్నపేట ప్రాంతం దక్కన్ పీఠభూమిలో అతి ఎత్తైన ప్రాంతంగా ఉండి భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల పంట పొలాలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోయాయని ఎండిన పంటలను వ్యవసాయ అధికారులు ఎనమరేషన్ చేయాలన్నారు.

ఎండాకాలం సమీపించడంతో నీటి కొరత చాలా తీవ్రంగా ఉందని నీటి కొరత లేకుండా ప్రభుత్వం చూడాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ కు తరలిస్తే తేమ పేరుతో ధాన్యం వ్యాపారులు మద్దతు ధర ఇవ్వకుండా దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం తగిన మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కమిటీ సభ్యులు రామగళ్ల అశోక్ బైరగోని బలరాం తడేం రాములు పర్వతం నర్సింహులు, బాలరాజు, అమ్మరాజు నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

స్పృహ తప్పిన బాలుడికి మంత్రి సురేఖ సపర్యలు

వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 11 (జనం సాక్షి) : పోతన నగర్ ఈద్గాలో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఎండ తీవ్రతతో స్పృహ తప్పిపోయిన బాలుడికి మత్రి సురేఖ సపర్యలు చేశారు. కూల్ డ్రింక్ తాగించి, బాలుడు కోలుకున్న తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, కాసేపు ముచ్చటించారు.

ఉర్సు దర్గా పీఠాధిపతి ఆతిథ్యాన్ని స్వీకరించిన మంత్రి సురేఖ

రంజాన్ పండుగను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ ఉర్సు దర్గా పీఠాధిపతి నవీద్ బాబా నివాసంలో ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఉర్సు దర్గా పీఠాధిపతి, నవీద్ బాబా, ఉబేద్ బాబా ఇతర కుటుంబ సభ్యులకు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ ప్రత్యేక వంటకమైన షీర్ ఖుర్మాను మంత్రి సురేఖ స్వీకరించారు.

ఖుర్షీద్ హోటల్ యజమాని ఇంట్లో మంత్రికి ఆతిథ్యం

అనంతరం మంత్రి సురేఖ మండిబజార్ లోని ఖుర్షీద్ హోటల్ యజమాని ఖుర్షీద్ ఆహ్వానం మేరకు వారి ఇంటిని సందర్శించి, ఆతిథ్యాన్ని స్వీకరించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఖుర్షీద్ కుటుంబ సభ్యులు మంత్రికి సాదర స్వాగతం పలికి, నూతన వస్త్రాలను ప్రదానం చేశారు. మంత్రి సురేఖ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు

పార్లమెంట్ ఎన్నికల గెలుపుకోసం ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో విధంగా ఎత్తుగడ

- రాజగోపాల్ నివాసంలో భువనగిరి సమీక్షతో తెర

హైదరాబాద్, ఏప్రిల్11 (జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ వెన్నంటి వున్న నేతలకు భరోసా ఇస్తూనే కిందిస్థాయిలో కార్యకర్తలకు కూడా భరోసా ఇస్తున్నారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ సమీక్షను కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో నిర్వహించడం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నియోజకవర్గంలోని పార్టీ నేతలంతా ఒక్క తాటిపై ఉన్నారని, పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి సమిష్టిగా కృషి చేస్తున్నారనే సంకేతాన్ని ప్రజల్లోకి పంపారు. ఈ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రాజగోపాల్‌రెడ్డి భార్య లక్ష్మి కూడా భువనగిరి టికెట్ కోసం చివరి వరకూ పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని నేతల మధ్య విభేదాల్లేవని చెప్పేందుకు.. సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా వారి ఐక్యతపై దృష్టి సారించారు. ఇప్పటివరకు జరిగిన నిజామాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నియోజకవర్గాల సమీక్షలను తన నివాసంలోనే నిర్వహించిన సీఎం.. భువనగిరి సమీక్షను మాత్రం రాజగోపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేశారు. తన నివాసానికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిని.. రాజగోపాల్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేలు, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్య, నియోజకవర్గ ముఖ్యనాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, బాలలక్ష్మి, చనగాని దయాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులంతా సమిష్టిగా పనిచేసి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భువనగిరి ఎంపీగా గెలిపించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి వరకు మూడంచెల సమన్వయ కమిటీల వ్యవస్థను త్వరితగతిన ఏర్పాటు చేసుకుని సమిష్టిగా పని చేయాలన్నారు. ఇటు డీసీసీ అధ్యక్షులు, అటు మండల, బూత్ స్థాయి కమిటీనూ సమన్వయం చేసుకుని పోల్ మేనేజ్‌మెంట్ పకడ్బందీగా నిర్వహించాలంటూ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తలకు సూచించారు. ప్రతి పది బూత్‌లను కలిసి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయాలని, వంద రోజుల్లో ప్రభుత్వ పనితీరును, రాహుల్‌గాంధీ ప్రకటించిన పాంచ్‌న్యాయ్ గ్యారెంటీలను, పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఓటరు వద్దకూ వెళ్లి వివరించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బూత్ కమిటీల్లో చురుకుగా పనిచేసిన వారికి గ్రామ వలంటీర్ల నియామకంలో ప్రాధాన్యం ఇస్తామని సీఎం చెప్పినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మందికి పైగా వలంటీర్లతో వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, ఇందులో మహిళలకు ఎక్కువగా అవకాశం కల్పిస్తామని, రూ.6 వేల గౌరవ వేతనం ఇస్తామని చెప్పినట్లు సమాచారం. ఇక ఈ నెల 21న భువగిరిలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం పెట్టుకుందామని, అక్కడే సభనూ నిర్వహిద్దామని సీఎం రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొంటానన్నారు. కాగా, మే నెల మొదటి వారంలో నల్లగొండ, చౌటుప్పల్ లో ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ రోడ్‌షోలు ఉంటాయని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా పూలే పేరు పెట్టి ప్రజాభవన్‌గా మార్చిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీలకు జూన్ నెలలో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన వారికే ఇందులో ప్రధాన్యం కల్పిస్తామని ఆశల పెట్టారు. . లోక్‌సభ ఎన్నికల్లో క్షేత్రస్థాయి నేతల పనితీరును బట్టి ఆ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇది బాగా పనిచేస్తుందని నమ్ముతున్నారు.

ఐపిఎల్‌ను క్యాష్ చేసుకుంటున్న ముఠా

- బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముతున్న వారి అరెస్ట్

చెన్నై, ఏప్రిల్11(జనంసాక్షి) : దేశమంతా ఐపీఎల్..ఫీవర్. సాయంత్రం అయితే టీవీల ముందు.. తెల్లారిందంటే, ముందు రోజు జరిగిన మ్యాచ్ గెలుపోటములపై చర్చ. దీన్ని అవకాశంగా చేసుకొని కొందరు కేటుగాళ్లు బ్లాక్ మార్కెట్ దందాకు తెరలేపారు. తక్కువ ధరకు ఆన్‌లైన్‌లో టికెట్లు కొని.. వాటిని ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి ముఠాను చెన్నై పోలీసులు పట్టుకున్నారు. ఏప్రిల్ 8న చెన్నైలోని చెపాక్ క్రికెట్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ – కోల్‌కత్తా నైట్ రైడర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ టికెట్ల విక్రయాలు ఆన్‌లైన్‌లో ప్రారంభమైన 10 నిమిషాల్లోనే అయిపోయాయి. దీంతో మ్యాచ్ చూడాలనుకున్న చాలా మంది నిరుత్సాహ పడ్డారు. అలా టికెట్లు లభించని అభిమానులు.. దీని వెనుక కొందరి హస్తం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందించారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియం పరిసరాల్లో అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమాచారం మేరకు నగర పోలీస్ కమిషనర్ సందీప్ రాయ్ రాథోడ్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ టికెట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న వారిని పట్టుకునేందుకు ఇన్‌స్పెక్టర్ల నేతృత్వంలోని పోలీసు బృందాలను నియమించారు. పట్టాభిరం గేట్, వల్లజా రోడ్, బెల్స్ రోడ్, వల్లజా రోడ్ జంక్షన్, విక్టోరియా హాస్టల్ రోడ్ జంక్షన్, చెపాక్ రైల్వే స్టేషన్ వంటి ప్రాంతాల్లో నిఘా ఉంచిన పోలీసులు.. అధిక ధరలకు మ్యాచ్ టికెట్లు విక్రయిస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.13,500 విలువైన 13 టిక్కెట్లు, రూ.2,950 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్టేషన్ బెయిల్‌పై వారిని విడిచిపెట్టారు.

వ్యవస్థలను దుర్వనియోగం చేస్తున్న రేవంత్

- ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆరోపణలు

హైదరాబాద్, ఏప్రిల్11 (జనంసాక్షి) : సిఎం రేవంత్ రెడ్డి అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని... ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విరుచుకుపడ్డారు. మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారన్నారు. స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. పార్టీ మారిన కడియం, తెల్లం వెంకట్ రావుపై అనర్హత పిటిషన్ ఇవ్వడానికి కలిసే అవకాశం ఇవ్వడం లేదని వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... పోస్టల్ ద్వారా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు పిటిషన్ పంపుతున్నామని చెప్పారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మూడు మాసాల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్నారు. అనర్హత వేటు వేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో దీక్షలు చేస్తామని.. వారి ఇళ్ల ముందు నిరసన తెలుపుతామని అన్నారు. పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి మాట తప్పారని.. మరి ఇప్పుడు ఎవరిని రాళ్లతో కొట్టాలని ప్రశ్నించారు. మారిన ఎమ్మెల్యేలను కొట్టాలా? లేకపోతే... చేర్చుకుంటున్న రేవంత్‌ను రాళ్లతో కొట్టాలా? అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను పక్కన పెట్టుకుని కాంగ్రెస్ ఫిరాయింపుల తీర్మానం పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కన్ఫ్యూజన్ పార్టీ అంటూ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ విమర్శలు గుప్పించారు.

బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ మొసలి కన్నీరు

- పూలే ఆశయాలను కొనసాగిస్తున్న మోదీ ప్రభుత్వం
- బిజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్, ఏప్రిల్11 (జనంసాక్షి) : బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తోందని బీజేపీ రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ...మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా మోదీ ప్రభుత్వం పని చేస్తోందని లక్ష్మణ్ తెలిపారు. గత పాలకులు విస్మరించిన వర్గాలకు మోదీ సముచిత స్థానం కల్పిస్తున్నారని చెప్పారు. అభినవ జ్యోతి బాపూలే నరేంద్ర మోదీ అని కొనియాడారు. విద్యారంగంలోనే కాకుండా ఉపాధి రంగంలో సైతం అణగారిన వర్గాలకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. విశ్వకర్మ యోజన ద్వారా బలహీన వర్గాలను మోదీ ఆదుకుంటున్నారన్నారు. గణాంకాల ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు ఆడుతోందన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ బీసీ గణన అంటే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అడుగడుగునా అవమాన పరుస్తున్నారని ధ్వజమెత్తారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని .. ఆ ఎన్నికల్లో 46 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే సీఎం రేవంత్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల హక్కులను కాలరాస్తున్నారని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉన్నతమైన ఆలోచనల ద్వారానే ఉన్నతమైన జీవితం

- మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలు ఆచరణీయం
- తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం

హైదరాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలు చైతన్యవంతం అయినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సీనియర్ ఐఎఎస్ అధికారి బుర్రా వెంకటేశం గారు ఉద్ఘాటించారు. దేశంలో మొదటిసారిగా మహాత్మా బిరుదు పొందిన వ్యక్తి జ్యోతిబా పూలే అని ఆయన కొనియాడారు. మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని గురువారం సంక్షేమ భవన్ లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల వారికి విద్య కల్పించడానికి అహర్నిశలు పాటుపడిన త్యాగధనుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమస్యలు ప్రతిచోటా ఉంటాయని, అయితే త్యాగధనులు మాత్రమే వాటిని గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, తమ జీవితాలను త్యాగం చేసి చిరస్థాయిగా వారు చరిత్రలో నిలిచిపోతారన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే ఆలోచనలకు అనుగుణంగా నేటి యువత అడుగులు వేయాలని , బీసీలంతా సంఘటితంగా జ్యోతిబాపూలే ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. మహిళలు బయటకు వెళ్లడమే కష్టసాధ్యమైన రోజుల్లో సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం ఎంతో కష్టపడ్డారని ఆయన గుర్తు చేశారు. సమాజంలో అత్యధికంగా ఉన్న వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీసీలు తమను తాము ఉన్నతీకరించుకుంటూ సమాజాభివృద్ధికి దిశా నిర్దేశం చేసే స్థాయికి ఎదిగాలని, మహాత్మా జ్యోతిబాపూలే ఆలోచనలను కొంతవరకైనా ఆచరించేలా ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని ఆయన సూచించారు. ఉన్నత ఆలోచనల ద్వారానే ఉన్నత జీవితం సాధ్యమవుతుందని, మార్పు కోరుకునే ప్రతి ఒక్కరు ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత జీవనవిధానాన్ని ఆకళింపు చేసుకుని దానికి తగ్గట్టుగా, సమాజ అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లడమే లక్ష్యంగా మలచుకోవాలని బుర్రా వెంకటేశం పిలుపునిచ్చారు. మహిళా సాధికారత ఉద్యమానికి ఆద్యుడు జ్యోతిబా పూలే అని ఎంజెపి సొసైటీ కార్యదర్శి సైదులు ఐఎఫ్ఎస్ కొనియాడారు. సమాజాభివృద్ధి విద్య సోపానమని ఏళ్ళ క్రితమే గ్రహించి సామాన్య ప్రజలను చైతన్యపరిచేలా 'గులాం గిరి' లాంటి పుస్తకాలను జ్యోతిబా పూలే రచించారని ఆయన గుర్తుచేశారు. గురుకుల విద్యాసంస్థలో చదువుకుని బిసి సంక్షేమ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరిగా ఒకరు, అదే సంస్థకు కార్యదర్శిగా మరొకరు రావడం బిసి విద్యార్థులు చేసుకున్న అదృష్టమని, వారిద్దరి నేతృత్వంలో విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదుగుతారని ఎంజెపి జె ఎస్ తిరుపతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిబా పూలే జీవిత చరిత్ర చెప్పే నృత్య ప్రదర్శన, ప్రిన్సిపల్ సెక్రెటరీ గారు రచించిన 'అమ్మ గీసిన బొమ్మ పాట' నృత్య ప్రదర్శన, బంజారా నాట్య ప్రదర్శన, విద్యార్థులు గీసిన బొమ్మలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులను ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు అలోక్ కుమార్, చంద్రశేఖర్, ఉదయ్, శ్రీనివాస్ రెడ్డి, ఎం జె పి ఉన్నతాధికారులు మద్దిలేటి, మంజుల, ఇందిర తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పూలే విగ్రహం కోసం వినూత్న నిరసన

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

గురువారం దేశ వ్యాప్తంగా, బహుజనవైతాళికుడు, స్త్రీ విద్యా స్ఫూర్తి ప్రదాత, సాంస్కృతిక విప్లవ దార్శనికుడు మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి జరుగుతున్న వేళా "నాకు మంచిర్యాల జిల్లా కేంద్రం లో స్థలం లేదా!? – మంచిర్యాల జిల్లా కేంద్రం లో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి" అని చెప్పి జిల్లా కేంద్రం లో ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త యుగంధర్ సాయి వినూత్నంగా తన నిరసన వ్యక్తం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే తను ప్లే కార్డు పట్టుకుని రోడ్డు కూడలిలో నిల్చుని అందరి దృష్టిని ఆకర్షించారు. మంచిరియాల్ జిల్లాలో అధిక జనాభా కలిగిన బి. సీ లు, ఎస్. సీ లు, ఎస్టీలు, మహిళలు ఉన్నప్పటికి వారి కోసం తన జీవిత కాలం కొట్లాడిన మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం లేక పోవడం శోచనీయం అన్నారు, అలాగే దేశం మొత్తం ఈ రోజు ఆయన జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న వేళా మంచిర్యాలలో జ్యోతి రావు విగ్రహం లేక పోవడం తనను కలచి వేసింది అని వెంటనే మంచిరియాల్ జిల్లా కేంద్రం లో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి అని పాలకులను, స్థానిక ఎమ్మెల్యేను అలాగే ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఇట్టి కార్య క్రమం లో ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్తలు కమల్ చిలుకూరి, ఎడ్ల కిష్టయ్య లు పాల్గొన్నారు.

విధుల్లో ఉన్న కండక్టర్‌పై దాడి

- ఇద్దరు వ్యక్తులకు రెండేళ్ల జైలుశిక్ష
- కోర్టు తీర్పుపై ఎండి సజ్జన్నార్ హర్షం

గద్వాల, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : గద్వాల జిల్లాలో కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దాడికి పాల్పడిన కేసులో ఇద్దరు వ్యక్తులకు స్థానిక కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.500 చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే.. బీ కృష్ణయ్య అనే కండక్టర్ గద్వాల ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్నారు. 15 మార్చి 2015న అలంపూర్ నుంచి కర్నూల్‌కు వెళ్తున్న బస్సులో డ్యూటీలో ఉన్నారు. అలంపూర్ వద్ద తాగిన మత్తులో చాకలి శ్రీనివాస్, గోపి బస్సు ఎక్కి డోర్ వద్దే నిల్చుని అసభ్యంగా ప్రవర్తించారు. బస్సెక్కే ప్రయాణికులను అసభ్యంగా తాకడం, ఉమ్మివేయడం వంటి వికృత పనులు చేస్తుండడంతో గమనించిన కండక్టర్ ఇద్దరిని మందలించారు. దాంతో కోపోద్రిక్తులైన ఇద్దరు కండక్టర్‌పై దాడికి పాల్పడ్డారు. తిరుగు ప్రయాణంలోనూ మళ్లీ అదే బస్సెక్కి కండక్టర్ విధులకు ఆటంకం కలిగించడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో గద్వాల కోర్టు తీర్పును వెలువరించింది. ఇద్దరిని దోలుషుగా తేల్చింది. ఇద్దరికి రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే సహించమని స్పష్టం చేశారు. దౌర్జన్యాలకు దిగితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్, ఆర్టీసీ అధికారులకు యాజమాన్యం తరఫున అభినందనలు తెలిపారు.

ముస్లింలతో ఎంపీ రంజిత్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

చేవెళ్ల, ఏప్రిల్ 11 (జనంసాక్షి) : చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం తాండూరు పట్టణంలోని చెన్గెస్ ఫూర్ రోడ్ సమీపంలోని రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి ప్రార్థనలు చేశారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు, సోదరులతో ఈ వేడుకల్లో పాల్గొని అక్కడ హాజరైన వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105